BROWN BOOK


కాళరాత్రి

ప్రఖ్య శ్రీరామమూర్తి

దేశికవితా మండలి,
విజయవాడ-2.

దేశీ ప్రచురణ
ప్రథమ ముద్రణ
జూలై — 1౯౫౫
వెల : రూపాయిన్నర.

దేశీ ప్రెస్
విజయవాడ-2.



సంపాదకులు

బొందలపాటి శకుంతలాదేవి

శివరామకృష్ణ

'కాళరాత్రి' : ఒకవైపునుంచి—

మన తెలుగు నాటకాల్లో 'చదివినా' 'ఆడినా' రసవంతంగా ఉండే నాటకాలు చాలా తక్కువ. ప్రయోగంలో ఎంతో ఆకర్షణీయంగా ఉన్న నాటకాలు ముద్రితమై చదివిన సందర్భంలో ఎంతో పేలవంగా కనుపించడం అనుభవ పూర్వకంగా నే తెలుసుకున్న అంశం ఎంతైనా ఉంటోగాయా అని నేను కొంత ఆలోచించాను. సాధారణంగా అలాంటి నాటకాలు వ్రాసే రచయితలు, వారు ఆ నాటకం వ్రాసే సమయంలో, కేవలంగా ఆ నాటక కల్పనావరణంలోనే నివసించక, ప్రేక్షకుల అభిప్రాయాలు లేక ప్రేక్షకుల అభిప్రాయాలకు తనే ఏకైక ఏజంటునని చెప్పే నాటక సమాజ దర్శకుని అభిప్రాయాలు సంతృప్తిపరిచే సన్నాహంలో అసలు వారు వ్రాయదల్చుకున్న నాటక స్వరూపాన్ని విస్మరిస్తారు. (పాపం!) ఇలాంటి నాటక రచయితలలో ఒకర్నిగా ప్రస్తుతం నేనూ 'పరివర్తన' పొందకగా ఉన్నాను. అంటే నాకు రుచించిన నా నాటకాలు ప్రేక్షక మహాశయులకు రుచించక పోవడం, నాకు ఎంతో వెగటుగా కనిపించినవి, వారికి ఎంతో తీపిగా ఉండడం కళ్ళారా కాంచగలిగిన 'భాగ్యం' నాకు పట్టింది. ప్రేక్షకుల సైకాలజీ పసిపిల్లల సైకాలజీ ఒకటే. 'బూరా' కావాలంటే 'బూరా' కొనిపెట్టాలి. కారు కొనిపెడదామన్నా 'వద్దు బూరానే కావా'లని మారాం చేస్తుంది శిశువు. అలానే ప్రేక్షకులూను. ఆ టిక్కెట్టు కొనుక్కొని ఆ హాల్లో (మంత్ర మందిరం) అడుగు పెట్టేసరికి ప్రేక్షకుడు 'ప్రేక్షకులు'గా మారిపోతాడు. 'తన' ఆలోచన 'తమ' ఆలోచనగా మారిపోతుంది. అంచేత ఒక నాటకం యొక్క విలువను నిర్ణయించే సందర్భంలో ప్రేక్షకుల అభిప్రాయం స్వీకార యోగ్యం కాదు

ఒక నాటకానికి ఎన్నో దశలుంటాయి. రచయిత దాన్ని ఊహించడం ఆ ఊహకు ఒక రూప కల్పన చెయ్యడం, తరువాత దాన్ని ఉచిత విధానంలో రచన చెయ్యడం—ఇది ఒక దశ అనుకోవచ్చు మరోదశ నాటక గ్రంథాన్ని

మొగుడుని ఒక సమాజాన్ని చేరడం, దాని తాలూకు ప్రధాన సభ్యులు, లేక డైరెక్టరు, వారితో చర్చించి, సంప్రదించి, (లాంఛనప్రాయంగా) చిట్ట చివరకు వారు వారి 'స్టేజీ అనుభవం'తో ఇచ్చిన అమూల్యమైన సలహాలకు అనుగుణంగా దాన్ని కొంత మార్పు చెయ్యడం—ఇది రెండవదశ. మూడో దశ వారు ఒకనాటి రాత్రి ఆ నాటకాన్ని ఒక హాల్లో ప్రదర్శించడం—ప్రేక్షకులు, ప్రదర్శకుల పరస్పర Action and Reaction లో ఉత్పన్నమయ్యే నాటక 'క్రాంతి'-అది మూడోదశ.

ఇంతటితో నాటకం ముగిసినట్టు కాదు నాటకం తరువాత నాటకం అంటూ ఒకటి ఉంటుంది. రెండవ ప్రదర్శనంలో చెయ్యవలసిన మార్పులు చూపరులు అప్పుడే అలిసిపోయిన నటులకూ రచయితలకూ అందిస్తారు. అవి శిరసావహిస్తామని రచయిత వాగ్దానం చేసిగాని ఇంటికెళ్ళి నిద్రపోకూడదు. ఇది ఆఖరు దశ.

ఈ ఆలోచన పురస్కరించుకునే నేను ఒక నాటకం చదివికాని ఒక అభిప్రాయం ఏర్పరుచుకోను. ఇలా చదివినప్పుడు 'కాళరాత్రి' ఉత్తమ ప్రదర్శనీయమైన నాటకమే గాక ఉత్తమ పరసీయ నాటకమని కూడా అనిపించింది. అంటే మన ఆంధ్ర నాటకరంగాన్ని అలంకరించిన కొద్ది సాహిత్య విలువలుగల నాటకాలలో 'కాళరాత్రి' ఒకటి అని. ఒక నాటకం చదువుతున్నామంటే ఆ నాటకం చూస్తున్నామని కూడా అర్థం. అంటే ఒక హాల్లో ఒక తారీఖురాత్రి కాకపోవచ్చు. చదవడం చూడడం రెండు ప్రత్యేక విషయాలుకాదు. ఉత్తమ నాటకం ప్రదర్శన యోగ్యతే కాక సాహిత్య యోగ్యతని కూడా సాధిస్తుంది

అసలు నాటక రచన - నాటక రచనకానీ మరే రచనకానీ ఎలా ఉత్పన్నమవుతుందీ ? మనిషి సృష్టి సలపకుండా ఎందుకుండలేడు అన్నది ఒక విచిత్ర విషయం.

మనిషికి పుడుతూనే ఒక 'అన్యాయం' జరిగింది. ఎంచాత జరిగింది ? అనే ప్రశ్నకు సమాధానం బహుశా ఇంతవరకూ దొరకలేదనుకుంటా

మనిషి 'పూర్తిగా' పుట్టడు. 'అనుకున్నట్టు'గా పుట్టడు. 'అనుకున్నట్టు'గా బ్రతకడు. అంచాత మనిషి బ్రతుకుతూనే 'బ్రతుకు' కోసం వెదుకుతాడు. పరిపూర్ణ జీవన ప్రారంభ క్షణం కోసం అన్వేషిస్తాడు. ఈ అన్వే

'నివురు గప్పిన నిప్పు' లాంటి వాడు ప్రవర్తిస్తాడు. నిర్ధారణకోసం దాన్ని కనిపెడతాడు రాజారావుతోను Mock హత్య ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తన కసి తీర్చుకుంటాడు. హత్యను హత్యతోనే సమర్థించుకోవాలి హంతకుడు హంతకుడుగా అనుమానింపబడుతున్న నిర్దోషిని కూడా (నిర్దోషి ఎప్పటికైనా ప్రమాదకరం) ఖాళీ చెయ్యాలి ఈ Step కూడా తీసుకున్నాడు ఇంత Cold planning కు మూలకారణం అతనిలో కృత్రిమ స్వభావం 'Human element' అది కమలపైగల ప్రేమ! కమలంటే కరిగిపోయేవాడు ఎంత గామనుకున్నామని గుర్తించినా ఆ element దాచుకోలేక పోయేవాడు ఆ స్వభావమే చిట్టచివరకు అతని కన్ఫెషన్‌కు దారి తీస్తుంది నరహరివంటి వాళ్ళు Abnormal character అంటే వాళ్ళ జీవితంలో ఎన్నుకునే దోవలు విచిత్రంగా ఉంటాయి నరహరి - ఈ నాటకంలోలాగా — హంతకుడూ కావచ్చు. లేదా కమలవల్ల తను మోసపోయాడని తెలియగానే విరక్తుడూ వేదాంతీ కావచ్చు ఈ వైవిధ్యం ఆ పాత్రల స్వభావాలమీద ఆధారపడి ఉంటుంది అంతేగాక అలాంటి స్వభావంగల వ్యక్తులు ఎవరి జాలీ సహించలేరు, తమ్ము మోసగించినవారిపై పంతం, నిండుతనం, Composure వారిలోనే ఉంటాయి. ఆ Self Consolation కూడా ఎవరికీ తెలియకుండా ఎంతో చాటుగా చేసుకుంటారు

ఈ నాటకంలో జరిగిన ప్రేమ కలాపం — దాని గుప్తార్థం విషయంలో గమనించదగిన మరో అంశం ఉంది.

సరళ నారాయణని ప్రేమిస్తుంది. అతన్ని చేరాలని ఎంతో ఆతుర పడుతుంది కాని నారాయణకు సరళపై ప్రేమ లేదు. నారాయణ కమలను ప్రేమిస్తాడు. ఆమె ప్రేమను పొందలేకపోతాడు. కాని కమల నారాయణని ప్రేమిస్తుంది ప్రతి మనిషి కోరుకున్నది దొరకని జీవితాలు. కాని ప్రతి మనస్సు కోరికల సమూహం. అవి సఫలం కావు. అన్నీ తీర్చబడని విషాదకరమైన వైరుధ్యం. ఈ వైరుధ్య ఫలితంగానే మానవజన్మ మనం కోరినంతగా వాంఛనీయమైనది కాకుండా పోతుంది. అందుకే మనకు కావలసింది మనకు దొరకదు. మనకు దొరికేది మనకు కావలసింది కాదు. అందుచేత మానవ ప్రయాణం ఎప్పుడూ సుఖాంతం కాదు. ప్రతి నాటకం ప్రతి జీవితం విషాదాంతమే.

ఈ నాటకంలో మరో ముఖ్యపాత్ర కమల. కమల నరహరి భార్య. నారాయణను ప్రేమిస్తుంది కాని కమల చాలా స్వచ్ఛమైన వ్యక్తి. రానున్న ప్రమాదం ఆమెకు నీడలా కనుపిస్తుంది. ఆమె ప్రేమ ఒక విధంగా ఆమెనే వెంటాడుతుంది. కాని ఎలాంటి విషమ పరీక్షా సమయంలో కూడా ఆమె ఆత్మవంచన చేసుకోలేకపోతుంది. సరళ ఈ ఉత్తరం విషయం దాచినందుకు ఎంతో ఆత్మవేదన పొందుతుంది. నారాయణ భార్య అతన్ని అంతగా ప్రేమించడం తనకు ఇష్టం లేకపోతుంది. పరిస్థితులు విషమించి రాజారావు మీద దోషం ఆరోపించబడిన సంధ్యావస్థలో ఆమె ఒక ప్రేమికురాలి లాగా ఒక నిజాన్ని వెల్లడించవలసిన ప్రవక్తగా—ఎలాంటి ప్రాణాన్నైనా ఒడ్డే-అలా మార్పు చెందుతుంది. పైగా ఆ సమయానికి ఆమెకు మిగిలిందేమీ లేదు. తను ప్రేమించిన నారాయణ చచ్చిపోయాడు. దానికి కారణం నరహరి అని ఆమెకు స్పష్టంగా తెలుసు. పైగా హత్య అన్యాయంగా రాజారావుమీద మోపబడింది ఈ వ్యూహాన్ని తనే ఛేదించాలి. బహుశా అలా ఛేదించడంలో తనే ఆహుతైపోవచ్చు కూడా అలా అయింది కూడా. కాబట్టి అంతిమ ఘట్టంలో పోరాడుతున్న శక్తులు రెండే రెండు. ఒకటి కమల-రెండు నరహరి అందువల్ల ఈ నాటకానికి కమలే నాయిక అవుతున్నది. Action climax ను ఈమె నిర్వహిస్తున్నది చివరి రంగంలో కమల 'నవ్వుతున్నారా మీరు?' అన్న దగ్గరనుంచి ఆమెకూ నరహరికీ జరిగిన సంభాషణలు గమనించదగినవి. ఇది ఆమె బహిరంగంగా నరహరికి ఎదురు నిలిచిన ప్రదేశం. తను నారాయణనే ప్రేమిస్తున్నాననీ, నరహరి అంటే తనకు విపరీతమైన అసహ్యమనీ, సరళ ఉత్తరం తనే దాచాననీ రాజారావు నిర్దోషి అనీ చెప్పేస్తుంది. నిజం బైటపెట్టేస్తానని బెదిరిస్తుంది మళ్ళీ ఆమె ప్రవేశం తర్వాత ఈ నిశ్చయాన్ని అమలుపరుస్తుంది కమల పాత్ర విషయంలో ముఖ్యంగా గమనించవలసిన విషయం—ఆమె సత్యనిరతి. అంటే తను ఎన్నడూ-భర్తకు ద్రోహం చేసిన సందర్భంలో కూడా తన అంతరాత్మను విభిన్నంగా చేసుకోలేదు అంటే Profound sinner లక్షణాలున్నాయి. అందువల్లనే Profound sacrifice చేసింది.

నాటకం కడపట కమలే నరహరిని షూట్ చేసినట్టు మలుపు తీసుకొస్తే ఎలా ఉండేదా అని నేను అనుకున్నాను కానివల్ల ఆమె పాత్రలో మరో నూతనమైన మెరుపు వస్తుందేమో అని అనిపిస్తున్నాది అంటే ఆమె

Sacrifice కు Sentimental appeal, కాక Intellectual appeal వచ్చేది. దీనికి మరి శ్రీరామమూర్తి ఏమంటాడో!

ఇలాంటి నాటకాలు మన ఆంధ్ర నాటకరంగానికి కొత్త. Complex, Characters, Situations ఉన్న నాటకాలు, బహుశా ఇది మొట్టమొదటిది కూడా కావచ్చు. ఈ నాటకాల్లోని వెలుగు నీడలు సరిగా చిత్రించడం కూడా కష్టం. ఈ నాటికీ భీమ దుర్యోధనులు Costume మార్పుతో ముష్టి యుద్ధాలు సాగిస్తున్న మన నాటకరంగంలో ఇలాటి నాటకాలు ప్రవేశపెట్టిన రచయిత ఎంతో అభినందనీయుడు. పైగా శ్రీరామమూర్తి ఈ నాటకాన్ని విజయవంతం చెయ్యడంవల్ల ప్రేక్షకులమీద నాకు గౌరవం ఇప్పుడిప్పుడు ఏర్పడుతూంది కూడా. అందుకు నేను రచయితకు వ్యక్తిగత అభినందనలు అందచేస్తున్నాను.

సెలవు!

—వెల్లంకొండ రామదాసు.



ఆ ము ఖ మ్



ఒకానొక నదీముఖద్వారంలో ఒక లంక. దాని పేరు భైరవలంక. రాజారావు ఎస్టేటులో ఇదొక భాగం. ఇక్కడ మిగిలిందల్లా అతని పూర్వులు కట్టించిన ఒక పురాతన భవనం. భవన ప్రాకారానికి లోపలే ఒక చిన్నయింట్లో ఎస్టేటు మానేజరు, ఆయన భార్య, కూతురు నళిని, సేవకుడు వెంకన్న ఉంటారు. రాజారావు ఎప్పుడైనా ఏడాదికోసారి వచ్చి కొద్ది రోజులు గడిపి వెళ్ళిపోతూంటాడు.

ఒకసారి మిత్రులతో కలిసి సరదాగా నాలుగు రోజులు గడపటానికి రాజారావు భైరవలంకకు వస్తాడు. వచ్చిన మరునాటి రోజు రాత్రి 9 గంటలకు తుఫాను వచ్చే సూచనలు కనబడతాయి. కృష్ణవెన్నెల వచ్చినట్టే వచ్చి యిట్టే మాసిపోతూ ఉంటుంది. అడపా తడపా ఉరుములూ – మెరుపులూ– హోరు గాలీ – దూరాన సముద్ర ఘోష —— భీతావహంగా వుంటాయి.

ప్రదర్శకులకు సూచన: ఈ పరిచయ వాక్యాన్ని తెర యెత్తేటపుడు చదివి వినిపిస్తే ప్రేక్షకులకు కొంత సహాయకారిగా వుండగలవు.

పాత్రలు:

రాజారావు	22	సం॥లు	జమీందారు
వెంకన్న	45	,,	సేవకుడు
రామానుజం	40	,,	డిటెక్టివ్ నవలా రచయిత
నరహరి	40	,,	రాజారావు మిత్రులు
నారాయణ	30	,,	,,
మోహన్	25	,,	,,
సుకుమార్	30	,,	,,
కమల	25	,,	నరహరి భార్య
నళిని	20	,,	ఎస్టేటు మానేజరు కూతురు



'హోబర్ట్ ఇర్వింగ్ యంగ్' రచించిన
నాటకం ఆధార మాత్రంగా ఈ
నాటకం వ్రాయబడింది.



ఈ నాటకం మొట్టమొదటిసారిగా కవిరాజ్ మెమోరియల్ క్లబ్ (విజయనగరం) వారిచే 19-4-54 వ తేదీన ప్రదర్శింపబడినప్పటి నటవర్గం :

రాజారావు	శ్రీ జె. వి సోమయాజులు
నరహరి	శ్రీ యం జోగారావు
రామానుజం	శ్రీ జె. వి. రమణమూర్తి
నారాయణ	శ్రీ వి వి. అప్పారావు
మోహన్	శ్రీ వి. యస్ దీక్షిత్
సుకుమార్	శ్రీ జె వి. శ్రీరామమూర్తి
వెంకన్న	శ్రీ వి విశ్వేశ్వరరావు
కమల	శ్రీమతి రత్నకుమారి
నళిని	శ్రీమతి రాజకుమారి

నిర్వహణ శ్రీ అప్పారావ్ దొర.

శ్రీ నవ్యకళా మండలి (విజయవాడ) వారిచే 16-10-54 న విజయవాడలో ప్రదర్శింపబడినప్పుడు :

రాజారావు	శ్రీ జె వి. రమణమూర్తి
వెంకన్న	శ్రీ యం. వి చలపతిరావు
రామానుజం	శ్రీ కె. వెంకటేశ్వరరావు
నరహరి	శ్రీ డి జగన్నాథం
నారాయణ	శ్రీ పి. శ్రీరామమూర్తి
మోహన్	శ్రీ సిహెచ్ శ్రీరాములు
సుకుమార్	శ్రీ కె. ప్రసాద్
కమల	శ్రీమతి యస్ జయశ్రీ
నళిని	శ్రీమతి ఆర్. నిర్మల

డైరెక్షన్ శ్రీ కె బి వెంకటేశ్వరరావు
ప్రొడ్యూసర్ శ్రీ పి శ్రీరామమూర్తి.

అచ్చు తప్పులు :

— ..—

పేజీ	పంక్తి	తప్పు	ఒప్పు
20	21	Shrung	shrug
25	9	ఈ పంక్తి మొత్తం తీసేసి చదువుకోవాలి.	
38	12	మీరంతా	మీరంతి
39	6	మీరు పుస్తకాలన్నీ	మీ కీ పుస్తకాలన్నీ
40	12	హాత్య	హాత్యలు
42	23	మూడు మైళ్ళవతల	మూడు మైళ్ళు ఇవతల
43	7	— ఈ పంక్తికి పైన ఇది చదువుకోవాలి · [ఇందాకటినుంచీ మిగతావాళ్ళు చూడకుండా నిశ్శబ్దంగా ఏదో సమాలోచించుకుంటున్న రాజా, నారాయణ నెమ్మదిగా బైటకు జారుకుంటారు ..]	
47	14	తనవైపు	అతనివైపు
50	8	—	'వెంకన్న కూడా ఓమూల ఒదిగి వుంటాడు' అనేది చేర్చుకోవాలి
59	4	చాకోసారి	నాకోసారి
59	5	నా	నా కీ
60	5	పోతుందిది—	పోతోందిగి—
64	5	ఉయ్యాల లూగిస్తున్నా	ఉయ్యాల లూగుతున్నా
98	2	అని	అది
124	17	వరణా	సరళ
127	11	నంటే	నంటేనే
132	8	తాపోను	పోతాను.



ప్రదర్శనకు కావలసిన పరికరాలు :

స్టేజీ మీద—

డ్రాయర్లుగల టేబులు, మరో టేబులు, రెండు చిన్న సోఫాలు, మూడు కుర్చీలు, పూలకుండీ, స్టాండు, నాలుగు గుమ్మాలమీద నాలుగు కుప్పి లేక పురికొలలు. అప్పా నాలుగు ప్రకృతి దృశ్యాలు. రాజా తండ్రి చిత్రపటం, గుమ్మాలకు తెరలు. టేబులు లైటు, పుస్తకాలు, చిత్తుకాగితాల బుట్ట, ఉత్తరాల కట్ట, టెలిగ్రాం.

ఒక ట్రే. ఒక ఫ్లాస్కు - పాలతో. మరో మూడు గ్లాసులు. గ్లాసుల్లో - కాఫీతో. డ్రాయర్లో రివాల్వరు, కేప్సులు డ్రాయరు తాళంచెవి. పడకగది తాళంచెవి. లాంగ్ తాళం కీసులు, సిగార్లైటు, కెప్స్టన్ పాకెట్లో చిన్న గాజుగొట్టం.

గమనిక —అద్దాల షోకే, పగిలిపోతే వానిక్కనే టేబుల్ మిర్రర్.

నేపథ్యంలో :—


[illegible] మెరుపులు.

ఉరుములు, తుఫాను (రికార్డు) లాంటి విలు.

లైటింగ్ :—

1. నాలుగు గుమ్మాలకు నాలుగు స్విచ్‌లు. ఈ నాలుగు స్విచ్‌లలో ప్రతి ఒక్కటీ గదంతటిలోని మొత్తం లైటింగును కంట్రోలు చేసే విధంగా ఉంటే బాగుంటుంది.
2. టేబులు లైటుకు ప్రత్యేకం కనెక్షను.
3. డ్రాయింగ్ రూమ్‌లోనూ, రాజా పడకగదిలోనూ ప్రత్యేకం లైట్లు - స్విచ్‌లు. వీటికికూడా వేరే కనెక్షను.




STEPS
BED ROOM
DRAWING ROOM
(DR R)
D
STEPS
FLOWER STAND
STOOL
TABLE
CHAIR
TABLE
CHAIR
CHAIR
WINDOW
SOFA
SOFA
DINING ROOM
(DR)
D
DOOR
FOOT-LIGHTS



మొదటి అంకం

[రాజారావు నివాసంలో ముందు హాలు — హాలులో ఎడమ పక్క గోడకి ఎడమ చివరకి టేబిల్, [illegible] పోయే వాకిలి [illegible] కుడి పక్క గోడకు భోజనాల గదిలోకి (Dining Room - D R) ఒక వాకిలి ఉంటుంది. వెనక గోడకు ఎడమ చివరనుంచి చిన్న మెట్లు సుమారు ఐదడుగుల ఎత్తున ఉన్న చిన్న బాల్కనీ మీదకు [illegible] పోతాయి. బాల్కనీ మీంచి రాజా [illegible] (Bed-Room - B R) ద్వారం ఉంటుంది. [illegible] గా [illegible] ఎడమ [illegible] (Drawing Room - Dr R) మరో ద్వారం ఉంటుంది. B R వాకిలి కుడిపక్కగా [illegible] ము వయస్సులో [illegible] చిత్రం ఒకటి [illegible] ఉంటుంది. హాలులో [illegible], మూడు కుర్చీలు, [illegible] (Single seaters) ఉంటాయి.

తెర లేచే సరికి హాలులో [illegible] ఉంటుంది [illegible] — పెద్ద [illegible] వస్తుంది గది అంతా ఒక్క [illegible] పోహాన్, రామానుజం ఓ పక్క [illegible] ల్లోనూ కూర్చొని [illegible] సుకుమార్ చెప్పేదేదో వింటూ. .]

నళిని : ఆఁ— ఏం జరిగింది [illegible]?

సుకు : ఏముంది! [illegible] ఆ సందు లోనే [illegible] ఎవళ్ళ

కంటూ పడమనీ అనుకున్నారు. హుఁ- అనుకోకుండా ఆవిడ మొగుడుకంటనే వెళ్ళారు, పడే పడటంతోటే ఇద్దరూ చెరో గుండుకీ ఆహుతైపోయారు. అంతే!

[మొల్లమీద చ్వరం తెరుచుకుని రాజా రావు బాల్కనీ మీదకు వస్తాడు...]

మోహన్ : అయితే ఆమెనీ ఆమె ప్రియుణ్ణీ కూడా కాల్చి చంపింది ఆ భర్తేనంటావ్?

సా్ని. సరే-రామాయణమంతా విని—

[రాజారావు బాల్కనీ మీదSwitch వేస్తాడు. [illegible] వెలుగుతుంది]

సా్ని : హాలో రాజా!

రాజా: Crime club ఇంకా Sessions లోనే ఉందే! (మెల్లె దిగివస్తూ) విందుకు తీసుకొచ్చి కుడువకూర్చో బెడితే హత్యలూ హంతకులూ తప్ప మరేం లేదటోయ్ మాట్లాడుకోటానికి మీకు?

సా్ని : అదేమిటి-అంత సరదాగా అంత అద్భుతంగా వుండే విషయం మరోటేముంది?

సుశా. హత్యాకాండ కళ్ళారామాసే అవకాశమే వస్తే మా ముత్తు ఛనం పోసినా పదులుకుంటామా!

రామా చాలా అనుకూలంగా వున్నది వాతావరణం కూడా వాడు! నిర్మానుష్యమైన లంక-అందులోనూ భైరవ లంక! నిశీథసమయం - కన్ను పొడుచుకున్నా కానరాని చీకటి- మెరుపులూ-,ఉరుములూ-రాబోతున్న తుఫాను-

ఓహో-పంకజావాలి హంతకుడన్న వాడికి యింతకంటే
అనుకూల పరిస్థితులు !

రాజా: కనుక ఇక్కడకూడా ఓ హత్య జరిగితే గొప్పగా ఉం
దంటారా యిప్పుడు ?

సుకు : దివ్యంగా వుంటుంది !

రాజా: ఓరి నీ సాహంగూల !

రామా: సరేగాని సుకుమార్జీ ! చెప్పగల్గారా మీరు 'పంకజం
హత్య' ని గురించి ! సమంజసంగానే వుందిగాని
అందులో మీ వూహా చాలావరకూ ఆ హత్య జరు
గకుండా అప్పటికప్పుడు జరిగిన సంఘటనలు కాదూ
అంటున్నారు మీరు ?

నర : నా వుద్దేశంకూడా అంతేనండీ ! ఆ ప్రాణంపోకూ కూడా
హత్యచేద్దామనే ఆలోచనే లేదు. ఆ దృశ్యం
కళ్ళారా చూడగానే కలిగిన తాత్కాలిక ఉద్రేకంలో
షూట్ చేసేశాడు.

రామా: అబ్బే ! ఏమిటంటారయితే కారణం ఆ శవాలు బావి
వలో పారేసి వుండటానికి ? అది క్షణికోద్రేకంలో
చేసిన హత్య అయితే వుండడలా తెలియకూ కప్పి
పుచ్చాలనే ప్రయత్నం ! ఎవరూ అంతా Pre pla-
nned ! ముందే ఆలోచించుకుని, అవకాశం కోసం
కనిపెట్టుకూర్చున్న వ్యవహారం అది !

పళిని : అవునవును. రామానుజంగారు చెప్పేదికూడా సబబు
గానే ఉంది.

రామా: కాదూమరి! అందుకనే వేళాప మళ్ళీ పోలీసులు పప్పులో కాలు — యథా ప్రకారం - మామూలుకు భిన్నంలేకుండా—హంతకుడు వూహించిన ప్రకారం!

సుకు : నిజంగా మీ మాటల్లో ఎంత లాజిక్ వుంటుందండీ! మీ పుస్తకాలన్నీ కూడా అంత Exciting గానూ వుంటయ్. ముందు చివర పేజీ చదివితేగాని మనస్సు వూరుకోదంటే నమ్మండి!

మోహ: (Dryly) అవునవును. నాకూ అంతే.

రామా: ఏముందండీ అపరాధ పరిశోధనం అంటే—ఉపయోగించాలి తెలివితేటలు—తగినన్ని గా! అంతే!

నళిని : ఎంత తూచినట్లు మాట్లాడుతారో చూడు రాజా! అన్నీ పుస్తకాల్లో రాసినట్లే!

రాజా: (Dryly) అవును. సరిగ్గా అలానే!

[దూరాన ఉరుముల శబ్దం]

సుకు : అబ్బ—ఆ ఉరుములు చూడండి ఒక్కొక్కసారి ఇక్కడ బలే భయమేస్తుంది బాబూ నాకు! యిలాంటి రాత్రిళ్లు మరీనూ! మీరు రాస్తుంటారు—పిశాచాల దీవులనీ, భూతగృహాలనీ—

మోహ: ఎప్పుడూ ఎవళ్ళో ఒకళ్ళు హత్య చేయబడుతూనే ఉంటారు—!

సుకు : అఁ— అల్లా వుంటుందీ భైరవలంక కూడా!

రాజా : అవునూ—ఇక్కడున్నప్పుడే ఓ నవలరాసి మా గృహం పావనం చెయ్యరాదూ రామానుజంగారూ!

రామా: (ఓ చిరునవ్వు విసిరి) చెయ్యాలన్న నెప్పుడూ వృథా కాలక్షేపం-ప్రసంగించిన రాకాసి వ్రాడే ఒకటి!

నళిని : నిజం?

సుకు : చెప్పండి సార్-ఏం రాస్తున్నారు?

మోహ: 'పాతాళగృహం'లా వుంటుందా యిదికూడా?

సుకు : ఇందులో యెవరింకే పాపం హత్యచేయబడేవి!

నళిని : హంతకుడి పేరు ముందుగా చెప్పకండి గార్.

రాజా. పోనీ అదైనా చెప్పొచ్చుగా. మీరు రాయడమూ అది అచ్చుకావడమూ మేం దాన్ని పూర్తిగా చదివేదాకా అటువంటి ఆపుకోలేకుండా చూడండి!

మోహ సీకు వేళాకోళంగా వుంది ప్రసాదుగారు? దేశంలో వున్న డిటెక్టివ్ నవలాభిమానులంతా ఓ సంఘంగా ఏర్పడాలని ప్రొఫెసరుగారి అభిప్రాయం తెలుసా!

సుకు అవును. దాని ఉద్దేశ్యం మీకేం తెలుసా? దేశంలోని మా రాష్ట్రంలోని ... ముఖ్యంగా పిచ్చిలేపిన ... మానసిక ప్రవృత్తిల్ని వి... విమర్శించి అప్రతి... ఊరూరా వాడవాడలా ప్రత్యేక డిటెక్టివ్ గ్రంథాలయాలు స్థాపించడం—

రాజా. ఓహో! ప్రొఫెసరుగారూ చాలా ఉత్తమ పవిత్రమైన కార్యానికే పూనుకున్నారు!

సుకు : (తలవిస్సు నంచి) కావాలి దానికి మీ ఆశీర్వాదం.

రామా తప్పకుండానూ.

నళిని : అవిసరే! ఇందాక పుస్తకమేదో మొదలెట్టా మన్నారు-అసలు మీరు కొత్తపుస్తకం రాయాలంటే ఎలా ప్రారంభిస్తారండీ?

మోహ. ఏముందీ-ఏ పబ్లిషర్ నెత్తినో చెయ్యిపెట్టడమే-కాస్త అడ్వాన్సు కోసం!

సుకు : ఇదుగో—

రామా. (మోహన్ వైపు కాస్త చురచుర చూసి మళ్ళీ తన శిష్యప్రాయులతో) మామూలుగానే మొట్టమొదట... ఆఁ- సృష్టించుకుంటాను నాకావలసిన పాత్రల్ని-

రాజా: దానికి ఎవళ్ళయినా పనికొస్తా రనుకొంటాను. ఉదాహరణకి మనలోనే ఒక దేవాంతకుడైన హంతకుడున్నా డంటే నే నాశ్చర్యపడను!

సుకు నా మాటకు నాకేవుంది ఓ కథలో హీరోనైతే బాగు డునని!

నళిని : సరే-పాత్రసృష్టి అయ్యాక ఏం చేస్తారండీ?

రామా: Well నిలబెడతాను ఎవళ్ళకితగ్గ వాతావరణంలో వాళ్ళని ..అప్పుడల్లుకొస్తాను కథ వాళ్ళచుట్టూతా .. కాని వుండాలి కథను తగ్గ Back ground!

రాజా: ఈ లంక సరిపోతుందా?

సుకు : ఎందుకు సరిపోదూ? ఇందాకనే చెప్పారుగా రామానుజంగారు!

రామా: అవును. సరిపోతుం దిది దివ్యంగా. ఉపయోగించుకుం టానేమో దీన్నే నేను రాజారావుగారికి అభ్యంతర మేం లేకపోతే!...

[వెంకన్న వస్తాడు]

రాజా: నాకేం అభ్యంతరం లేదు. అంతగా ఎవళ్ళకీ అక్కర్లేక పోతే నేనే ఓ హత్యచేసి, దీన్ని ప్రసిద్ధికెక్కించాలని కూడా వుంది.

[ఉరుములు మెరుపులు–దూరాన తలుపులు దభాల్న మూసుకున్న చప్పుడు]

సుకు: (ఉలిక్కిపడి) అదేమిటి–ఎవరో తలుపులు పగలగొట్టు న్నారు!

వెంకన్న: ఎవరూ లేరు బాబూ! గాలివాటు!

రాజా: ఏం వెంకన్నా?

వెంక. భోజనాలు వడ్డిస్తున్నారు. లేవండిబాబూ!

నళిని: (లేచి) నే వెళ్తాను రాజా యిక.

రాజా: అదేమిటి–డిన్నరికి వుండవూ?

నళిని: లేదులే – నాన్నగారు పట్నంనుంచి రాలేదా – ఈ తుఫాను చూసి అమ్మ దిగులు పెట్టుకుంది. వెళ్తాను. రేపొస్తాగా.

రాజా: సరే నీ యిష్టం.

నళిని: (అందరితో) వస్తానండీ.

[దూరాన [illegible]]

రాజా : వెంకన్నా! లాంచీ వచ్చినట్లుంది — టపా యేమన్నా వచ్చిందేమో తీసుకురా. [illegible] కూడా వుంటుంది.

వెంక : సరేబాబూ! రెండెమ్మగారూ. (ఇద్దరూ వెళ్తారు)

రాజా : లేవరేం యింకా?

సుకు : నీకోసమే చూస్తున్నాం.

[అంతా [illegible]]

రామా: (చుట్టూ కలయచూచి) ఏరీ కమాలాదేవిగారు?

సుకు. (కొంటెగా, అతితెలివిగా) ఆనాటకొ [illegible] రామయణ మరకేడీ?

రామా నారాయణ? .. ఆc — వచ్చింది [illegible] ! వెళ్ళారిందాక అలా [illegible] !

సుకు : ఓహో! (నరిహారిని [illegible] చూస్తూ) మరి నరిహారిగా రిక్కడే వున్నా [illegible]!

మోహ: (విసిగి, [illegible]), నువ్వు నడ వ [illegible] భోజనా [illegible]

[అంతో [illegible] వుంటాడు. [illegible]]

రాజా: లే సరిహారీ నువ్వునూ [illegible].

నర : వస్తాలే నువ్వు నడ.

రాజా: (Shrung షేపి) [illegible] బాబూ! [illegible] పలంకలో [illegible] సే విసిరి [illegible]!

[రాజారావు లోపలికి వెళ్తాడు. నరహరి వంచుకుని వున్న తలయెత్తి ప్రేక్షకులవంక చూస్తాడు. Case లోంచి సిగరెట్టు తీసి నిస్పృహంగా చిరునవ్వు నవ్వి నోట్లో పెట్టుకుని అగ్గిపుల్ల గీయబోతాడు. అతనిముఖం చాలా వికృతంగా, దీనంగా, భయంకరంగా వుంటుంది. వరండాలోంచి ఎవరో వస్తున్న అలికిడి అవుతుంది. అతడు త్వరత్వరగా Switch off చేసి టేబుల్ వెనక దాక్కుంటాడు. దీపంలేదు. గదిలో Table Light వెలుతురు మాత్రమే వుంది. వరండా తలుపులు తెరుచుకుని కమల వస్తుంది. ఆమె వెనకే నారాయణ కూడా వస్తాడు....]

కమల: (వస్తూనే) మనం ఎక్కడున్నా మనుకుంటున్నారో, ఏం చేస్తున్నా మనుకుంటున్నారో—

నారా: కమలా !

కమల: వద్దుబావా లోపలికెళ్దాం. ఇప్పటికే చాలా ఆలస్య మైంది. ఎవరన్నా వస్తారేమో

నారా: ఎవరొస్తారు. అంతా భోజనాలకెళ్ళి వుంటారు.

కమల: ఐతే మటుకు ? ఖర్మంచాలక మావారే కనక చూస్తే ?

నారా. అబ్బ ! ఈ కాస్సేపన్నా మరిచిపోలేవా కమలా, వాడి గొడవ ?

[చెయ్యిపట్టుకు లాగుతాడు]

కమల: (విడిపించుకుంటూ) అసలే వారికి ప్రస్టిడనుమానం.

నారా. నీ పిచ్చిగాని – civilzed husbands ఎవరూ కూడా ఇలాంటివి ఆట్టే పట్టించుకోరు కమలా ! చూచీ చూడ నట్లు వూరుకుంటారు – అంతే !

కమల: అబ్బో మీ మొగాళ్ల సంగతెవరికి తెలీదు? పుస్తెకట్టినంత మాత్రాన ఆడది మీ సొత్తనీ - చచ్చినట్టు పడుండాలనీ అనుకుంటారు!

నారా: (నవ్వుతూ) నీ నరహరి అనుకుంటాడేమో అలా అని. నేను కాదు.

కమల: అవునవును. అందుకనే కాబోలు - ఏదో నోరుజారి పొరబాటు మాట అన్నదని పెళ్ళాన్ని పుట్టింటికి తోలి రెండేళ్ళయినా ముఖం చూపించావు కాదు.

నారా. సరళ విషయం వేరు. అయినా రేపు ఇక్కడికి రమ్మని వ్రాశానుగా.

కమల: పోనీ నీ సరళే యిలా చేస్తే?

నారా: (slight pause_నెమ్మదిగా నవ్వుతూ) ఏం జేస్తానా .. ఉప్పుపాతరేస్తాను! మళ్ళీ వచ్చి నిన్ను ప్రేమిస్తూ కూర్చుంటాను. సరేనా?

[అని తమకం పట్టలేక ఆమెను దగ్గరకు లాక్కొని కౌగిలించుకోబోతుండగా...నరహరి గబగబా లేచి లోపలకి వెళ్తాడు కొద్దిగా చప్పుడవుతుంది. అది విని భయపడి...... ..]

కమల: ఎవరది? (నారాయణని విడిపించుకుని వెనక్కు తగ్గుతూంటుంది.)

నారా. ఏమిటి?

కమల: ఎవరో—(మాట పెగలదు)

[ఇద్దరూ గదిచుట్టూ చూస్తారు]

నారా. ఎవరూ లేరే!

మణాలో అతని జీవన నాటకం ఇమిడి ఉంటుంది. సృజనా సంఘర్షణ ఉత్పన్నమవుతుంది. ఈ నిండైన జీవితం కోసం మనిషి చేసే అన్వేషణా యాత్రలో నే కళ, శిల్పం, సంగీతం, నాటకం, సంస్థలు, రాజ్యాంగం, సంఘం, విప్లవం, విజ్ఞానం మొదలైనవన్నీ. కళ ముఖ్యంగా ఈ "వెదుకులాట"ను ప్రతిబింబిస్తుంది. జీవితం కోసం వెదుకులాటలో అతని జీవితం గడిచిపోనూవచ్చు. ఈ రహస్య సంఘర్షణను వివిధ సిద్ధాంతాలుగా మేధావులందరూ తమ కల్పనల్లో ప్రదర్శిస్తారు.

'రోషోమాన్' అనే జపాను చిత్రాన్ని మనలో చాలామంది చూసి ఉంటాం. ఆ చిత్రం ఒక కథల్పై ఆధారం చేసుకుని నిర్మించారు. ఆ కథలా రచయిత ఒక 'Abstract truth' చెప్పదలచి ఒక డిటెక్టివ్ వాతావరణాన్ని, కథావస్తువునూ ఎన్నుకున్నాడు. "సత్యాన్ని సర్వతోముఖంగా చూడలేము. సత్యాన్ని ఏదో ఒక ముఖంలో నే చూసి అదే సంపూర్ణ సత్యమని ప్రతి మానవుడూ అనుకుంటాడు. ఇది హాస్యాస్పదం!"— ఈ సత్యాన్ని చూపెట్టాడు, ఆ 'రోషోమాన్' రచయిత. రాసిన ఒక నేరాన్ని గురించి ఎవరికి తోచిన సాక్ష్యం వారిస్తారు. ఇందులో ఏ సాక్ష్యమూ పూర్తిగా నిజం కాదు.

ఈ విధంగానే 'కాళరాత్రి' కూడా డిటెక్టివ్ కథావస్తువైనా 'మానవ సత్యాన్నే' నిరూపించే నాటకం. డిటెక్టివ్ వాతావరణం ఎక్కువ ఆకర్షణీయంగా ఉంటుందని ఆ ఫార్మెల్ గనుక ఎన్నుకుంటారు.

రాజారావుకు అతిథులుగా వచ్చిన 'స్నేహితులు' కూడా దొంగో, లేక హత్యలను గురించీ, డిటెక్టివ్ గురించీ పోసుకోలు కబుర్లు చెప్పుకుంటారు. పైగా అతి సాహసికులైనట్లు ఒక భ్రాంతిలో నివసిస్తూ వీటన్నిటికీ తనకు తానే నాయకత్వాన్ని ఆపాదించుకున్న షెర్లక్ రామానుజం పెట్టే 'బోరు' ఎంతో రాజారావుకు బాగా తెలుసు. అందుకే ఒక కపట (Mock) హత్య చేసి వీళ్ళను చమత్కరిస్తాడు. కాని అతని చమత్కారం నరహరికి తన కసి దీర్చుకునే అవకాశంగా పరిణమిస్తుంది. రాజారావు చమత్కారం రాజారావుకే శరిత్రాప్తై కూచుంటుంది. ఇంత ప్రాణాంతకమైన గొడవ జరుగుతున్నా, ఇదంతా తన డిటెక్టివ్ తెలివితేటలు చూపడానికి భగవంతుడు ప్రసాదించిన అమూల్యావకాశంగా స్వీకరిస్తాడు రామానుజం. చిట్టచివరకు అసలు నిజం తుఫానల్లే ముసురుకుంటూ వచ్చి నరహరి తనంత తనే చిక్కి పోతాడు.

ఈ నాటకంలో మొట్టమొదట గమనించవలసిన విషయం నాటకంలోని వాతావరణం. సాధారణంగా మనిషి వాతావరణ జంతువు (Creatore of circumstance) రావారావు అతిసులువుగా వచ్చిన వ్యక్తులందరూ ఒక విచిత్రమైన వాతావరణంలో బంధింపబడ్డారు. ఒక సముద్రానికంలో ఒక లంకలో ఒక పురాతన భవనంలో పైగా గుహాంతం వచ్చే [illegible] తెల్పడానికి లాంటి ఉండదు. ఈ విచిత్ర వాతావరణంలో పాత్ర ప్రవర్తన లన్నీ ఒకర్ని మాటుగా [illegible] ఉండవలసి పోతాయి. 'విధి విచారించు' [illegible] ప్రకృతి లాగ Follow [illegible]. ఈ వాతావరణంలో [illegible] [illegible] అనూయా ద్వేషాలు, [illegible] ఒకర్ని మాటు ఉంటుంటాయి. [illegible] నాటకం [illegible] కాలం 'మార్గాన్ని' [illegible] Appearance కు Reality కి [illegible] Appearance ను సమర్థించడానికి [illegible] [illegible] ఒక [illegible] ఒక [illegible] [illegible] అవుతాయి. [illegible] 'Appearance' [illegible] Qualifications [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఎంత [illegible] (ప్రజలకు [illegible] [illegible] ఒకర్ని మాటు [illegible])

అసలు నాటకంలో కేంద్రబిందు [illegible]. ఈ వాతావరణం [illegible] అతనిలోని స్వభావపు [illegible] అతని [illegible] ఎంత ప్రేమించాడో అతనిక మాత్రమే తెలుసు కమల అతన్ని ఎంత ద్వేషించిందో [illegible] అతని ఒక్కడికే తెలుసు అతని గాఢమైన ప్రేమ అసూయగా, ద్వేషంగా మారి అతన్నొక హంతకుడుగా మారుస్తుంది. [illegible] అతడు

కమల: నా చెవులారా విన్నాను. ఎవరో పారిపోతున్న అలికిడి.

నారా: ఉత్తి భయం.

కమల: కాదు బావా! ఎవరో ఇక్కడ నిల్చున్న మాట నిజం!

[నారాయణ Dining Room లోకి పోతాడు. కమలకూడా — మెల్లిగా .....]

వద్దు బావా నువ్వు వెనక్కి వచ్చెయ్ —

నారా: (వెనక్కి వచ్చి) నాకెవర్నీ కనిపించలేదే.

కమల: నే విన్నాను ఏదో గొంతుకలు మాట్లాడుకున్న చప్పుడయితే!

నారా: మరింకే ఫరవాలేదు — నువ్వనవసరంగా భయపడకు — హోటెల్లో పాటేమన్న గాని చప్పుడై వుంటుంది.

[D R తలుపు తెరుచుకుని నరహరి వస్తాడు అక్కడ లేవున్న switch వేసి లైటు వేస్తాడు అక్కడ గాజు అనుకున్న వాళ్ళకు ముఖం తెల్లగా కనిపిస్తుంది. నారాయణ, కమల అతన్ని చూస్తారు. నరహరి చాలా సౌమ్యంగా ప్రవర్తిస్తూ .. .]

నారా. (గుక్క తిప్పుకుని — నవ్వుతూ) హాయ్! — నరహరీ! మా కోసమే చూస్తున్నారా యేమి?

నర: భోజనాలు అయ్యాక చాలసేపయింది — మీరు మరిచి పోయారేమో అనుకున్నాను

కమల: లేదు — ఎప్పుడూ యింతేనా? లంకెలన్నీ గాలేసుకొంటూ— అందుకని... ఆ ప్రశ్నలన్నీ మాట్లాడుకుంటున్నాం.

కమల: (బిక్కమొహంతో క్షణంసేపు మాట్లాడలేక పోతుంది) పో బావా! నీ వేళాకోళాలూ నువ్వూను. (భర్తతో) ఏమండీ చాలా ఆలస్యమైపోయిందా యేమిటి? ... కోపగించకండే.

నర : (తెచ్చిపెట్టుకున్న చిరునవ్వుతో) కోపమెందుకూ!

[కమల లోపలికి వెళ్తుంది తలుపు తీసేవుంచి]

నారా: (చాలహుషారుగా వున్నట్టు) అవును మా మరదలు పిల్ల ముఖారవిందం చూస్తుంటే ఎవరికి మటుకు ఎలా కోపం రాగలదు ?

[నారాయణ వాకిలికేసి రెండడుగులు వేస్తాడు. కాని నర హరి తలుపుమూసేస్తాడు. నారాయణ ఆగిపోతాడు....]

కదూ నరహరీ! చాల చక్కటి మొహం! అవునూ— ఆమె సౌందర్యపాశంలో చిక్కుకున్న వాళ్ళని ఏంచేస్తావ్?

నర : ఏంచేస్తే బాగుంటుందంటావ్ నారాయణా ?

నారా: వాళ్ళనలా వదిలేసెయ్. ఆ సౌందర్య వహ్నిలో హుతమై చావనీ.

నర : చావడమా ? ... ఓ ... అవును. అదిచాలా బాగుం టుంది.

నారా: (అతని స్వరంలోని పశుత్వానికి నిశ్చేష్టుడై) ఆఁ...? (తెప్పరిల్లి) ఆఁ...ఇక వెళ్దామా! ఇప్పటికే చాలా ఆలస్యమైందన్నావ్ ?

[అని నరహరి ప్రక్కగా వెళ్ళి D R తలుపు తెరుస్తాడు]

నర : నారాయణా!...నీతో కాస్త మాట్లాడాలి.

[నారాయణ అతనివంక తెల్లబోయిచూసి తెరిచిన తలుపు మళ్ళీ వేసేస్తాడు నరహరి మాట్లాడకుండా అతన్ని తదేకంగా చూస్తున్న కొద్దీ అతని హృదయం మరింత విచలిత మౌతుంది ...]

నారా: ఏం ?...ఏమిటి ?...ఎందుకూ అలాచూస్తావ్.

నర : అబ్బే ఏంలేదు ! చూడడంకాదు—వూరికే యేదో ఆలోచన తట్టింది. ఆఁ...నారాయణా !...మీ ఆవిడకూడా వస్తుందికదూ యిక్కడకి ?

[నారాయణకు అర్థంకాలేదు ఎందుకడుగుతున్నాడో]

~~నారా : అర్థంకాలేదు~~ (ఎందు కడుగుతున్నాడో.)

నర : అఁహాఁ – మీ యిద్దరూ రాజీపడిన తర్వాత ఇక్కడేగా ప్రథమ సమావేశం ?

నారా: అవునూ ..

నర : మరి నువ్వు లాంచీ తీసుకు వెళ్దామనుకుంటున్నావా ఆమెను తీసుకురావటానికి ?

నారా: (బల్లమీద పేపరు తీసుకుంటూ) ఏమో ... ఐనా అదంతా యెందుకిప్పుడు ?

నర : అబ్బే – యేముందీ ... అఁహాఁ – నీ భార్యకి పాపం నువ్వక్కడా కనిపించక.. ఇక్కడా కనిపించకపోతే...

నారా: (చేతిలో పేపరు టేబుల్ మీద విసిరేసి) అంటే నీ వుద్దేశ్యం ?

నర : ఏముందీ...యేంలేదు...యేమీలేదు.

నారా: ఊఁహూఁ—

[నరహరి అతని ముఖంలోకి ఆలోచనగా చాలాసేపు చూస్తాడు. నారాయణ వెంటనే వెనక్కి తిరిగి గబగబా లోపలికి వెళ్ళిపోతాడు. నరహరి ముఖం క్రూరంగా సంకుచిస్తుంది. ఒక అడుగు ముందుకేసి ఆగి సిగరెట్‌ను Ash tray లో క్రూరంగా చిదిపి లోపలికి వెళ్ళిపోతాడు. రాజారావు D R లోపల్నుంచి వచ్చి మెట్లెక్కుతూ వుంటాడు. వెంకన్న బయటనుంచి వస్తాడు. చేతిలో కవర్లువగైరా టపా వుంటుంది]

వెంక : (రాజానుచూసి) ఇదిగో బాబూ! టపాతీసుకొచ్చాను.

రాజా: (దిగివచ్చి) ఏమిటోయ్ ఇన్ని ఉత్తరాలు తీసుకొచ్చావ్!

[టపా తీసుకుని టేబుల్ మీదకు విసిరేస్తాడు]

వెంక : గాలి జోరుగావుంది బాబూ - వర్షంకూడా వచ్చే ఆనవాళ్ళున్నయ్! మీ సెలవైతే యింటికెళ్తానని లాంచీ డ్రైవరు అడగమన్నాడు బాబూ!

రాజా: హరి - మనల్నందరినీ ఈ భైరవలంక కప్పగించి తను మాత్రం ఒడ్డుకు చేరుకుంటాడా? సరే పొమ్మను. వుండి మాత్రం కేంచేస్తా డిక్కడ.

వెంక : మళ్ళీ యెప్పుడు రమ్మని చెప్పమంటారు? ఆర్నెవర్నో యీడకు తీసుకురావాలి గా మొన్న చెప్పు మధ్యాన్న వేళ?

రాజా: (ఉలిక్కిపడి లేచి) అవునవునోయ్! సరళ - బాగా జ్ఞాపకం చేశావ్. మంచిపనే - ఆవిడగారి మొగుడు కూడా వెళ్తాడేమో ఈ లాంచీలోనే అమ్మగారికి స్వాగతమియ్యడానికి - చాలా రోజులతర్వాత మళ్ళా కలుసుకోవడమాయె. (D R వైపుతిరిగి) నారాయణా (అని కేకవేసి మళ్ళీ వెంకన్నతో) ఈ మొగుళ్ళకి చాలా

విపరీతపు బుద్ధులు పుడుతూంటాయి. అసలు పెళ్ళంటే యేమిటో యెరక్కుండా వీళ్ళు పెళ్లిందుకు చేసుకుంటారా అని !

వెంక. అదేంటిబాబూ - పెళ్ళి సేసుకుంటేగందా దానిమజా తెలిసొచ్చేది !

రాజా: నీ కెప్పుడైనా పెళ్లైందా వెంకన్నా ?

వెంక: లేదుబాబూ చేసుకుంటే దాని కాపలాకోసే సరిపోయేది గందా.

రాజా: అవునవును. నిజమే. మనం వున్నాం చూశావ్-బ్రహ్మచారులం - మనం నిజంగా అదృష్టవంతులమోయ్.

[D R వంక నారాయణకోసం చూసి-]

ఆc - చూడు - నారాయణ్ణి ఓసారి పలుచుకురా !

వెంక (వెళ్ళబోతూ జ్ఞాపకంవచ్చి ఆగి, జేబులోంచి తీసి యిస్తూ) టెలిగ్రాం బాబూ !

రాజా (అందుకుంటూ) ఇదెక్కడ్నుంచో య్ !

[వెంక D R లోనికి వెళ్తాడు రాజా కవరుచించి టెలిగ్రాం చదువుతాడు వెంకన్న నారాయణ్ణి వెంటబెట్టుకొస్తాడు ..]

నారా: ఏమిట్రా రాజా ?

రాజా: (చూపుతూ) సుశీల దగ్గర్నుంచి వైరు.. తను రేపు రావటంలేదట !

నారా. అంత మిలటరీనైపోయానేమిట్రా - రమ్మని నేను వ్రాసేసరికి ?

రాజా: వాళ్ళమ్మకేదో సుస్తీగావుందట! ఎల్లుండి బయల్దేటుతా నంటోంది.

నారా: అంతేనా... ఇంకేమన్నా వుందా?

రాజా: అంతే.....అవును!

నారా: ఓసారి చూడవచ్చా నేను?

రాజా: ఆఁ! - ఓ - చూడవచ్చా (యిస్తాడు)

వెంక: అయితే ఆవు రేపురారన్నమాట. అంతేకదు బాబూ?

రాజా: ఆఁ ..ఎల్లుండి మధ్యాహ్నం...పోసీ లాంచీ డ్రైవర్ని అందాకా అక్కడే వుండమనిచెప్పు. ఏకంగా వాళ్ళని తీసుకునే రావచ్చు.

(దూరాన ఉరుములూ - గాలీ)

వెంక: సరేబాబూ చెప్పొస్తాను. గాలికూడా బాగా లేస్తోంది. ఏక్షణాన ముంచుకొస్తుందో మరి.

రాజా: అచ్ఛా!

[వెంకన్న వెళ్తాడు]

[వాకిలి తలుపులు మూసుకున్న చప్పుడు]

నారా: (కిటికీలోంచి చూస్తున్నవాడల్లా ఉలిక్కిపడి) అదే మిటి?

రాజా: ఏది?...అరె . వెంకన్న వెళ్తూ వెళ్తూ తలుపువేసి పోయాడు - అంతే.

నారా: ఓరిదేవుడా! గుండెలవిసిపోయాయి.

రాజా: (కిటికీకేసిపోతూ) నిజమే! ఈ భైరవలంక నిజంగా గుండె దడపుట్టిస్తుంది. రామానుజంగారికి నచ్చిందంటే

ఆశ్చర్యం లేదు. ఇక్కడ పట్టపగలు పట్టుగొంతు కోసినా—

నారా: రాజా—

రాజా: ఔనా! ఇక్కడ ఏం జరిగినా జరగొచ్చు. మా నాన్నగారు కూడా యీ మాటే అంటుండేవారు. ఆయనకి లంకంటే చాలా విచిత్రమైన ఆలోచన లుండేవి. నేనుమాటుకు ఎప్పుడే ఘోర సంఘటన జరిగి పోతుందోనని ప్రాణాలు బిగబట్టుకు కూర్చునేవాణ్ణి. అలాంటి దింతవరకూ యేం జరిగి లేదనుకో, కానీ ఇప్పటికీ కూడా ఇక్కడ నాలుగు రోజులుంటే నా ప్రాణాలు కడబడతాయ్! (దూరాన లాంచీ విజిల్) అదుగో లాంచీ కూడా వెళ్ళి పోతోంది. మళ్ళీ వాడొచ్చేదాకా మనకిక్కడే బందిఖానాయే! యేం జరిగినా దిక్కూ మొక్కూ వుండదు.

[కమల ఉ. లర్. లోనించి వస్తుంది]

కమల (రాజాతో) కాస్త పూర్తైనా మందలించండి మీ అతిథుల్ని.

రాజా: ఏం? ఏమంటున్నారు?

కమల: ఎంతసేపూ హత్యలూ, హంతకులూ! అదివాళ్ళిందుకు చంపింది. వాళ్ళు దాన్నెందుకు చంపేశారు – ఇదే గోల! వింటూంటే గుండెల్లో హడలుపుట్టుకొంది కూడాను.

రాజా. మనం ముగ్గురమే ననుకుంటాను హత్యల్ని అలా హంతకులవాళ్ళ వదిలేసి పూనుకున్నది!

కమల: (నారాయణతో) బావా! రాజారావుగారితో కాస్త వంటరిగా మాట్లాడాలి. నువ్వు అవతలికి వెళ్తావ్ ?

నారా: తప్పకుండానూ. (వెళ్తూ ఆగి) కాని-కనుసన్నల్లో మెలిగేవాళ్ళం — మరీ అంత మొహాన - అన్నట్లు జాగ్రత్తగాయ్ రాజా! (కమల వంక సాభి ప్రాయంగా చూసి) ఇందాక సరహరి నా వంక చాలా తీక్షణంగా చూశాడు!

కమల: పో బావా! (నారాయణ వెళ్తాడు. కమల ఆందోళనతో చేతిలోని రుమాలు నలుపుతూంటుంది. రాజా రావు గమనిస్తాడు) నాకు చాలా భయమేస్తూంది రాజారావుగారూ! తలుపులన్నీ వేసేవున్నాయి గదా!

రాజా. (Puzzle అయి) వేసే వున్నాయి. ఏమిటసలు సంగతి ?

కమల. ఈ లంకలోకల్లా మనమేనా మనుషులం ?

రాజా. ఆ —?

కమల: అదే—మనమూ-మన పార్టీ తప్ప ఇంకెవరూ లేరూ ?

రాజా: మా నళిన్ని చూశావ్ గా- అదీ, వాళ్ళమ్మా, నాన్నా ఆయనేలే మా మేనేజరుగారు — పోతే పని మనుషులూ, ఒకరిద్దరు డాలిస్టూ తప్ప మరెవరూ లేరు. (కొంటెగా, భయపెడదామని) వీళ్ళని మినహాయిస్తే మన చుట్టూతా అంతులేని గాలీ-అగాధపు నీళ్ళూ— అదురుపుట్టించే హత్యా రహస్యాలూనూ!

కమల: ఓహో! ఇక్కడ హత్యలుకూడా జరుగుతుంటాయా యేమిటి ?

రాజా: నాకు తెలిసినంతవరకూ యేం లేదనుకోండి. ఏనా జరిగినా జరగొచ్చు ననిపించడంలేదూ మీకు ?

కమల: అబ్బ! యేమండీ—

రాజా: ఓ-క్షమించండి. వాళ్ళందరి పిచ్చే నాకూ పట్టినట్టుంది కాస్త ..ఆఁ ..అసలు సంగతేమిటి ? ఏం జరిగింది ?

కమల: మీ రందరూ భోజనాలదగ్గ రున్నారు చూడండి— అప్పుడు నేనూ మా గావా ఇక్కడకొచ్చి మాట్లాడుతూ నుంచున్నాం—

రాజా: ఎలాగైనా మీ బావ అదృష్టవంతుడు !

కమల: నేను చాలా Serious గా మాట్లాడుతున్నాను. మే మిద్దరం అప్పుడే గార్డెన్‌లోంచి లోపల కొచ్చాం— అంతే—ఒక్క క్షణంకూడా అవలేదు—ఆఁ.. ఆఁ .. ఇంకా లైట్లుకూడా-

రాజా: (చిరునవ్వుతో) అదే-అదే-లైట్లు వెయ్యటానికొక్కడా వ్యవధి లేకపోయింది-అప్పుడే వచ్చాడు. అంతేకదూ ?

కమల: (ఒకసారి చురచురాచూసి) ఆఁ - అంతే ..అంతలోనే ఎవరో నడిచినట్టూ-పరుగెత్తి పోయినట్టూ ఈ గదిలోనే వినిపించింది. ఏదో తలుపుకూడా ధడాల్న మూసుకుంది. ఇటుతిరిగి చూసేసరికి ఎవరూ లేరు. నిజంగా నాకు చాలా భయం వేస్తోందండీ !

రాజా: (ఈమాటు పరిహాసం మానేసి) అంటే - మీ మీద ఎవరైనా సి. ఐ. డి. పని చేస్తున్నా రంటారా ?

కమల: (త్వరత్వరగా) అబ్బే! అంతఅవసరం యేముందయినా– అహహ – నేననేదేమిటంటే – వాడెవడైనా దొంగ వెధ వేమోనని......

రాజా: (సాలోచనగా) సామాన్యంగా భైరవలంకకి దొంగ వెధవలెవరూ రారు. అందులోనూ యిలాంటిరాత్రి...

కమల: పోనీలెండి – నేనే యేదో భ్రమపడి వుంటాను.

రాజా. పోనీ వెంకన్నని ఓసారి లంకంతా చుట్టబెట్టి రమ్మంటాను. ఆ జనంటే నిద్రాహారాలుకూడా అక్కర్లేదు వాడికి!

కమల: వద్దులెండి పాపం – అనవసరంగా శ్రమ. (లేస్తూ) సరే నే లోపలికి వెళ్తాను.

రాజా: వాళ్ళకి కొన్ని ఉత్తరాలొచ్చాయి. తీసుకెళ్ళిఇస్తారూ? (ఇస్తాడు)

కమల: ఓ – (తీసుకుని వెళుతూ) మీరు రారూ?

రాజా: ఇప్పుడే ఒక్క క్షణంలో వస్తాను.

[అనిDr R లోనికివెళ్తాడు. కమల ఆగి చేతిలో ఉత్తరాలు చూస్తుంది. ఒక కవరు తీసుకుని మిగతావన్నీ బల్లమీద పెడుతుంది తీసుకున్న కవరుచించి కాగితం బయటకుతీసి చించిన కవరుకూడా బల్లమీద పెడుతుంది. కాగితం చదువుతూన్నకొద్దీ ముఖంలో జెలసీ అసహ్యం, కోపమూ కనిపిస్తాయి చదివి కాగితంచించి చిత్తుకాగితాల బుట్టలో పారేస్తుంది. బల్లమీద ఉత్తరాలన్నీ చేతబట్టుకుని డి ఆర్. లోకి వెళ్తుంది. చించిన ఖాళీకవరుకూడా ఆ వుత్తరాల్లోనే వుంటుంది. అప్పుడే వరండాలోంచి లోపలికొచ్చిన నళిని వెళ్ళిపోతున్న కమలను చూస్తుంది. నళినివచ్చి టేబుల్‌మీద పుస్తకాలు తిరగేస్తుండగా Dr. R లోంచి రాజారావు వస్తాడు.]

రాజా: ఏం నళినీ మళ్ళా వచ్చావ్ ?

నళిని : ఇందాకా ఒక పుస్తకానికి ఇంకొకటి తీసుకెళ్ళాను...

రాజా: ఏదీ ? (తీసుకు చూసి) 'గ్రస్తదాహం': రచయిత రామానుజం. హుఁ. చెత్త.

నళిని : అదేం చెత్తకాదు. చదువుతూన్నంతసేపూ ప్రాణం కొట్టుకుపోతే, భయంతో గుండె దడదడ లాడుతూ!

రాజా: ఏమిటంత సరదా ప్రాణం కొట్టుకుపోతుంటే ?

నళిని : అంత బాగుంటాయి ఆ కథలు!

రాజా : కథలు! హుఁ. మీలాంటి వాళ్ళంతా నిజమైన హంతకుడు ఎదటపడితే ఏంచేస్తారా అని!

నళిని : రాజా—!

రాజా: ఔను నళినీ! ఇక్కడ ఏం జరిగినా ఒకనాడొచ్చు నంటాను.

[ఉరుములు వినిపిస్తాయి]

నళిని : మన చిన్నతనంలో మీ నాన్నగారు అదేమాట అంటూండేవారు. జ్ఞాపకం వుందా ?

రాజా: చిన్నతనంలోనా ? పెద్ద వృద్ధనారిలా మాట్లాడుతున్నావే! సెలవులైపోగానే పోయి దేవుడా అంటూ కాలేజీలో చేరాలి మళ్ళీనూ!... సెకండియరేనా ?

నళిని : సెకండియర్ మొన్నటి మార్చిలోనే అయిపోయింది సార్! (రిస్టువాచీ చూపుతూ) నీమతిమరుపుకు చిహ్నం ఇదిగో! పాస్ అయినట్టు రిజల్టు రాగానే నువ్విచ్చిన బహుమతి!

రాజా: నే నెందుకిచ్చా నది? అయినా ఇంకా తిరుగుతోందీ?

నళిని: ఆహాఁ... (అయినా ఆదుర్దాగా చెవిదగ్గర పెట్టుకు చూసి) ఓ...దివ్యంగా తిరుగుతోంది. రాజా! నిజం చెప్పవూ ఇప్పటికైనా?

రాజా: ఏమిటది?

నళిని: రిజల్టు వచ్చిననాడు నా గదిలో బల్లమీద ఈ గడియారం వుంచిందెవరు?

రాజా: ఇదుగో అమ్మాయ్! నీ కెన్నిసార్లు చెప్పాను-నన్నా సంగ తడగొద్దు, నాకేం తెలీదని?

నళిని: ఇదుగో అబ్బాయ్! నీ కెన్నిసార్లు చెప్పాను - ఆ అబద్ధాలు కట్టిపెట్టమని?

రాజా: ఇదుగో అమ్మాయ్! నన్నలా పిలిచేటప్పుడు కాస్త చిరునవ్వుకూడా కావాలి.

నళిని: ఆహా! రామానుజంగారి నవలల్లో మనుష్యుల్లా మాట్లాడుకుంటున్నాం.

రాజా: హరి భగవంతుడా! ఈ కొంపలో రామానుజమూ వాడి చెత్తరాతలూ తప్ప ఇంకేమీ లేదా ఏవిటి మాట్లాడటానికి.

నళిని: నువ్వెప్పుడైనా చదివావా అవ్వి?

రాజా: ఆ దుర్దశ మనకింకా పట్టలేదులే. Time waste!

నళిని: దుర్దశ అనుకుంటే నా కెందుకొచ్చింది. నే వెళ్తా బాబూ

[పుస్తకం తీసుకుని వెళ్ళబోతుంది. రాజారావు ఆపుతాడు.]

రాజా: కోపం వచ్చిందా నళినీ?

నళిని: నాతో ఎందుకులెద్దూ - నీకు Time waste

రాజా: నీతో Time waste చెయ్యటం నాకిష్టం నళినీ!

నళిని: ఆc - అల్లాగా! (అని విడిపించుకుని వరండాలోకి పరుగెత్తుతుంది.)

[రాజా ఆమె వెళ్ళినవైపే ఓ క్షణంచూసి తలుపుమూసి మెల్లగ నవ్వుతూంటాడు. ఇంతలో డి. ఆర్ లోంచి నారాయణ నెమ్మదిగా వస్తాడు. ఆ సవ్వడివిని రాజా గావు టాల్కునీమీద ఆగుతాడు కాని నారాయణ అతన్ని చూడడు - ఉత్తరాలూ చెప్పులూ - టేబుల్ మీదవున్న వుత్తరాలన్నీ గబగబాచూసి ఒకటి తీస్తాడు. వణుకుతున్న చేత్తో కవరు తెరవబోతాడు గాబరా గాబరాగవస్తూ —]

రాజా: ఏం నారాయణా! ఏమి? వెదుకుతున్నావు?

నారా: (ఉలిక్కిపడి కవరు దాచటానికి ప్రయత్నిస్తూ) ఆc .. అబ్బే ..నాకేమన్నా ఉత్తరాలు వచ్చాయేమోనని చూస్తున్నాను.

రాజా: ఇక్కడున్నవన్నీ నావే ననుకుంటాను. మిగతావన్నీ కమలకిచ్చి పంపానే లోపలికి (దగ్గరికొచ్చి అతని చేతిలోని కవరుచూసి) ఓ! యేదో దాచేస్తున్నదే మొత్తానికి!

నారా: (With an embarassed laugh) లేదు. ఇది ..ఇదినీదే (తిరిగి ఇస్తూ)

రాజా: (దానివంక చూస్తూ) మరి?

నారా: అది మా యావిడ దగ్గర్నుంచి కదూ?

రాజా: అలానే కనిపిస్తోంది దస్తూరి.

నారా: ఆఁ – అందుకనే! నాకూడా ఓ ఉత్తరం రాసి అందులో వుంచిందేమోనని ..

రాజా: వుంటే నే చెప్పనూ?

నారా: ఓ – ఐతేసరే – Thanks .. వస్తానూ. (D R, లోకి వెళ్ళబోతాడు.)

రాజా. ఆగు! (కవరుచించి వుత్తరంతీసి చదువుతాడు – కాళీ కవరు చిత్తుకాగితాల బుట్టలోపారేసి) ఏమీలేదు – రాలేనని టెలిగ్రాం యిచ్చిందే–ఆ సంగతే వుత్తరంలో కూడా రాసింది. కాని భర్తవలనకాక వుత్తరమూ వైరూ ఒక్కసారే జేరాయి. ..వాళ్ళమ్మ వెళ్ళమని బలవంతంచేస్తే తనే రావడానికి సిద్ధపడి ఆగి ఎల్లుండి తప్పకుండా వస్తానని వ్రాసింది ..చూాను

[వస్తాడు. నారాయణ [illegible] రాజా [illegible] రివాల్వరుతీసి చూస్తుంటాడు. [illegible]]

నారా: ఇంతేకదా వస్తాను

రాజా: కొంచెం ఆగు. నీతో మాట్లాడాలి.

(రివాల్వరు నారాయణవైపు తిరిగి వుంటుంది. ఒక Tray లో పాలగ్లాసు పెట్టుకుని వచ్చిన వెంకన్న యిది చూసి త్రుళ్ళిపడతాడు. వెంకన్నసిమాంపు రాజారివాల్వరు దాయబోతాడుగాని, లాభంలేదని ఏరా నేస్తాను)

సరే నువ్వెళ్ళు నారాయణా! తర్వాత మాట్లాడుదాం.

(నారాయణ వెళ్తాడు)

వెంక: (తేప్పరిల్లి) భోజనం కూడా సరిగ్గా చెయ్యలేదుగా బాబూ! యిప్పైనా పుచ్చుకోండి, పాలు తెచ్చాను.

రాజా: (రివాల్వరు జేబులో పెడుతూ) మంచిపని చేశావు వెంకన్నా...(వెంకన్న Tray బల్లమీద ఉంచుతాడు.) వెంకన్నా! . ఖర్మంచాలక ఇవ్వాళ రాత్రి నా ఇంట్లో ఎవరికైనా యేదైనా ప్రమాదం సంభవిస్తే నువ్విప్పుడు చూసిన విషయం చెప్తావు గదూ?

వెంక. నేనేం చూశాను బాబూ! - నాకేం కనిపించలేదే - నేనేం యెరుగుదును?

రాజా: (Hearty గా నవ్వి) భలేవాడివి వెంకన్నా! మంచి వాడివి . ఊఁ . (పాలు త్రాగుతుంటాడు.)

వెంక. ఫరవాలేదంటే చెప్పండి బాబూ! యెప్పుడు జరుగు తుందది?

రాజా: యేది?

వెంక: అదే - ఏదో ప్రమాదమన్నారు ..

రాజా: అదా! ..అదసలు జరిగిపోవచ్చు. ..అది అనేక విషయాలమీద ఆధారపడి వుంటుంది .. కాని ఒకటి మాత్రం ఖాయం - (ఉరుము వినిపిస్తుంది) ఈ అర్ధరాత్రి ఎవరన్నా మాయమౌతామని సంభవిస్తే దానికి తగ్గ కారణం నాకు వుందని గుర్తుంచుకో.

వెంక: వుంటుంది బాబూ! తప్పకుండా వుంటుంది.

[రాజా పాలగ్లాసు Tray లో పెడతాడు. వెంకన్న Tray తీసుకుపోతూ గ్యాంగ్వే కి ఎదురుగా వున్న తలుపు దాటి వంటింటికి వెళ్ళిపోతాడు.]

రామా: ఓ - రాజారావుగారు ! ఉన్నారే వీరిక్కడే ! .. చూశానిందాక నా పుస్తకం ఒకట టేబులుమీద. అది కావాల్సి - (టేబుల్ మీద వెతుకుతుంటాడు)

రాజా: ఏమండీ - నాకు తెలీకడుగుతాను - మీ పుస్తకాలు మీరే చదువుకుంటూ కూర్చుంటారా ?

రామా: లేదండీ ! - Explain చేస్తూ వాళ్ళకి 'నరపిశాచి' విషయం Verify చేద్దామని వచ్చానో సంగతి .. లేదే పుస్తకం యిక్కడ. అయినా లేవులెండి డొంక తిరుగుళ్ళేమీ అందులో Problem కి - ఉత్తి పశుత్వం ! మిస్టరీ ఏంలేదు. చాలా క్లియర్‌గా కనిపిస్తుంది మోటివ్ !

రాజా: సామాన్యంగా మీరు Plain murders జోలికి పోరనుకుంటాను.

రామా: లేదంటోయ్ అభ్యంతరం మాకే ఏవిధమైన murders అయినాసరే! చేసిచూశాను అన్నిరకాల హత్యలూనూ - అదే - వ్రాతలోనే లేండి !

రాజా: నిజంగా బతికాని పెట్టుకున్నారండీ మీ జీవితంలో !

రామా: అవునండీ - చాలా అగాధమైన విషయం యిది. కాని అర్థంచేసుకోగలిగితే మానవస్వభావాన్నే కనక -

రాజా: మీలోని ప్రత్యేకత అదేననుకుంటాను - మానవతత్వాన్ని అర్థంచేసుకోగలిగి వుండటం !

రామా: (అదేముందండీ అన్నట్లు) అందతా Training అండీ - చేశాన్నేను మానవచర్యాల కారణాల్ని గురించి స్పెషల్ Study ! ముఖ్యంగా హంతకుల -

రాజా: శాస్త్ర విస్కీ యేమన్నా తెప్పించమంటారా ?

రామా. (నిర్ఘాంతపోయి) No, thanks లేదండీ నాకలవాటు.

రాజా: యేమిటి ! అంటే - మీ పుస్తకాలన్నీ ఏ మత్తెరిగిన స్థితిలోనే రాస్తారా ?

రామా: మరి ! ... రాజారావుగారూ ! అనుకుంటా నాకు విషయం——

రాజా. తప్పకుంటానూ-

రామా: లేదుగదా మనిద్దరికీ అట్టే పరిచయంకూడా. ఎందుకు పిలిచినట్లు మరి మీరీవిందుకి యన్నీ ?

రాజా చెప్తాను గాని (దగ్గరకువస్తూ) కాస్త రహస్యంగా వుంచుతారా ?

రామా. రహస్యంగానా ? (ఉమ్ములు)

రాజా: హత్యనుగురించి కొన్ని సంగతులు తెల్సుకోవాల్సి వచ్చింది. ఆరంగంలో పేరెన్నికగన్న మీరైతే బాగుంటుందని-

రామా: ఎందుకూ ?

రాజా: ఎప్పుడో ఓసారి నేనే ఒక హత్యాకాండ ప్రారంభిద్దామని.

రామా: What !!

[D R లోపల క్రూరస్వరాలు]

రాజు: నా మిత్రులంతా కూడా హత్యలన్నా, హంతకులన్నా మీ పుస్తకాలన్నా చాలా కుతూహలంగా వున్నారు- నేనుమాటు కెందుకుండరాదనీ...!

రామా. ఓ - నా పుస్తకాలంటేనా! అవునుపాపం! అవ్వి అందరికీకూడా చాలా బాగున్నట్లున్నయ్!

[D R లోంచి మోహన్ వెనకాలే నరహరి, సుకుమార్, నారాయణ వస్తారు.]

మోహ: ఇదుగో రామానుజంగారూ! దయచేసి మీరైనా చెప్పండి ఇతను చెప్పేది చాలా తప్పని.

రామా: ఏదీ?

మోహ: అదే 'నరపిశాచి' సంగతే! హత్య జరక్కుండా వుండాలీ అంటే మరణభయం కలిగించాలంటాను. హత్యకు తగ్గశిక్ష ఉరిశిక్షనంటే నరహరి అదేంలాభం లేదంటాను.

నర : Statistics చూడరాదూ తెలుస్తుంది.

రామా: ఏమని?

నర : ఏమనేమిటి? ఎన్ని ఉరిశిక్షలు విధించినా హత్యల దోవన హత్యలు జరుగుతుంటాయి. వాటిని అరికట్ట డానికి యెన్ని శాసనాలు, చట్టాలూ చేసినా సరే.

సుకు : Science of criminology ప్రకారం——

మోహ. ఓరి నీ Science of criminology సృష్టించకండా కానూ, ఇప్పుడు మాట్లాడేది చాలా పెద్దవిషయం నువ్వు నోరుమూసుకు వినరా.

రామా: (తనకే పెద్ద తెలుసునన్నట్లు చిరునవ్వుతో) ఏమిటి మీ నిర్ణయం నరహరిగారూ ?

నర : హంతకుల్లో రెండు రకాలున్నారు. సామాన్యంగా చాలామంది తాత్కాలికోద్రేకంతో ముందు వెనుక ఎరయ లేని మొరటువాళ్ళు. వీళ్ళకి శిక్షా భయం వుండదు-చట్టం నియమాలూ.

మోహ: ఇదుగో—

నర : పోతే - వివేకవంతులు కూడా కొందరు కొన్ని కొన్ని పరిస్థితుల్లో హత్యకంటే గత్యంతరం లేదనే నిర్ణయానికి రావచ్చు. అలా నిర్ణయానికి వచ్చినవారు శిక్షలకీ, శాసనాలకీ అసలే భయపడరు. తాము పట్టుబడమనే నమ్మకంవుంటే ఆ నిర్ణయాన్ని కడంటా కొనసాగించ వచ్చు కూడానూ !

మోహ: అంతకంటే ఎక్కువ నమ్మకంతో Murder చేసిన వాళ్ళే ఎప్పుడో కాలేశారు.

నర : ఎందుకేస్తారు ? వళ్ళుదగ్గర పెట్టుకు పనిచేస్తే ?

మోహ. ఏ కేసయినా తీసుకు చూడండి-ప్రతి కేసులోనూ హంతకుడు దొరికిపోతాడు ఎందుకని ! వాడూ మనిషే గనక. ఏదో ఒక చిన్నపొరపాటు - యే జేబురుమాల్లో, యే సిగరెట్టో సాక్ష్యాలు వదిలేసి పోవడం సహజంగనక !

రామా: పోను నే నెప్పుడూ సాక్ష్యాల జోలికి. తెలుసుకో వాల్సిందసలు కారణం! జరిగిన హత్యకు కారణ మేమిటో తెలుసుకుంటే దొరికిపోతాడు హంతకుడు!

[ఉరుములు - మెరుపులు - వానసాగిన చప్పుడు]

సుకు : ఓహ్ - అసలే గుండెలు దడదడలాడుతున్నాయ్ - యీ వురుములోనూ మెరుపుల్లోనూ - ఆపండయ్యా బాబూ పోనీ కాస్సేపు మీ హత్యలగొడవ.

మోహ: వర్షంకూడ జోరుగా సాగుతోంది. పెద్ద తుఫాను లోకే దించే టట్లుంది.

సుకు : ఆc - తుఫానంటే జ్ఞాపకం వచ్చింది-(ఇంతలో D R లోంచి కమల వస్తుంది. ఆమెనుచూసి మళ్ళీ మొదలెడతాడు సుకుమార్) తుఫానంటే చెప్తున్నా...పది ఎదిహేనేళ్ళ క్రిందట కూర్చున్న చోటునుంచి కదలకుండా తెలుగునాడంతా గడగడలాడించి గగ్గోలెత్తించిన గజదొంగ ఒకడుండేవాడట మన గన్నవరం తాలూకాలో!

మోహ: కూర్చున్న చోటునుండి కదలకుండానా? అయితే వాడిది నందిగామ తాలూకా.

సుకు : కాదు గన్నారం

మోహ: నందిగామ!

సుకు : వాడు మరిడమ్మ గుట్టెక్కి-నే కాపేసేవాడు. అది-

మోహ: అది నందిగామ తాలూకాలోనే! జగ్గయ్యపేటకి మూడుమైళ్ళ దూరంలో...

సుకు : పోనీ నీ మాట ప్రకారమే కానీ అదెక్కడున్నా యిప్పుడు ముంచుకుపోయిందేం లేదు.

రామా: జరిగిందేమిటస లింతకూ ?

సుకు : కంబళీ కప్పుకూర్చున్నే వాడు. జ్యోతుల్లా కళ్ళు, బొర్రమీసాలూ - దుబ్బుగెలా - కాలయముళ్ళా కనిపించే వాడట !

మోహా: చేతిలో ఒక బడితె, ఒక గొడ్డలిగూడా వుండేవి !

సుకు : (Exasperated గా అతనివంక చూసి) అప్రస్తుతయ్యాగాబూ నన్నేమన్నా చెప్పనిస్తావా లేదా ?.. సరే - వచ్చేపోయ్యే వాళ్ళందగ్గిర నిలబెట్టి 'లేత్తిమనిషిని కాను. పెట్టెక్కడ సామ్మంతా' అని బెదిరించేవాడట.

నర : వాడిపేరు ?

సుకు : జుట్టు వెంకిడు.

మోహా: కాదు - కొంగర మల్లాయ్ !

సుకు : వాడిపేరు ఎట్టంకడిని నాకూ స్పష్టంగా జ్ఞాపకం వుంది.

మోహా. కొంగర మల్లాయ్ - నందిగామతాలూకా - పేటకి మూడుమైళ్ళవతల - మొరడమ్మ గుడివుంది !

సుకు : సరేకానీ - నాకసలు వాళ్ళంటే అసహ్యం.

రామా: చెప్పబోయా లేదో తుఫాన్ను గురించి?

సుకు . ఆఁ - తుఫాను - దానిసంగతే మర్చిపోయాను - అసలాతికు ముందునుంచే భయంకరంగా తుఫాను - ప్రచండమైన గాలి - ధారాపాతంగా వర్షం - అంతా నానా

భీభత్సంగావుంది. అలాంటి సమయంలో మనలాంటి జమాజెట్టీ ఒకడు ఆ దోవనపోతుంటే 'ఏయ్ ! నిలబడ' అని గర్జించాడు. మనవాడు ఇలాంటివాటికి భయపడేరకం కాదులే – 'ఎందుకురా ?' అన్నాడు. "నేనెవర్నో తెలుసా కొంగల మల్లాయిని ! లేచానంటే డొక్కచీరేస్తాను. పెట్టెకాడ జేబులో వున్న దంతాతీసి" అన్నాడువాడు. 'లేవరాచూద్దాం' అని మనవాడు ! వాడెంతసేపటికీ లేస్తే మనిషినికానని వెనక్కీ ముందుకీ వూగిపోవడమేగాని లేచిరాడే ! ఆ వాట్న మనవాడే వెళ్ళి జుట్టుపట్టుకుని నాలుగు బాది లేవదీయబోయాడు. వాడెంతసేపూ పీక్కపట్టుకుని వేళ్ళాడుతాడేగాని లేవడే మనిషి !

రామా: ఏం ?

సుకు : ఎట్లా లేస్తాడు – కాళ్ళు లేవు !

రామా: లేవ్వా ?

సుకు : లేవు . కుంటవాడు . అవిటివెధవ !

[అంతా విరగబడి నవ్వుతుండగా ఉన్నట్టుండి ఇంటివెలుపల నుంచి వికృతమైన ఆర్తనాదం వినిపిస్తుంది. అంతా ఉలిక్కిపడతారు. వెంటనే రివాల్వర్ ప్రేలిన శబ్దం – అంతా భయాకులితులై లేచి నిలబడతారు. రాజా వెంకడా వాకిట్లోంచి తాపీగా చేతిలో పిస్టలుతో ఆడుకుంటూ వస్తాడు]

సుకు : ఏ – ఏమిటది ?

నర : రివాల్వరు ప్రేలిన చప్పుడైంది ?

రాజా: రివాల్వరా? – ఓ – ఇదే – ఇప్పుడే పేలిన చప్పుడే అయివుంటుంది. (రామానుజం దగ్గరకువచ్చి) మూడ్రెండు కాలిబర్ — చిన్నదైతే అయినది కాని మాంఛి effective – సర్వీసు ఫలితం!

కమల: ఎవరో ఎవరికో పెట్టారు?

రాజా: ఓ–ఇదా–మీరు విన్నది నారాయణ చేసిన ఆర్తనాదం అయివుంటుంది.

అంతా: నారాయణా!

కమల: (In horror) హా!

రాజా: అవును.

కమల: (అడగటానికి గొంతుక రాక, ఒణుకు లేక అడుగుతూ) ఎవరు–ఎవరు అలా కాల్చారు?

రాజా: చావునే కట్టాడే!

కమల.
సుహ: } ఓహో!—

నర: ఏమిటి–ఏం జరిగిందసలు?

రాజా: ఏముంది – నేను గోడ ఈ రివాల్వరుతోనే కాల్చి చంపేశాను!

[కమల అంతట్టున ఏడ్చి కొద్దిసేపు ఆపుకుంటుంది. అందరూ ఆశ్చర్యమూ, భయమూ పడతారు]

రామా: Good God—Mr Raja Rao!

కమల: నిజం నాన్నా – నిజమేనా ఆయన సంగతి?

నర : అబ్బ! నిజంగా హడలగొట్టావోయ్ అందర్నీనూ! ఏడీ నారాయణ?

రాజా: కిటికీలోంచి కాస్త తొంగిచూస్తే కనిపిస్తాడు. నదిఒడ్డున చచ్చి పడివున్న నారాయణ యిక్కడి కెలా కనిపిస్తాడు?

[నరహరి కిటికీ దగ్గరకు వెళ్ళి బయటకు చూస్తూవుండగా ఉరుములూ, మెరుపులూ—జోరుగా వర్షం, గాలి ఏడుస్తూ వుంటుంది. గదిలో అంతా ఊపిరి బిగబట్టి నిరీక్షిస్తూంటారు. రాజా అందరివంకా — Quizzical గా చూస్తూంటాడు. ఏదో చూసిన నరహరి ఉలిక్కిపడి సౌంజ్ఞ చేయగా రామానుజం కూడా వెళ్ళి చూస్తాడు]

మోహా: ఏమిటది?

సుకు : నే చెప్పలే, యేదో కొంప మునుగుతుందని?

మోహా: (ముందుకొస్తూ) ఏం కనిపించింది?

సుకు : నువ్వు వెనక్కి రారా మోహనా.

రామా: కనిపిస్తోంది నీళ్ళవారే మానవ కళేబరం ఒకటి.

నర : అది నారాయణదే. సందేహం లేదు.

[విమల సోఫాలో కూలబడుతుంది.]

సుకు : ఓహో !

[మోహన్ కిటికీకేసి పోతాడు.]

సుకు : అంతా అలా నిలబడతారేం కొయ్యబొమ్మల్లాగా! యేమన్నా చెయ్యండయ్యా బాబూ ఎవరన్నా!

రామా: (వరండా వాకిలికేసి వస్తూ) వెళ్ళినట్లాం రండి నరహరి గరూ, మనం అక్కడికి. First aid కూడా వచ్చు న్నా కావాస్త.

నర : (కిటికీలోంచి చూస్తూ) లాభం లేదు. పెద్ద అలవచ్చి లోపలికి లాగేసింది. అదుగో కొట్టుకుపోతున్నాడు.

రామా: ఉన్నదిగా లాంచీ. అందులో పోయి అతన్ని తెద్దాం రండి.

రాజా: ఆగండి ఒక్కక్షణం రామానుజంగారూ! (రివాల్వ రతనికి గురిపెట్టి) ఎక్కడివా ళ్ళక్కడే గప్‌చిప్. నిరా రిక నారాయణను పేయుగ్రిందేటూ లేదు అతను చచ్చిపోయాడు.

కమల: (Hystencally) నువ్వే చంపావతన్ని!

[నరహరి వాకిలికేసి వెళ్ళబోతాడు]

రాజా: (రివాల్వరతనివైపు తిప్పి) ఒద్దు నరహరీ! ... కాయి కదపటం ఒంటికి మంచిది కాదు. (నరహరి వెనక్కి తగ్గుతాడు.) అంతాకూడా గయచేసి ఆ గోడవ్వరకు వెళ్ళి చేతులెత్తి నిలబడండి. ఊం—హుఁ! చీకటి — ఉరుములు — మెరుపులు — తుఫాను — చాలా అను కూలంగా వున్నదిగదూ వాతావరణంకూడా యిప్పుడు! మీ యెత్తు ధనంపోసినా హత్యాకాండ కళ్లారా చూసే అవకాశం వస్తే వదులుకోరు కదూ! శ్రమపెట్టి మిమ్మ ల్నందర్నీ యిక్కడికి లాక్కొచ్చినందుకు మీ అభిరుచి గ్రహించుకుని చంద్రుడికి నూలుపోగన్నట్లు ఒక్కహత్య

మాత్రం చేయగలిగాను దాంతో సంతోషపడండి ..
ఏవీ - మీ మందహాసభాసుర వదనారవిందాలు నా
కన్నుల పండువగా కనిపించేటట్లు నిలబడండి—

[అంతా భయంతో ఒకరి నొకరు చూసుకొంటారు]

రామా: రాజారావుగారూ !

రాజా: తమరు నోరు నుయ్యండి రామానుజంగారూ ముందు. మీరూ మీ భట్రాజులూకూడా గత నలభై ఎనిమిది గంటలనుంచీ హత్యలూ, హంతకుణ్ని గురించేగా మాట్లాడుకోవడం ! ఇదుగో యిప్పుడు నిజమైన సమస్యే కూర్చుంది మీ ముందు. ఎలావుంది ? ఏంచేస్తారు మరి మీరు దీన్నిగురించి ? చచ్చిపోయిన లాంచీ మళ్ళీ వచ్చే దాకా మనందరి కాళ్ళకీ ఈ భైరవలంకతో సంకెళ్ళే ! రివాల్వరుకూడా నా ఒక్కడిదగ్గరే వుంది. ఎవరైనా కాస్త అతితెలివి చూపించబోయారా—కబురు చెప్ప డానిక్కూడా ఎవరూ మిగలరు !...ఇవ్వాళ రాత్రి నే నొక మహాద్భుత రహస్యం కనిపెట్టాను—మానవ ప్రాణాలు తియ్యడమంత చులకనైనపని మరొకటి లేదు!

రామా: పిచ్చెక్కిపోయి వాగుతున్నాడు.

సుబ్బు : అరె-పేలిపోతుందేమోనయ్యా శాబూ-అది !

[రామానుజం అతని నోరు నొక్కబోతాడు.]

రాజా: మరేం భయపడక్కర్లేదు రామానుజం ! యివ్వాల్టికి నా ఆకలి చల్లారింది. (నొక్కకేసి వెళుతూ) ఒళ్ళు

దగ్గరపెట్టుకు సంచరిస్తే లాంచీ మళ్ళీ వచ్చేదాకా మీకేం ఫర్వాలేదు.

సుకు : వచ్చిం తర్వాత?

రాజా: మిమ్మల్నందర్నీ యిక్కడ స్వేచ్ఛగా వదిలేసి-ఆ లాంచీ యెక్కి వెళ్ళిపోతాను. నేనొక్కణ్ణే! (అంతా నిర్ఘాంత పోతారు. రాజా నవ్వుకుంటూ) హాస్యం వేళాకోళాలనడా అన్న విషయంలో అణుమాత్రం సందేహం వుండదు గాని-హంతకులకు స్వర్గ నడిపి హత్యలాగ యిదొక్కటే ధరణిలో! Good night please, everybody! హాయిగా నిద్రపోయి, మీకు కావాలంటే మరిన్ని హత్యలు చెయ్యండి కలల్లో!

[గదిలోకి వెళ్ళిపోతాడు. అంతా ఆశ్చర్య నిర్ఘాంతులై ఒకరు ముఖాలొకరు చూసుకుంటుంటారు]

— తెర —

రెండో అంకం

రంగం: అదే, సముదుం. 15 నిముషాల తర్వాత.

(ఉరుములు గర్జిస్తూనే వుంటాయి తుఫాను చెలరేగి వుంటుంది. వళిని కిటికీ గుండి స్టేజికి చూస్తూవుంటుంది. రామానుజం గది అంతా పచార్లు చేస్తూవుంటాడు - మధ్య మధ్య గాజు గ్లాసువైపు చూస్తూ. మోహన్ కాళ్ళు రెండూ టేబులుమీద బారజాచుకొని కుర్చీలో కూర్చుని ఎక్కడో ఆలోచిస్తూంటాడు. సుకుమార్, నరహరి చెరో ప్రక్క వుంటారు. కమల సోఫాలో కూలబడి నిశ్శబ్దంగా ఏడుస్తూ వుంటుంది)

రామా: ఏమంటారు నరహరిగారూ- వెతికొస్తారా శవం కోసం!

నర ఎందుకండీ అనవసరంగా ? నీళ్ళల్లో మునిగిపోవడం మన కళ్ళారానే గదండీ చూశాం. ఎక్కడ తేలుతుందో ఎప్పుడు తేలుతుందో పోనిద్దురూ - (కమల ఒక్కసారిగా కెవ్వుమని అరిచి సోఫాలో కూలబడి ఏడుస్తూంటుంది. నరహరి ఆమె దగ్గరకు వెళ్ళి) కమలా ! వూరుకో...వూరుకో ముందు. (కమల మాటాడదు) లోపలకుపోయి పడుకుందువుగాని లే.

(లేవదీసి లోపలికి తీసికెళ్తాడు)

సుకు : మనిషికి బాగామతి తప్పిపోయింది.

రామా: రాజారావుగారి సంగతేనా?

సుకు : ఆఁ...ఆ వృపన్యాస ధోరణి కూడా చూశారా యిందాక? మతి తప్పిన మనుష్యులకే—

రామా: తప్పింది మతి కాదు—గతి! అది పిచ్చి ధోరణే అయితే అదంతా వృత్తి నటనగాని నిజంకాదు. శిక్షపడకుండా తప్పించుకోడానికి! ఉండదుగా కిఖశిక్ష మతిభ్రమించి చేసిన నేరానికి!

సుకు : అసలెందుకు చేశాడంటారు ౘని?

రామా: అదే తెల్సుకోవాల్సిందిప్పుడు మనం.

మోహ: ఓ మనమా తెలుసుకోవాల్సింది!

రామా. (అతనివంక చూసి) ఒప్పుకుంటారనుకుంటాను మీరు కూడా యిక నిక్కిటీ కార్యభారమంతా నా చేతుల్లోకి తీసుకోడానికి!

మోహ: నే నొప్పుకోను.

సుకు : ఎందుకని?

రామా: చాలనుకుంటాను నా కిన్నాళ్ళుగా అం రాక పరిశోధక శాస్త్రంలో వున్న పరిచయం—ఆ విషయాన్ని—

సుకు : అవును. ఆయనకంటే అనుభవజ్ఞు లెవరున్నారు?

మోహ: ఆ పనికి ప్రత్యేకం పోలీసు డిపార్టుమెంటు ఒకటి వుంది. వాళ్ళేం పుస్తకాలు రాయకపోయినా murder కేసులూ అవీ కొన్ని investigate చెయ్యకపోలేదు.

రామా: కాని—లేదుకదా యిక్కడ—ఈ లంకలో — పోలీసనే వాడు.

మోహ: లేకపోతే వచ్చేదాకా నిగ్రహించండి.

రామా: రావడం యెలా వాళ్ళిక్కడికి!

మోహ: తెలియజేస్తే సరి.

రామా: తెలియజెయ్యడం మీకు కెలా యిప్పుడు!

మోహ: నాకు మటుకేం తెలుసు—ఎలా చేసినా సరే.

సుహా : అదేవిట్రా అలా మాట్లాడతావ్?

రామా: ఏం వెంకన్నా—వున్నది కదూ మరోలాంచి యిక్కడ!

వెంక వుంది కానీ యీ తుఫానులో ఒడ్డుకి చేరుకోవడం శానా కష్టంబాబూ. చాలా పాతది తప్పుకోలేదీ గాలిదెబ్బకి.

సుహా : మరేం చెయ్యడమన్నా ఇప్పుడు?

(నరహరి వస్తాడు.)

మోహ: వెళ్ళిపోయిన లాంచీ తిరిగొచ్చేదాకా కాళ్ళుముడుచుకూర్చోవడమే.

రామా. రావటమెప్పుడది?

వెంక : ఎల్లుండి మధ్యాన్నం బాబూ. సరళమ్మగార్ని ఆర్నీ తీసుకొస్తుంది.

[నళిని విచారంగా యిటు చూస్తుంది.]

నర : పాపం! యిన్నేళ్ళకి భర్తని చూడ్డానికి వస్తోంది, చివరకిది!

(అంతా ఒకరిమొహాలొకరు చూచుకుంటారు . . . క్షణం నిశ్శబ్దం)

రామా: (గొంతు సవరించుకుంటూ) జరిగిన నేరానికి గల సాక్ష్యాధారాలు చూపించేకముందే కేసు clear చెయ్యడం మనవిధి. జేబుకోతలేక పోవచ్చు నాలుగు మూడు రోజులదాకా బాధ్యత గల అధికారుల దిక్కు డికి. వచ్చిన తర్వాత హత్యకు కారణ మేమిటో వాళ్లు నిర్ధారణ చెయ్యలేకపో యినా — నారాయణరావు గారు ఇందాక స్వయంగా ఒప్పుకున్న విషయం కాదని ఋజువు చేయించినా అసంభవం అతనే నేరస్థుడని ఋజువు చెయ్యడం!

మోహ: అయితే మీరు అతన్ని నేరస్థుడుగా నిరూపిస్తానంటారా?

రామా: తప్పేం?

సుకు: అవును - యేమిటి తప్పు?

మోహ: అం, అవసరం లేదంటాను. రాఘవరావును దోషిగా నిరూపిస్తే నవ్విపోయిన నారాయణరావుగారి ప్రతిష్ట నష్టపడదా! ప్రస్తుతం ఆయన హత్యకేసు జరిపించడం ఆగిపో చెయ్యాలి? యెందుకో తెగించలేని కారణం లేందే రాజా అతన్నెందుకు ఒప్పుకుంటారు?

వెంక: నేనూ అదే అనుకుంటున్నాను బాబూ

[అందరూ ఆలోచిస్తూ ఉంటారు]

రామా: (అతన్ని తప్పకుండా పట్టించే ప్రయత్నం చేస్తూ) చాలా తెలివైన వ్యక్తివి అనుకున్నా నువ్వెప్పుడన్న మాట! తెలుసుకోవాల్సిందే మాకు తెలియాల్సిన

విషయం యేదో నీకు ! . . . ఆఁహాఁ– (మాతిబిగబట్టి) చెప్పు యేమిటో అది. . .(బిగ్గరగా) చెప్పు—

వెంక : నాకేం తెలీదండీ.

రామా: చెప్పు నిజం. . నిజంగా తెలీదా నీ యజమాని నారాయణ్ణి యెందుకు హత్యచేశాడో ?

వెంక : అదేనండీ—

రామా: ఏమిటది ?

వెంక . అదేంగాబూ నాకూ తెలీదంటాను. కాని – యేదో కారణం వుండకపోతుందా అనే నేనూ అనుకుంటుంటా బాబూ.

రామా: (విసుగూ, కోపమూవచ్చి) తెలిసిందా యెవరైనా సరే యే విధమైన సాక్ష్యమైనా అణిచిపెడుతున్నారని పోలీసులు రాంగానే–

వెంక : (గబగబా ముందుకొచ్చి) అయ్యా – నాకో చిన్న యిసయం గాపకమొచ్చింది–

[అతని వెనకాలే వచ్చిన నళిని డోర్కర్టెన్లో దాడు స్తుంది మాటల్లో, వెంకన్న నోరు మూతబడిపోతుంది]

రామా: చెప్పు – ఊఁ – యెమిటా చిన్న విషయం ?

వెంక : అరెరె ! ఇంతలోనే మర్చిపోయానండీ యెపవది !

రామా: ఇదుగో మిస్టర్ – దాచి పెడదామను కొంటున్నా వేమో నువ్వేమన్నా–

నళిని : Well mister! పోలీసులు రాకముందే మీ యే ప్రశ్నలకీ సమాధానాలివ్వాం. అలాగయితే వాళ్ళకు రిపోర్టు చేసుకోవచ్చు.

[సుకుమార్ ఒక్కసారిగా యెగిరిపడి లేచి మెట్లమీద తలుపు వంక వేలెత్తి చూపుతాడు. అది నెమ్మదిగా తెరుచుకుంటుంది]

సుకు : చూడండి – చూడండి –

రామా: (భయంతో కంపిస్తూ) ఏ – ఏమిటది?

సుకు : (వెనక్కి తిరుగుతూ) ఇ – యివతలికి వస్తున్నాడు.

(సగవారి వెనక దాక్కుంటాడు కాని తలుపు మళ్ళీ నెమ్మదిగా మూసుకుంటుంది.)

సుకు : ఏమండీ – యేమిటి చేయడం?

నళిని : ఎందుకంత భయం? ఏమైనా బైటికొస్తే?

సుకు : మనల్నందర్నీ వరసగా నుంచోబెట్టి Shoot చేసి పారేస్తే?

మోహ: (అసహ్యం వేసింది) అహా–

రామా: బెదిరించాడు యిందాక నన్నుకూడా రివాల్వరుతో చంపుతానని!

మోహ: ఏం ఇంతలోకే!

సుకు : ఏదన్నా ఉపాయం చూడండి. అతనెలాగైనా బైటకు రాకుండా చూడండి మీకు పుణ్యం వుంటుంది.

రామా: (ఇంకా స్వరం కంపిస్తూనే) వుందా వెంకన్నా ఆ తలుపుకి తాళంచెవి?

వెంక : ఉందిబాబూ.

రామా: ఇచ్చెయ్ ఇలా.

వెంక : ఎలాబాబూ యివ్వటం? నే నివ్వలేను.

రామా: ఎందుకని ?

వెంక : ఎలాబాబూ — తలుపుకే పెట్టివుంది అవతలపక్క !

రామా: ఓ ! (నిస్సారంగా కుర్చీలో కూర్చుంటాడు)

నళిని : రాజాని బైటికి రానీకుండా తాళం వెయ్యాలనా ! పోనీ మీరే వెళ్ళి వేసి రారాదూ దానికే వుందిగా తాళంచెవి !

రామా: (ఎగిరిపడిలేచి) నేనా ? — నేను ? . . . (భయం కప్పి పుచ్చుకుంటూ ఇకిలిస్తూ) ఇయ్యకపోవచ్చు నా కతడు తాళంచెవి !

మోహా: (అతని పిరికితనానికి నవ్వొచ్చి) లాక్కురండీ ఇయ్యక పోతే !

రామా: అతని దగ్గరే వున్నదింకా ఆ రివాల్వరు !...పోనీ తీసుకురారాదూ మీరే వెళ్ళి — నాకంటే పరిచయం గలవారుగా !

మోహా: నాకేం పట్టింది ?

రామా: నిర్వర్తించ వద్దుటండి మరి మన విధి ? నిరాయుధుణ్ణి చేసి అతన్ని లాకప్‌లో వుంచడం మన డ్యూటీ అంటే వినరేం ?

మోహా: నా Duty మటుకాదు,

రామా: తీసుకురా వెంకన్నా ఆ తాళంచెవి నువ్వైనా వెళ్ళి!

వెంక: కావాలంటే మీకో దణ్ణం పెడతాగాని నా వల్ల మాత్రం కాదు బాబూ ఆపని!

రామా: (తడబడుతూ) వెళ్ళనంటున్నావా?

వెంక: చిత్తం.

మోహ: (చిరునవ్వుతో) శెభాష్ వెంకన్నా!

రామా: పోనీ మీరు సుకుమార్జీ?

సుకు: అమ్మబాబోయ్! — ఇంకేమన్నా వుందా?

రామా: ఎల్లా చచ్చేది చస్తుంటే యింతమంది సహాయనిరాకరణా?

నర: నే వెళ్ళి తెస్తాను.

(లేచి వెళ్ళి మెల్లిగా, గుండెలు అంటా పూపడిన గట్టి చూస్తుంటారు)

సుకు: (అతన్ని మధ్యలో ఆపి) ఉష్షు — మిమ్మల్ని బతకనీను.

(నరహరి వదిలించుకుని ముందుకెళ్ళి నడుస్తూ పోయి తలుపు handle ని గట్టిగా పట్టుకుంటాడు)

సుకు: జాగ్రత్త!

రామా: (ఉలిక్కిపడి) ఇష్షు!

(నరహరి తలుపు కొద్దిగా తోసి సందులోంచి చెయ్యి పోనిచ్చి తాళంచెవి తీసుకుని గబాలున తలుపు లాగి మూసి ఇంకా బలంగానే పట్టుకుని వుంటాడు)

సుకు: కానీండి. త్వరగా తాళం వేసెయ్యండి మళ్ళీ వస్తాడేమో!

(నరహరి తాళంచెవి పెట్టితిప్పి గదికివస్తాడు. పెద్ద అపాయంలోంచి బయటపడ్డట్టు రామానుజం వూపిరిపీల్చి నరహరికి ఎదురువెళ్తాడు)

రామా: మీకేమన్నా సాయంచేద్దామని వస్తున్నాను.

(మోహన్ పక్కన నవ్వుతాడు.)

నర : (విరసంగా) ఓ! అలాగా! Thanks

రామా: జాగ్రత్త చేస్తాన్లెండి తాళంచెవి ఇవ్వండిలా Mr నరహరీ!

(నరహరి ఓ క్షణం అతనివైపుచూచి తాళంచెవి యిస్తాడు)

రామా: తెచ్చెయ్యకపోయారా రివాల్వరుకూడా ఏకంగా... బాగుండేదిగా!

నర : (అసహ్యంతో ఒకప్రక్కకిపోతూ) ఈసారి మీరువెళ్లి తీసుకురండి – తాళంచెవి మీదగ్గరే వుందిగా!

రామా: ఆఁ – ఆఁ – పోనీండి మరేం ఫర్వాలేదు – తాళం వేశాంగా గదిలోపెట్టి! చాలది. (ఎగిరిపడి) పడిందో లేదో తాళం సరిగ్గా!

నర : చూసిరండి!

రామా. ఎందుకూ – పడేవుంటుంది లేండి. పడేవుంటుంది. (Slight pause)

నళిని: ఆఁ వెంకన్నా! మా యింటికి వెళ్తున్నాను నాతో అందాకా వచ్చిపో.

వెంక: వస్తా పదండమ్మా.

రామా: వెంకన్నా! వెళికిరావాలి నువ్వొకసారి నదిబట్టునే. ఆరెల్లు దుబ్బులదగ్గరా అక్కడా చూడాలి చాలా

జాగ్రత్తగా. చిక్కుకొని వుండచ్చు శవం అలాంటి చోట్ల !

వెంక : (ఇష్టం లేకపోయినా తప్పనిసరై) సరే బాబూ !

రామా: కనుపించు నాకోసారి నువ్వు మళ్ళీ వచ్చాక. (వెంకన్న, నళిని వెళ్తారు) ఏం బాగుండలేదు. నా నౌకరు వాడితీరహో. వాడికీ విషయం గురించి మనందరి కంటే బాగా తెలుసని నా అనుమానం.

సుకు : అబ్బ – ఈ పిక్నిక్‌లో ఓ హత్య ప్రోగ్రాంకూడా వుంటుందని తెలిస్తే చస్తే వచ్చేవాణ్ణి కాదు నేసలు.

రామా: అందులోనూ కళ్ళయెదుట జరిగిందికాస్తా కూస్తా సంఘటనా ? తీసివారెవ్వడయినాయి ఓ సింహకవి ప్రాణాలు నిలువునానూ !

సుకు : మొగాణ్ణి నాకే ప్రాణాలింకా గూళ్ళకి చేరుకోలేదు – ఆ ఆడంగులెలా నిభాయించుకో గలుగుతారా అని !

మోహ: (అసహ్యంగా) నీకే ముచ్చింవిప్పాను ?

సుకు : ఏంరావాలింకా – చచ్చినంత పనైతే ! పిస్టలు సరిగ్గా నాకేసే గురిపెట్టాడిందాక తెలుసా ?

మోహ: పేల్చలేదుగా !

(రామారావు జేబులోంచి చిత్తుకాగితాలు ... కొన్ని కాగితం ముక్కలూ ఒక కవరూ తీస్తాడు.)

రామా: ఇవిగో – పనికొస్తాయేమో ఇవ్వేమైనా హత్యా కారణం తెలుసుకోడానికి ?

నర : ఏమిటవ్వి ?

రామా: చించిపారేసిన వుత్తరం అనుకుంటాను ఇదిగో కవరు — దీనిమీద వున్నది రాజారావుగారి అడ్రస్సే చింపెయ్య లేదిదిమాత్రం.

మోహ: (లేస్తూ) చూస్తుంటే చాలాదూరం పోతోందిది — మీకేం సంబంధ మనండీ —

రామా: ప్రయత్నిస్తున్నా నేను ఆయనచేసిన దారుణకృత్యానికి కారణం ఏమిటో తెలుసుకోడానికి. దానికీ వుత్తరం ఒక ఆధారం కావచ్చు.

మోహ: తినిపోవయ్యా అని విందుకు పిలిస్తే నీపని నువ్వు చూచుకోక పెద్దపెత్తందారీ వెలిగించబోతా వేమిటయ్యా నా కర్థంకాక అడుగుతాను ?

సుకు : ఆఁహాఁ — అదేమిట్రా — జరిగినదానికి ఆ వుత్తరం ఒక ఆయుధమైనట్టు కావచ్చు. మోహన్ మాటలకేంగాని రండి రామానుజంగారూ — ఆ కాగితం ముక్కలు కలిపి అతికేద్దాం.

(కాగితం ముక్కలన్నీ తీసుకొని టేబులుమీద పేర్చుకూర్చుని సర్దటం మొదలెడతారు. రామానుజం ప్రక్కనే నిలబడతాడు)

మోహ: ఛీ — ఛీ — దరిద్రం.

రామా. అర్థం కాలేదన్నట్టుంది మీకింకా రాజారావు చేసిన ఘోరాపరాధం ! మాట్లాడుతున్నారే అతనింకా మనలో ఒకడన్న భావంతోనే మీరు !

మోహ: కాక ! న్యాయాధికారం అతన్ని దోషిఅని రుజువు పరచేవరకూ అతనూ మనలో ఒకడే.

సుకు : (కాగితం ముక్కలు సర్దుతూ excited గా) వస్తోం దొస్తోంది.

రామా: (ఉలిక్కిపడి) ఏమిటది ?

సుకు : ఇదేనండీ – వుత్తరం !

నర : ఇలా తేండి అట్టేఅరవక.

(ఆ కాగితం ముక్కలు తనముందు వేసుకు సర్దటం ప్రారంభిస్తాడు)

రామా: (మళ్లీ మోహన్ వైపు తిరిగి) అదికాదు మోహన్ రావుగారూ-ఎవరున్నారు చెప్పండీ లంకలో ప్రస్తుతం న్యాయం చూడాల్సినవాళ్ళు మనకంటే ?

మోహ: మనలో ఒకడ్నైయున నేను చెబుతున్నానుగా – అతని సరపు విషయాల్లో జోక్యం కల్గించుకోవడం యేమీ పనికిరాదని.

రామా: No—No—Mr. Mohan! ఎందుకు మీకీ మొండి పట్టుదల ? వినిపించుకోరేం మేం చెప్పేది ? అసలే చాలా నిర్మానుష్యమైన లంక యిది ! ఈ వైపుకే ఎవరూరాని ప్రదేశం ! అంతకంతకూ ఎక్కువౌతున్న తుఫాను ఇంకా ఎక్కువైతే అసలే వుండదు లాంచీ వచ్చేమార్గం. వీలుకూడా వుండదు మనకు బాహ్య ప్రపంచంతో ఏవిధమైన ఉత్తరప్రత్యుత్తరాలు జరప టానికీనూ.

మోహ: (ఏదో చెప్పబోతాడు)

రామా: (చేత్తో వారించి) విచారించి, రాజారావుగారు దోషి అని నిర్ధారణ చెయ్యడం మన విధి అలాంటప్పుడు! అవునా ?

మోహ: అసలు వరసచూడగా నురితాడు విగా చేతులారానే బిగించాలని వున్నట్లుందే ?

రామా: (కోపంవచ్చి) Insult! నేనే కాదు – ఉన్నాం మనం అందరంకూడా యిప్పుడు విపరీతమైన అపాయంలో ఇరుక్కుని! ఉన్నాడు సిద్ధంగా ఆ ఖైదీ అంతంచెయ్య డానికి అవకాశం దొరికితే చాలు మనలో ఎవరినైనా సరే–

సుకు: నాకు తెలుసు, నే చెప్పటంలా ఏదో ఘోరం—

రామా: కాపాడటానికే మిమ్మల్నందర్నీ కూడా–ఏం చేసినా నే నిప్పుడు!

మో: Thanks నన్నెవరూ కాపాడక్కర్లేదు.

సుకు: మరి నా సంగతి ?

మో: నీ కేమొచ్చిందిప్పుడు ? ఇందుకే నా కసహ్యం మిమ్మల్ని చూస్తుంటే! నవలల్లోనూ సినిమాల్లోనూ హంతకుల్ని చూసి వాళ్ళనీ వాళ్ళ Characters లో ట్విస్టుల్నీ తెగ పొగిడి సమర్థించే మీరు మన మిత్రు డొకడు ఎవరినో ఎంత సమంజసమైన కారణంవుండో హత్య చెయ్యంగానే వాణ్ణి విచారించాలనీ ఉరితియ్యా లనీ పట్టుదల పడుతున్నారు! ఛీ – నాకుమట్టుకు యీ

దరిద్ర వ్యవహారంలో యేవిధమైన జోక్యం అక్కర్లేదు—
మీ యేమన్న మీరేడవండి—నే వెళ్తున్నాను.

(లోపలికి వెళ్ళిపోబోతాడు)

సుకు : మరి నేను?

మోహ: రావయ్యా వస్తేనూ!

సుకు : కాస్త ఆ వుత్తరం యేమిటో చదవనీరా—వినిపోదాం.

(మోహన్‌కు కోపం వచ్చి అతనివంక అసహ్యంగా చూసి తలుపు దభాల్న మూసి వెళ్ళిపోతాడు)

రామా: (Aggrieved) I am really sorry! అగ్రం చేసుకో లేదేం ఆమాత్రం అనేను మన విధి మనం నిర్వర్తించి తీరాలి అని.

(నరహరి లేచి నుంచుంటాడు — అతికించిన వుత్తరం చూస్తా)

నర : ఇదుగో వుత్తరం.

సుకు : ఎక్కణ్ణుంచి?

రామా: ఏమని రాశారూ?

సుకు : ఇవ్వండిలా చదువుతాన్నేనది.

రామా: ఎవరు రాశారసలు?

(కాగితం తీసుకుని అతనివంక చూస్తాంటాడు.)

సుకు : ఏమిటది? ఏమని?

రామా: కొంచెం కష్టంగానే వుందిగాని చదవటం—

సుకు : చంపకండీ వెధవ సస్పెన్సూ మీరూనూ! చదవండీ.

రామా : (గొప్ప చప్పగా చదువుతూ) 'ప్రియా!'—

(ఆగి కాగితంలోకి చూస్తాంటాడు)

సుకు : ప్రియా ? ఊఁ—ప్రియా ?

రామా : "ఎప్పుడు రెక్కలు కట్టుకువచ్చి మీదగ్గర వాలుదామా అని ఎంత ...." తెలియటంలేదేమిటో...

(నరహరి సామాన్యంగా భూమ్మీద నుంచి వుత్తరంలోకి చూసి 'ఎంత ఉత్సాహాలూగుతున్నా –' అని అంటిస్తాడు)

రామా . ఆఁ..."ఎంత ఉత్సాహాలూగుతున్నా వారోజు ఆలస్యం అయిపోవాల్సి వచ్చింది. దీనికి కారణం మా అమ్మ వట్టో కాస్త నలతగా ఉండటమే అయినా ఈ ఆలస్యానికి నాకు మట్టుకు ఏమో దుగుగ్గానేవుంది. ఆలస్యానికి అపార్థం చేసుకోవద్దు–మీరు కూడా నన్ను అనుమానిస్తే ఎలా ? మీరే నా ప్రాణం. మీరే నా సర్వస్వం. మన ఆనందానికి మన సౌఖ్యానికి ఒకే ఒక మార్గం వుంది...

(చదవటం మాని అంగారి వంకా చూస్తాడు–'చూశారా ?' అన్నట్టు. ఆ భర్త 'కానీ' అని సైగ చేస్తుంది.........)

"మీరైనా హృదయపూర్వకంగా ప్రేమించకపోతే నాకు ఆత్మహత్యే శరణ్యం. పిచ్చిపిల్లని ఇదంతా రాస్తున్నానేమిటి–నాకు తెలియదు మీరు నన్నెంతగా ప్రేమిస్తున్నారో ? మిగతా సంగతులన్నీ—" వినండి— వినండి, అసలు కీలకం ఇక్కడే ఉంది !

సుకు : సరేలే చదవండి.

రామా : "మిగతా సంగతులన్నీ తమిదీరని తమ కౌగలిలో!"

సుకు : ఆఁ–ఇంకేం రాశారు ?

రామా : (ఉత్తరం బల్లమీదపెట్టి జేబుగుడ్డతో నొసలు తుడుచుకుంటూ) అంతే–ఇంకేం లేదు.

సుకు : (దగ్గరకు వస్తూ) ఎక్కడ్నుంచి వచ్చిందసలిది ? సంతకం ఎవరిది ? (తీసుకు చూసి) 'సరళ !' సరళా ? నారాయణ పెళ్ళాం ? ఓరి దేముడా ! రాజారావుకి సరళ ప్రేమలేఖా !

[[illegible]]

రామా : ఇదీ సంగతి. జరిగిన పనికి కారణం ఇది ! అర్థం కాలా ?

సుకు : ఇందాకనన్నమాట రాజారావు నీ హత్య చేసింది ! నారాయణ తన ప్రేమ వ్యాపారానికి ఏ విఘ్నంగానూ అడ్డు రాకుండా పొరుగూరు పంపించాడు. ! కాని రాజారావులాంటి వాడే అయితే నారాయణ్ని సరళనీ కలపాలని ఇంత ప్రయత్నం యెందుకు చేస్తాడు అసలు !

రామా: అసలు రహస్యం బయటపడకుండా తనేగా పెద్ద ఆప్తుడని అందరూ అనుకోడానికే [illegible] !... ఇదుగో కవరు ! చింపెయ్యగా మిగిలిన మాత్రం ! యిలానే వుంటాయి మోసాలు చేసే పొగబాట్లు ! (మూసి అడ్రస్ చూస్తూ) 'మహారాజశ్రీ శ్రీ రాజారావుగారికి !' (గొంతు మార్చి వేళాకోళంగా) హుం — మహారాజశ్రీ శ్రీ రాజారావుగారూ ! చాలా పొరబడ్డారు మీరీకవరు చింపకుండా వదిలెయ్యడంలో ! ఇదే చేసిన పాపానికి తమరు చేతులారా వ్రాసిచ్చిన వాఙ్మూలం !...ఆ — జాగ్రత్త పెట్టాన్లెండి. యివ్వండిలా ఆ వుత్తరం కూడా.

(తీసుకుని జేబులో పెట్టుకుంటాడు.)

నర : సరళకూ్కాడా యిది ముప్పేపాపం. దీన్నిబట్టి ఆమే యీ హత్యకు ప్రోత్సహించిన దనవచ్చు.

రామా: కాని ఒకటున్నది నాకర్థంకాని విషయం – ఎందు కొప్పుకున్నాడసలు రాజారా మీపని చేసింది తానేనని ! గుప్‌చిప్‌గా ఊరుకుంటాడెంత బుర్ర లేనివాడైనా శవా న్నే యేట్లోనో భావిలోనో తోసిపారేసి!

సుకు : అసలు నే మేలుకునే వున్నానా – లేకపోతే యిదంతా ఓ భయంకరమైనకలా ?

(Dr R లోంచి వస్తున్నట్టుంది రేడియోపాట చాలా హీనంగా కఠోరంగా వినిపిస్తుంది అంతా రాతివిగ్రహాల్లా అయిపోతారు)

సుకు : (గొంతు పెకలించుకొని) పాట – రేడియో !

నర : ఎవరుపెట్టారో !

రామా: చూసిరం డసలదేమిటో ముందు (తనుమాత్రం కదలడు)

[నరహరి గబగబా వెళ్ళి తలుపులు దభాల్న తోస్తాడు. డ్రాయింగు రూమ్‌లో (Dr R) అంతా చీకటి. రేడియో పాడుతూనే వుంటుంది. అగ్గిపుల్లగీచి లోపలికి పోతాడు నరహరి లోపల Switch on చేసి లైటు వెలిగిస్తాడు. పాటమధ్యలో ఆగుతుంది. లైటుఆర్పి నరహరి బైటకువచ్చి తలుపులు వేస్తాడు.]

రామా: }
సుకు : } ఏ – ఏమిటది ?

నర : (కాస్త విసుగుగా) రేడియో.

రామా: ఎవరున్నారు లోపల ?

నర : ఎవరూ లేరు.

సుకు : మరి - మరెవరు పెట్టారు రేడియో ?

నర : ఏమో. నాకుమాత్రం ఏం తెలుసు ?

సుకు : ఐపోయింది - ఇహ నాకు కళ్ళు తిరుగుతున్నాయి !

రామా: (కార్డు తీసుకుని) ఆఁ అఁ - అయివుంటారు లేనివాళ్ళో బెదరగొట్టడానికి నీలాంటి పిరికిపందల్ని !

సుకు : కాదు - అది పెట్టింది రాజారావు ! ..అవును - నాకు తెలుసు ! మాలాయని నా అంతరాత్మ ఘోషిస్తోంది.

రామా: ఆఁ అఁ - అసలు ధనం వేసివుంచి వేసిన తాళం - భద్రంచేసిన తాళంచెవి జేబులో భద్రంగా నే. (జేబులో చెయ్యిపెట్టి చూసుకుంటూ .. తాళంచెవి దొరక్క మొహం అంతా చెమటలుకమ్మి కంగారుగా జేబంతా గాలిస్తూ. చివరకు దొరకనందుకు 'అమ్మయ్య!' అని నిట్టూర్చి-) ఇదుగో - ఇక్కడే వుంది భద్రంగా ! పోయి నే విడిపిస్తేగాని బయటికి రాలేడతను !

సుకు : అప్పుడా - ఆ గదిలోంచి ఈ గదిలోకి ప్రారంభాల్లోంచీ, గోడల్లోంచీ రహస్య మార్గా లేమన్నా వున్నాయేమో ?

రామా : అప్పుడంతోయ్ - ఉంటే వ్రాంగుడు చెప్పు మాట తెలు ప్రేమా, ముం సారంగాలూ ! -డా !

సుకు : ఆలోచించాల్సిన విషయమే అది రాజా !

నర : సరే మానమిక చెయ్యాల్సిందేమీ లేదు. పోయి పడుకుంటే మంచిది.

సుకు : పడకా ? ఛస్తే కం ఎరాని కునుకు రాదు నాకు.

రామా : ఆ మిగతా ఉత్తరాల సంగతేమిటి నరహరిగారూ ?

[రామా ... జం ... దగ్గిరకొచ్చి వాటివంక చూస్తూ నుంచుంటాడు]

నర : అవేవీ చించిలేవు గదూ ?

రామా : లేవు.

నర : అయితే అవి మనం తెరవడం మంచిది కాదనుకుంటాను. ... అవయినా పోలీసులకు వదిలి వెయ్యడం మంచిది

రామా : (ఇష్టం లేకపోయినా) అవుననుకుంటాను అదే మంచిది. పెద్దాసివన్నీ డ్రాయర్లో. (పెట్టి) మంచిదనుకుంటాను తాళం కూడా వేస్తే. (వేసి) ఉంచుతానిది కూడా నా దగ్గర్లో (తాళం చెవి జేబులో వేసుకుని) నే వెళ్తా సినా.

[Dr R ... స్తాడు]

సుకు : (ఏదో ... కేకలేస్తూ) ...మ్మబాబోయ్ !

రామా: (ఉలిక్కిపడి వెనక్కి తిరిగి) అబ్బ నయ్యా నీ వెర్రి కేకలు . ఏం ? – ఏంవొచ్చింది మళ్ళీ ?

సుకు : అది – ఆ రేడియో – ...చెప్పింది నారాయుడుగారు? రాజారావుగారు . ...ను ! ...చ్చి ... వచ్చిన నారాయుడు ! అలాఅని నా ... ర్వాణి ఘోషి ..

[సోఫా ... రామా ... వులు ... Dr R ... వాస్తాడు]

నర : మతిలేకుండా మాట్లాడకండి.

రామా: (ఓ క్షణం తటపటాయించి DrR తలుపులు మూసి) పోనీ ఆ గదిలోంచే పోతాను ఎందుకైనా మంచిది. (D R కేసి వెళ్తాడు.)

సుకు : ఇదిగో రామానుజంగారూ! నన్ను కూడా రానివ్వండి మీకాస్త పుణ్యముంటుంది (అతని చెయ్యి పట్టుకు పోతూ) హమ్మయ్య – మీరు పక్కనవుంటే కొండంత ధైర్యంనాకు !

[రామానుజం వెనక్కి వచ్చి ఆయుధంగా పనికొచ్చే వస్తువేదో ఒకటి తీసుకుని వెళ్తాడు, సుకుమార్‌తో సహా. గదిలో నళిని ఒక్కడే మిగులుతాడు. తుఫాను కాస్త శాంతించినట్లుంది గాని గాలియింకా విసురుగానే వుంది. రాజా గదికేసి చూస్తాడు. ఓసారి Dr R వాకిలి దాకా పోయి తలుపు తెరవబోయి మళ్ళీ మనసు మార్చుకుని లైటు- Switch off చేసి D R లోంచి వెళ్ళిపోతాడు.

గది యిప్పుడు పూర్తిగా చీకటిగా వుంది. ఒక్క క్షణం అవకాశంతో Dr R తలుపులు తెరుచుకుని అసహజమైన కాంతిలో తేలియాడుతూ ఒక ముఖం వస్తుంది అ ముఖం సిగరెట్టు ముట్టించి సోఫాలో కూర్చోబోతూండగా బైట వరండాలో కాస్త చప్పుడవుతుంది యెవరో వస్తున్నట్లు. వెంటనే సిగరెట్టు ఆర్పి పారేసి ఆ ముఖం గబగబా మళ్ళీ Dr R లోకి వెళ్ళిపోతుంది. [illegible] తలుపు తెరుచుకుని నళిని వచ్చి లైటు వేస్తుంది చేతిలో తాళం చెవులగుత్తి వుంటుంది. గబగబా మెట్లెక్కి వెళ్ళి రాజా గది తలుపు తడుతుంది.........]

రాజా. (లోపల్నుంచి) ఎవరది ?

నళిని : నేను.

రాజా: తలుపుకు తాళంవేశారు నళినీ !

నళిని . మరేం ఫరవాలేదు—నా దగ్గర మారో తాళంచెవి వుంది. (తాళం తీస్తుంది.)

రాజా: (బైటికివచ్చి) Thanks నళినీ ! ఖర్మ చాలక నువ్వే పట్టివ్వా జైల్లోపడితే నీ ఉపకారం మరచిపోన్లే.

[మెట్లుదిగి వస్తాడు. నళిని అతనివైపే పరిశీలనగా చూస్తుంది.]

నళిని : ఏంపని చేశావ్ రాజా !

రాజా: Nonsense నారాయణగాడు కాస్త అడపా తడపా చస్తూంటేగాని బాగుపడడులే.

నళిని : రాజా !

రాజా: (నళిని భయానికి నవ్వుతూ) అవున్నళినీ !

[నళిని గింగాపూర్వకంగా చూస్తుంది అతనివంక.]

ఏం...అంత చెయ్యరాని పని అంటావా ? (మళ్లీ నవ్వుతాడు) సరే నిన్నుకూడా బాధపెట్టటం యెందుకులే. అసలు సంగతి చెప్తున్నా విను—అదంతా తమాషా !

నళిని : తమాషా ?

రాజా: అప్పుడు వొట్టి తమాషా ! అంతా నాటకం! ఆమాత్రం గ్రహించలేక పోయావా ? అసలు పిస్తోలెలా పట్టుకోవాలో కూడా యెరిగినని తెలీదూనీకు ! చాలాసార్లు 'ఎందుకా పిస్తోలు - ఎవళ్ళకేనా ఇచ్చేస్తా'నంటే 'నాన్నగారిది - అట్టే పెట్టు' అన్నావు కూడానూ.

నళిని : నాటకం ..ఓహ్ !

(నిట్టూర్చి అంతలోనే పకపకా నవ్వుతూ సోఫాలో కూలబడుతుంది. ఆకస్మాత్తుగా, నవ్వాపు మొహంతప్పేసుకుని కళ్లు ఒత్తుకుంటుంది)

రాజా: ఏమిటి ? – ఏమిటి నళినీ ?

నళిని : నిన్ను చూస్తూంటే నాకు తగని అవమానంగావుంది.

రాజా: అబ్బో ! ఎందుకో ?

నళిని : ఇంత దారుణమా ? ఇంటికి పిలిచి వాళ్ళనింత గగ్గోలెత్తించడానికి నీకు మనస్సెలా వొప్పింది ? వాళ్ళంతా హడలిపోయి గుండెలు గిలి చస్తున్నారు. పోలీసులకు కబురు చెయ్యాలనీ, నిన్ను విచారించి పురిదియ్యాలనీ ఆలోచిస్తున్నారు తెలుసా ?

రాజా: నిజం ? అంత హడలిపోయారా ? ఐనా నుకేం ఫరవా లేదులెద్దూ. వచ్చిన దగ్గర్నుంచీ ఒక టే గోల హత్యలనీ హంతకులనీ. నేనూ కాస్త నచి చూపిద్దామను కున్నాను...కాని . ఆ రామానుజం ఉన్నాడే హాడు మరీనూ! తనురాసిన పుస్తకాల్లో సంఘటనల్కి ప్రాణం పోసుకు వచ్చినయ్యనుకున్నాడు పాపం ! (సిగరెట్ ముట్టించి) ఏం నళినీ ! వాడిపుస్తకాలు బాగున్నాయా, నా స్టంట్ బాగుందా ?

నళిని : మరి నదిలో కొట్టుకుపోయిన శవం ? రామానుజమూ, నరహరీ కూడా కళ్ళారా చూశామన్నారు ?

రాజా: అదా ! నాలుగు దిబ్బా. ఓ పొడక్కా లాగూనూ ! మిగతా పనంతా వాళ్ళ భూహేం చేసింది ! ఐడియా కదూ ?

నళిని : ఘోరం ! (వరండాకేసి వెళ్తోంది.)

రాజా: (సిగరెట్ ఆర్పి) నళినీ ! నళినీ ! Please_ వెళ్ళకు. (నళిని ఆగి వెనక్కి-తిరిగి అతనివంక చూస్తుంది. అక స్మాత్తుగా ఆవహించిన ఏదో ఆవేశంవల్ల ఒక్క-క్షణం మాట్లాడలేకపోతాడు రాజారావు. కాస్త ముందుకు వచ్చి-) నళినీ ! నే నింతవరకూ అవగాహన చేసుకో

లేదు నళినీ – ఇన్నాళ్ళయినా కూడా! (నళిని అతని దగ్గరకు వస్తుంది. ఇద్దరూ నోట మాటలేకుండా ఒకరి కళ్ళల్లోకి ఒకరు చూస్తూంటారు. అనుకోకుండానే మరింత దగ్గరకు జేసుకుంటారు. రాజా ఆమెచేతులు పట్టుకుని–) నళినీ! నిజంగా నామీద కోపంవచ్చిందా! నే చేసినపనికి నిజంగా అంత బాధపడుతున్నావా!

నళిని: (ఒక్క క్షణంఆగి) నువ్వా – నిన్ను – నిన్నుచూసుకుని ఎంతో గర్విద్దామని నాకోరిక. (చేతులు విడిపించుకుంటూ) వస్తాను.

(రాజా ఏదో కొత్తఆనందంతో ప్రజ్వలిస్తున్న కళ్ళతో ఆమె కేసి చూస్తాడు నళిని త్వరత్వరగా వరండాలోకి వెళ్ళిపోతుంది. నారాయణ నెమ్మదిగా Dr R లోంచి వస్తాడు.)

నారా. హంతకుడా!

రాజా: (వెనక్కి తిరిగి చిరునవ్వుతో) Hallo నారాయణా! చచ్చి దయ్యమై మమ్మల్ని పీక్కుతింటానికి వచ్చావా!

నారా: మొత్తం మీద నాటకం భలేగా నడిపిస్తున్నావ్! వాళ్ళ యేడుపులూ పెడబొబ్బలూ అంతా వింటూనే వున్నాలే!

రాజా: వాళ్ళ ప్రాణాలు కూడా ఎక్కడ తీస్తానో అని నన్నే గదిలో పెట్టి తాళంకూడా వేస్తే!

నారా: మరి ఇవతలి కెలా వచ్చావ్!

రాజా: మా నళిని వచ్చి తాళం తీసింది.

నారా: నళిని—ఇప్పుడు వచ్చిపోయింది నళినన్న మాట! చాలా మంచిపిల్ల! అలా వుండాల్రా—అలాంటి పిల్లలంటే నాకు బలే—

రాజా: చాల్లే నోర్మూయ్‌రా – నీ అభిరుచుల సంగతి ఇక్కడెవళ్ళూ అడగటం లేదులే.

నారా: (అర్థం అయి) ఓ–అదా సంగతి!...ఆc హాc!–ఇదన్న మాట వ్యవహారం!

రాజా: ఆట్టే వాగ వంటే వాళ్ళీ shoot చేసేస్తాను జాగ్రత్త!

నారా: (Shrug చేసి, సిగరెట్ ముట్టించి) Oh, Sorry.

రాజా: ఆc–వాళ్ళందర్నీ పిలిచి అసలు సంగతి చెప్పేద్దాం యిహ.

నారా: No No–అప్పుడే? అదేం కుదరదు–దయ్యాలై వాళ్ళ కంటబడటం, వాళ్ళు హడలి చావడం–రిహార్సల్సు కూడా వేసుకున్నాను. ఇదుగో —

రాజా: ఒరేయ్! ఇదోటికూడా గా వాళ్ళ ప్రాణాలకి? అసలే సిరికి వెధవల్రా!

నారా :Nonsense! భలే ఆనందించి వుంటారు వాళ్ళు! నిజమైన హత్య–పిసినిగైన షూటింగ్–తమకళ్ళ యెదుట జరిగిన హత్య–ఇలాంటి excitement లక్ష నావెల్సు చదివితే వస్తుందా వాళ్ళకి జన్మలో?

రాజా: కాని వాళ్లు మటుకు నిజంగా చాలా హడావుడి పడ్డారు పాపం! గోల గోల!

నారా: ఇవతలకు వచ్చి చూద్దామని నాకు మహా అనిపించింది గాని–తీరా వస్తే యెక్కడ చూస్తారోనని అక్కడే

గంపలో కూర్చుండిపోయాను. అప్పటికీ ఎలానో సందు చేసుకొచ్చి రేడియో పెట్టాను.

రాజా: ఆ పాటా గీటా విని నేనూ ఆశ్చర్యపోయాను. అంతా యిక్కడ జేరి పెద్ద మీటింగు పెట్టారట. నన్ను వురి కంబం ఎక్కించి గాని నిద్రపోయేట్టు లేరట.

నారా: ఆఁ హాఁ ?

రాజా: ఆఁ! అది సరేగాని—ఈ హంతకులంటేనూ ఈ ఎక్సైట్మెంటూ అదీ ఇప్పు డర్థమౌతోందిరా. జీవితంలో యెన్నడూ కూడా యింతగొప్పగా feel అవలేదు నేను.. అసలు నిన్ను నిజంగానే చంపేస్తే బాగుండే దేమో ?

నారా: అవునవును యిక్కడేం జరిగినా జరగొచ్చు.

రాజా: (ఉలిక్కిపడి శంకించి) అదేవిఁటి-ఎందుకలా అన్నావ్ ?

నారా: ఏం ? నువ్వే అన్నావుగా ఓసారి !

రాజా: (Relax అయి) అవునవును. నీతో చెప్పానుకదూ మా నాన్నగారు కూడా ఆ మాటే అంటూండేవారని!

నారా: సరేగాని – నా అకాల మరణానికి ఎవరన్నా దుఃఖించార్రా ?

రాజా: ఆహా ! అందుకు మాత్రం నేను చాలా బాధపడ్డాను.

నారా: ఎవరు ?

రాజా: కమల.

నారా: కమల ఒక్కతేనా ? వంటలక్కకూడా కన్నీరు మున్నీరుగా దుఃఖిస్తుం దనుకున్నాను.

రాజా: ఇందులో నే జోక్యం కల్గించుకోరాదనుకో. అయినా నా సలహా కూడా కాస్త పాటించు, ఇక యింకైనా నువ్వు కాస్త జాగ్రత్తగా మసులుకోవడం మంచిది.

నారా: జాగ్రత్తగా వుండటం యెప్పుడూ నలుగురికీ మంచిదే ననుకో - కాని నువ్వలా ప్రత్యేకంగా చెప్పడంలో నీ వుద్దేశ్యం?

రాజా: నరహరి మనస్సు నివురుగప్పిన నిప్పు.

నారా: అయితే? నాకేం సంబంధం?

రాజా: ఏం వుండరాదనేనో యేమో నేననేదేమీ. ! ఆఁ—(జేబులోంచి రివాల్వరు తీసి) ఇహ నిది దాచేస్తాను దీని అవసరం అయిపోయింది గా. (డ్రాయరు లాగి, రాకపోవడం వల్ల) అరె! దీనికి తాళంవేసి వుందే! (రివాల్వరు డ్రాయరుమీద వుంచి, తాళంచెవి కోసం అటూ యిటూ చూసి) తాళంచెవి కూడా కనిపించదు - చిత్రంగానే వుంది!

నారా: (ఎగిరిపడి లేచి) ఇష్ —

రాజా: ఏమిటది?

నారా: (రహస్యంగ) ఎవరో భోజనాల గదిలో కొచ్చినట్లున్నారు. (మునివేళ్ళ మీద ఆ గది వాకిలి దగ్గరకు వెళ్లి గడియ వేసివస్తూ, పరంగా తలుపు కూడా వేసేరా.

రాజా: ఎందుకు?

నారా: ఎవరన్నా లోపలికొచ్చి చూస్తే?

రాజా: చూస్తే యేం?

నారా. ఇప్పుడప్పుడే వాళ్ళకు తెలీరాదురా నే బ్రతికున్న సంగతి—ఏం ?

రాజా: (నిట్టూర్చి, గడియవేసి వచ్చి) వొద్దు నారాయణా—వాళ్ళందర్నీ పిలిచి అసలు సంగతి చెప్పేద్దాం.

నారా: చెప్పేసి ఇంతా కష్టపడి ఇంతవరకూ లాక్కొచ్చిన నాటకం అంతా నాశనం చేద్దామంటావా ? అదేం కుదరదు గానీ—నీ కెందుకు నువ్వు నిశ్చింతగా నిద్రపో. తెల్లారి కాఫీల దగ్గర కాస్త గాబరా పెడతాను—అంతే.

రాజా: ఎందుకులే నారాయణా——

నారా: (మధ్యలోనే) ప్చ్ !

రాజా: (అయిష్టంగానే మొహం కేసి పోతూ) సరే నీ యిష్టం... నువ్వుకూడా పోయి పడుకోరాదూ యివాళ ?

నారా: పడుకుంటాలే. నిద్రరావడం లేదు. రామానుజంగాడి పుస్తకం ఏదైనా చేతబడితే నిద్రొస్తుందేమో చూడాలి.

[టేబులు మీది పుస్తకాలు చూస్తుంటాడు.]

రాజా: (బాల్కనీ మీదినుంచి) ఇప్పటికయినా వాళ్ళని పిల్చి చెప్పెయ్యడం మంచిదనుకుంటాను.

నారా: నువ్వు నోరుమూసుకు పోయి పడుకోరా.

[తీసుకున్న పుస్తకం మళ్ళీ టేబుల్ మీద పడేసి మరో magazine తీసి చూస్తూంటాడు. రాజారావు తన గదిలోకి వెళ్ళి తలుపేసుకుంటాడు నారాయణ వచ్చి గోఘాంగో కొమ్ముని సిగరెట్ వెలిగిస్తాడు. D R తలుపు తెరవడానికి ఏదో ప్రయత్నం జరుగుతున్నట్టు చప్పుడు వినిపిస్తుంది ఒక్క క్షణం ఆగి తలుపు తట్టిన శబ్దం

నారాయణ లేచి సిగరెట్ ఆర్పి, జేబులో టార్చి తీస్తాడు. గదిలో లైటు ఆర్పి, వెలిగించిన టార్చి గడ్డంకింద పెట్టుకుని గుడ్లు తీసి కాస్త వెనక్కి వచ్చి నిలబడతాడు. ఇందాకటి అసహజమైన కాంతిలో తేలియాడుతూ వచ్చిన ముఖం ఇదే! తలుపు నెమ్మదిగా తెరుచుకుని, గుమ్మంలో ఓ మనిషి స్పష్టంగా కనిపిస్తుంది. ఆ మనిషి నారాయణ ఆకారంవంక కాస్సేపు చూసిన తర్వాత గుర్తుపడతాడు. కంఠస్వరాన్ని బట్టి నరహరి!]

నరహరి : హలో నారాయణా!

[నారాయణ ముఖంలోకి టార్చి పోతుంది. తిరిగి ప్రొఫెసర్ పని చెయ్యనందుకు కాస్త ... Torch ఆర్పుతాడు. నరహరి గది దీపాలు వేస్తాడు]

నర : (DR తలుపు వేసి ముందుకు నడుస్తూ సాలోచనగా సన్నగా నవ్వుతూ) నాకు దయ్యాలంటే యెప్పుడూ నమ్మకం లేదు.

నారా: (కొంటెగా) అలాగా!

నర – అసలు రేడియో దగ్గరే నాకు అనుమానం వేసింది. అక్కడిమనుషులకు కాస్త అతిగానే వ్యవహరించావ్.

నారా: అయితే అప్పటిదాకా—

నర : ఊహూ! అప్పటిదాకా మిగతా వాళ్ళతోబాటు నేనూ ఏప్రిల్ ఫూల్ అయ్యాను. (నిశ్శబ్దంగా నవ్వుతూ) మొత్తంమీద భలే చేశావ్!... అసలెందుకు చేశారలా?

నారా: ఏముందీ కాస్త వినోదం కోసం!... మీ అందరికీ కాస్త చెమటలు పట్టిద్దామనీ!

[నరహరి మెత్తగా నవ్వుతాడు. నారాయణ కూడా యికిలించి సోఫాలో కూర్చుంటాడు]

నర : హఠాత్తైతే బాగానే పుట్టిందిగాని, దానికి కారణం పూర్తిగా మా పిరికితనం కాదు. రాజారావు కూడా చాలబాగా నిర్వహించాడు తనపాత్ర. అతనేడీ!

నారా: వాడిగదిలోనే వున్నాడు.

నర : (అటు వెళుతూ) అయితే యిక తాళంతీసి యువతలకు రానియ్యొచ్చన్నమాట.

నారా: ఈ పాటికి నిద్రపోయుంటాడులే. అయినా తలుపు తాళంవేసి లేదు.

నర : (గబుక్కున అటునైపు తిరిగి) తలుపెవరు తీశారు — తాళంచెవి రామానుజం దగ్గర వుండాలిగా.

నారా: నళినివచ్చి తీసింది — మరో తాళంచెవి వున్నట్టుంది.

నర : (చిరునవ్వుతో కుర్చీలో కూర్చుంటూ) ఓ — అలాగా! ఆ అమ్మాయి భలే తెలివిగలపిల్ల...ఏమన్నది నిన్ను చూసి?

నారా: (గొప్పగా) నేకనిపించలేదనుగా ఆ అమ్మాయికి!

నర : అంతేలే — (ఆలోచనా పూర్వకంగా) నీ హత్య ఉత్త నాటకం మాత్రమేనని తెలిసింది నా కొక్కడికేనా!

నారా. ఇంతవరకూ నీ కొక్కడికే. తెల్లారి కాఫీలదగ్గర అందరికీ చెప్పేద్దామనుకుంటున్నాం.

నర : భలే! అయితే — చచ్చిపోయిన నువ్వు అకస్మాత్తుగా బ్రతికొచ్చి అందరినీ హడలగొడతావన్నమాట.

నారా: అసలు సంగతి తెలిస్తే మీరంతా ఎట్టుసు తీసకారని రాజారావన్నాడు గాని, పాపం నువ్వు మరుకేం కొప్పడటం లేదు. చాలా sportive గా తీసుకొంటు న్నావ్ !

నర : (గంభీరంగా) దానికి లక్ష కారణా లుండొచ్చు.

నారా: (కాస్త గాభరాగా) అంటే ?

నర : మొదటిది మన్మల్నందర్నీ వెధవల్ని చేసిన మీ అసా ధారణమైన తెలివి తేటలు ! నదిలో కొట్టుకుపోతున్న శవం——(టేబులుమీద రివాల్వరు అతనికళ్ళ బడు తుంది. అతని ముఖకవళిక మారిపోతుంది. ఒక్క క్షణం నిశ్శబ్దం ... తిరిగి నారాయణ ముఖంలోకి చూస్తూ—) అది వృత్తే డమ్మీ అనుకుంటాను !

నారా: (తేలుకుని నవ్వుతూ) అవును. హాడావుడిగా టీలాగూ చొక్కా తెచ్చి నాలుగు రెళ్ళు తగిలించి నదిలోకి తోసేశాం !

నర : బలే ! నేనూ రామానుజం అదినిజంగా నీ శవమే అను కున్నాం. (కాస్తఆగి తనలోతాను చిరునవ్వు నవ్వు కుంటూ—) నిజానికి రామానుజం ఇంకా ఆ నమ్మకం లోనే వున్నాడు. ఎందుకంటా – కోర్టులో బోనెక్కి నీ శవాన్నే చూశానని ప్రమాణం చెయ్యమన్నా చేస్తాడు...(తల ఆడిస్తూ తన ఆలోచనకు తనకే నవ్వు వస్తున్నట్టు) దానికితోడు రాజారావు తానే నిన్ను హత్యచేశానని అందరి యెదుటా యిచ్చిన

వాఙ్మూలం ! మా మటుకు మేం నమ్మేశాం...కోర్టులో జడ్జీకూడా నమ్మితీరేవాడను కుంటాను...ఏమంటావ్!

నారా: (భయపడ్డాడు మనిషి) అదంతా ఓ బుద్ధిలేనిపని అని ఇప్పుడర్థం అవుతోంది.

వర : (సిగరెట్ పీలుస్తూ) అహాఁ – అలా అనకు మరి. నిజంగా తెలివిగలపని ! చాలా తెలివితేటల్తో పన్నిన పన్నాగం ! Most perfect గా వుంది. (సిగరెట్ పారేసి రివాల్వరు తీసుకుంటాడు.) అరె – ఇదికూడా యిక్కడే వుందే ! దీంతో నేగదూ రాజారావు నిన్ను హత్యచేశాడని మేమంతా అనుకున్నది ?...ఇందులో తోటాలైనా నిజమైనవేనా?.. ఇది రాజారావు స్వంత రివాల్వరుకదూ ! (నారాయణ సోఫాలో నిటారుగా కూర్చుంటాడు.) అవును...కదూ ? ఏ జడ్జీ అయినా రాజారావు నిన్ను తన స్వంత రివాల్వరుతోనే shoot చేసి చంపాడని నమ్మితీర్తాడు కదూ ?...(రివాల్వరు వంక మేదో ఆలోచనగా చూస్తూ–) నిజంగా నీ కివ్వాళ ఏదైనా ప్రమాదం సంభవిస్తుందనుకో–(నారాయణ సోఫాలోంచి లేవబోతాడు–) వొద్దు–కూర్చో – (రివాల్వరు అతనివైపు తిప్పి నిర్లక్ష్యంగా అతన్నే గురి చేసి వుంచుతాడు. నారాయణ లేచే ప్రయత్నం విరమించుకుని సోఫాలోనే కూలబడతాడు.) నే చెప్పబోయే దాంట్లో నువ్వర్థంచేసుకోవాల్సింది చాలా వుంది !...ఈ తమాషా సంగతి మనమిత్రులందరికీ తెలీకముందే...ఈ రాత్రే...నీకేదైనా ప్రమాదం

సంభవిస్తుందనుకో .. అప్పుడు రాజారావు పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుంటుంది కదూ...

నారా: (నవ్వలేక తెచ్చిపెట్టుకున్న నవ్వు ' ') నేం మిమ్మల్ని హడలగొట్టి నందుకు నన్నుకూడా భలే భయపెడు తున్నావే !

నర : (చాలా మృదువుగా) అబ్బే ! నే చెప్పే దేమిటంటే... చిన్న తమాషా యెంత ఘోరమైన పరిస్థితులకైనా దారితీస్తుందీ అని ! . ఎందాకో యెందుకూ, ఇప్పుడు చూడు మరి—అన్నెం పున్నెం యెరగని రాజారావు, తాను కలలోనైనా చేయెరగని నేరానికి ..ఉరిశిక్ష అనుభవించాల్సి రావచ్చు...చూడు పాపం...

నారా: (లేచి మామూలుగా మాట్లాడటానికి విశ్వప్రయత్నం చేస్తూ) వాళ్ళందరికీ కూడా ఇప్పుడే చెప్పేస్తాను — మేం చేసిందంతా వుత్తనాటకం అని—

నర : వద్దు-అప్పుడే వద్దు-ఇంకా వ్యవహారం పూర్తికాందే !

[ఒకరి ముఖాల్లోకి ఒకరు చూసుకొంటారు.
ఇద్దరిమధ్యా రెండు గజాలు ఎడం . .]

నారా: ఇదుగో దయచేసి అది నామీద పెట్టకు - తీసేద్దూ నీకు పుణ్యముంటుంది. (నరహరి కళ్లల్లో మృత్యువును చూస్తాడు. ఓ అడుగు ముందుకువేస్తూ) వొద్దు-వొద్దు ఆగు నరహరీ - వొట్టు - దేవుడిమీద ప్రమాణంచేసి చెప్తాను - కమలకీ నాకూ యే విధమైన —

[రివాల్వరు పేలుతుంది. నారాయణ విరుచుకుని సోఫాలో పడిపోయి క్రిందికి దొర్లుతాడు. నరహరి అతనివంకే చూస్తూ చేతిగుడ్డతో రివాల్వరు శుభ్రంగా తుడిచి బల్లమీద పెట్టి వరండా తలుపు, Dr R తలుపు గడియలు వేసివున్నాయో లేవో చూసి, Dr R గడియవేసి, switch off చేస్తాడు. గది అంతా చిమ్మచీకటి. ఒక్క క్షణం తర్వాత అతను తెరచిన D R తలుపుల మధ్యనుంచి వెలుతురు చార ఒకటి ప్రసరిస్తుంది నరహరి ఆ ద్వారంలోంచి వెళ్ళిపోయి తలుపు వెయ్యగానే మళ్ళీ గదిఅంతా చిమ్మచీకటి.

వెంటనే రాజారావు తన గదితలుపులు తెరుచుకుని బాల్కనీమీదికి వస్తాడు.]

రాజా: నారాయణా – నారాయణా——

[అని మెట్లుదిగుతూండగా దూరాన్నుంచి ఉరుములు గర్జిస్తూ వినిపిస్తాయి ..]

[తెర]

—....—

మూడో అంకం

రంగం . అదే.

సమయం . రెండు నిముషాల అనంతరం.

[రాజారావు నారాయణ ప్రక్కనే మోకరిల్లి చూస్తూంటాడు. తుఫాను పూర్తిగా తగ్గిపోయింది. ప్రకృతి అంతా నిస్తబ్ధత వహించింది. వాళ్లో లైట్లన్నీ వేసివుంటాయి. క్రింద పడివున్న నారాయణ ప్రక్కనే రాజారావు మోకరిల్లి అతన్ని పరీక్షిస్తూంటాడు. మనిషి చచ్చిపోయాడని అర్థం అయింది. Dr R తలుపు బాగా తెరవరో. రాజారావు త్వరత్వరగా వెళ్ళి గడియ తీస్తాడు. రామానుజం, నరహరి లోనికి వస్తారు. నరహరి యింతకుముందున్న దుస్తుల్లోనేవుంటాడు. రామానుజం చేతికందినవి వేసుకువచ్చినట్లున్నాడు.]

రామా: ఏమిటది? ఏం జరిగింది? ఎక్కడిదా పాటు?

రాజా: (కంగారుగా) నారాయణ! (శవాన్ని చూపుతాడు.)

నర : నారాయణ శవం!

రామా: Good god!

[రామానుజం శవాన్ని సమీపిస్తాడు - రాజారావుతో పాటు.]

రామా: ఎలా వచ్చిం దిక్కడి కది - ఈ శవం?

రాజా: నా గదిలో నే వున్నాను. ఇంతలో రివాల్వరు పాటు వినిపించింది.

[ఈలోగానే నరహరి గబుక్కున పోయి D R తలుపు గడియ చప్పుడు కాకుండా వేసేవచ్చి వాళ్ళతోపాటే నిలబడి వుంటాడు.]

నర : ఇంకెవరైనా వున్నారా యింతకుముందిక్కడ ?

రాజా: ఉండేవుండాలి ఎవరో మరి.

రామా: అవును వుండేవుండాలి. లేకపోతే ఎలా వస్తారీయన తాళంవేసిన గదిలోంచి ఇవతలికి ?

నర : ఈ వీధితలుపు చూడండి రామానుజంగారూ ! అది తీసివుంటే ఆ వాకిలిగుండా వెళ్ళిపోయి వుంటాడన్న మాట !

రామా: (చూసి) లేదు. వేసేవుందీ గడియ – ఇటు పక్కనే!

నర : (Dr R సూచిస్తూ) ముందు మీరా గడియ వేసిరండి ఆడవాళ్ళుకూడా వస్తున్నట్లున్నారు ఇది చూశారంటే వాళ్ళ ప్రాణాలు పైనే పోతాయి.

[రామానుజం Dr R గడియవేసి వస్తాడు]

నర : అది ! (ఇంతలో D R తలుపు ఎవరో తట్టుతారు) ఎవరో చూడండి——

రామా: వేసేవుంది యిదికూడానూ యివతల పక్కనే !

[తలుపు తెరుస్తాడు, వెంకన్న వస్తాడు.]

వెంక : ఏంబాబూ – ఏమున్నా ప్రమాదం – పిస్తోలు పేలినట్లు ఇనిపించింది ?

రామా: (వెనుదిరిగి చూస్తూ టేబులుమీద పిస్టలుచూసి) అదుగో పిస్టలు !

[అని భయంతో వణుకుతున్న చేత్తో చూపు
తాడు కాని దాన్ని ముట్టుకోడు ..]

నర : దాన్ని నే జాగ్రత్త చేస్తాలేండి.

[అని తీసి జేబులో పెడతాడు]

రామా: (మధ్యమధ్య కాస్త బెదురుగా రాజావంక చూస్తూ నరహరితో పుష్టైశపూర్వకంగా) ఇప్పుడేదో ఒకటి చెయ్యాలండీ మనం.

రాజా: ఏదో చెయ్యండి మరి చెప్పను. ఈ ఘోరం చేసిం దెవరో చూడండి.

రామా: ఎవరోనా? ..నువ్వేగా!

రాజా: Why - you scoundrel! నీకు మతేమన్నా పోయిందా!

రామా: (కాస్త ధైర్యం పుంజుకుంటూ) కళ్ళు విప్పండి మీ విత్తులిక రాజారావుగారూ! ఒప్పుకొన్నారు కూడానూ ఇందాక మీ యంతట మీరే!

రాజా: ఒప్పుకునా – (పరిస్థితి అర్థం చేసుకొని స్ఫురించి) హరి దేవుడా! అంతా పుట్టి తమాషా అయ్యిందిగాబూ!

రామా: తమాషా? హన్నన్నా! – తమాషాకే వేస్తారే కోర్టులో శిక్షలుగారూ!

[ఇంతలో నరహరి గారా సూట్కేసు తీసుకొస్తూ పరిశీలిస్తున్నారు ఇద్దరూ రాజా అటువంక ఏకాగ్రంగా దృష్టిని ఎంచి రేకెత్తించి చూస్తూ ఉంటారు.]

నర: ఇదుగో కాస్త సాయం చెయ్యండి రామానుజంగారూ!

రామా. (అదిరిపడి) ఏమిటి – ఏం చెయ్యాలని?

నర: ఆ గదిలోకి తీసుకు వెళ్దాం.

రామా: ఎందుకూ? .. ఏం చిరకాదేమో పోలీసులొచ్చే దాకా ఇక్కడుంచి కదిలించడం...

నర : వాళ్లెప్పుడొస్తారో మీరు కద్దురూ.

రామా: (వెనక్కి తగ్గుతూ) అఁహాఁ - అదికాదండీ—

నర : (అతని భయం గమనించి) ఓ - అయితే సరే—

[వెంకన్న రాజావంక చూస్తాడు నే సాయంపట్టనా అన్నట్లు రాజారావు పిచారంగా తెలూపుతాడు.]

వెంక : (నరహరితో) నే పడతా బాబూ సాయం.

[ఇద్దరూ కలిసి నారాయణ్ని Dr R లోపలికి తీసుకెళ్తారు. రాజా దృష్టి శవంమీదనే వుంటుంది. D R తెలుపు తోసుకుని మోహన్ వస్తాడు]

మోహ: రాజా ! ఓ - నువ్వు బాగానే వున్నావు కదా ! Thank god ఏమిటి రివాల్వరేదో పేలినట్టయింది.

[సుకుమర్ కూడా వస్తాడు.]

సుకు : నే చెప్తూనే వున్నానయ్యా బాబూ ఇవ్వాళేదో జరుగుతుందని ! ఏమండీ - ఏం జరిగింది - మళ్లీ పిస్టలు పేలినట్లుంది ?

రామా: ఆఁ చూడండి మోహన్ రావుగారూ ! మీ సాయం కూడా కావాలి. పోలీసులిక్కడికి వచ్చేదాకా కాస్త దిట్టమైన స్థలంలో వుంచాలి రాజారావుగార్ని.

[నరహరి వెంకన్న Dr R లోంచి వస్తారు.]

సుకు : (రాజానిచూసి భయంతో ఒక్క కేకపెట్టి) ఓహ్ - ఈయన్నెవరు వొదిలించారు lock up లోంచి ?

మోహ: ఆపవయ్యా బాబూ నీగోల.

రామా: గోలకాదు - తేలాల్సిన పాయింటే అదికూడా... ముందు పోలీసుల్ని తెప్పించాలి మనం. మీరు లాంచీలో బయల్దేరండి.

[ఇదివిని వెంకన్న మెల్లిగా D R గదిలోకి జారుకుంటాడు.]

మోహ: ఐతే మీరుమాత్రం మానుకోరన్నమాట లేనిపోని పెత్తనాలు నెత్తినేసుకోవటం ?

రామా: ఏమిటండీ లేనిపోనిది ? సింబెకదాన్ని చూస్తున్నాన్నే నిక్కడ Law and order ! చేపట్టాల్సిన కనీస ధర్మం కదండీ అది, ప్రతి మానవుడూనూ !

మోహ: సరే చెయ్యండి. నేనుమాత్రం పోను.

రామా. పోనీ మీరైనాసరే సుకుమార్జీ !

సుకు: నావల్ల కాదుబాబూ - ఆ లాంచీ నేనొక్కణ్ణే నడపలేనండీ.

రామా: నేనుకూడా వస్తాను పద మీతో. సిద్ధం చెయ్యండి మీరు వెళ్ళి లాంచీని.

మోహ: రాజారావు అనుమతి లేనిదే అతని లాంచీ ముట్టుకోవడాని కెవరికీ అధికారం లేదు.

రాజా: (సోఫాలో కూలబడుతూ) వెళ్ళరానీ మోహన్. ఆ పోలీసులెంత తొందరగా వస్తే అంత మంచిది మనందరికీనూ.

[మోహన్ shrug చేస్తాడు సుకుమార్ వరండాలోంచి వెళ్తాడు లోపలికొస్తున్న వెలినికి దారిఇచ్చి D R గదిలోంచి కమల వస్తుంది. ముఖం చాలా వివర్ణంగా ఆందోళనగా కనిపిస్తుంది ...]

నర : (ఎదురుగా పోయి) నువ్వెందుకు కమలా వచ్చావ్ ! పోయి పడుకో. ఇక్కడ పరిస్థితులేం బాగులేదు.

కమల. మరేం ఫరవాలేదు. (అగ్గిన్ని తప్పించుకుని సోఫాలో కూర్చుంటుంది.)

రామా: నిజమే — (నళినివైపు తిరిగి) కాస్త అవతలవుంటే మంచిది ఆడవాళ్ళంతా.

నళిని : రాజా—

రాజా: వద్దు నళినీ – నువ్విక్కడ వుండకూడదు, వెళ్ళిపో. నా మాట విను.

నళిని : ఇంకా వాళ్ళకి చెప్పలేదా ?

రాజా: నేను ..అదికాదు నళినీ – నేను –

నళిని : అదికాదూ లేదు, గిదికాదూ లేదు. నువ్వు చెప్పకపోతే నే చెప్తున్నాను. ఇంతవరకూ చేసిన తమాషా చాలు.

నర : తమాషా యేమిటి ?

నళిని : అవును. ఏదో జరిగిందని మీరా రనుకుంటున్నదంతా వుత్త తమాషా మాత్రమే !

కమల: ఏమిటీ ? వుత్త తమాషాయా ! అంటే నారాయణ బ్రతికే వున్నాడా ? ఏమండీ—

నళిని : అవును. వచ్చిన దగ్గర్నుంచీ ఎంతసేపూ హత్యాలూ, హంతకులూ, డిటెక్టివ్ నావెలూ – వీటిని గురించేగా మనం మాట్లాడుకోవడం ! అందుకని నారాయణా, రాజా కలిసి ఓ చిన్ననాటకం ఆడదా మనుకున్నారు.

అదంతా వృత్తి తమాషాయేనండీ - రాజావచ్చి మీ దగ్గర నారాయణ్ణి తనే హత్య చేశానన్నదీ అదీ-

రామా: నాన్సెన్స్! కళ్లారా చూశింది నేనూ ఆ శవాన్ని. చూశారు నరహరిగారు కూడానూ. (నరహరిని) కదండీ!

నళిని: అది శవం కాదు-దిష్టిబొమ్మ! చొక్కా లాగూ తొడిగిన దిళ్ళబొమ్మ!

రామా: దిష్టిబొమ్మా! ఏమిటి మీరనేది?

నళిని: (చాలా నిస్సహాయంగా) ఒప్పుకోండి బాబూ-నా మాట నమ్మండి ఇంతసేపూ నారాయణ ఎక్కడో దాక్కుని వున్నాడు బ్రతికుండే!

రాజా: వద్దు నళినీ. నువ్వనవసరంగా శ్రమపడకు ..పరిస్థితులు చాలా విషమించాయి ..నారాయణ చచ్చిపోయాడు.

నళిని: అబ్బ! - ఇక చాలు. ఆపు రాజా నీ నాటకం.

రాజా: నాటకమే అయితే యెంతయినా బాగుండేది నళినీ! నిజంగా నారాయణ్ణి యెవరో shoot చేసి చంపేశారు.

నర : అవును. గుండెల్లో నాటిన రివాల్వరు దెబ్బకి శాశ్వత నిద్ర పోతున్నాడా గదిలో ఇప్పుడు.

[నళిని, మోహన్ react అవుతారు. నళిని దుఃఖం పట్టలేక మొహం చేతుల్లో కప్పుకుని వెక్కి వెక్కి ఏడుస్తూంటుంది. నరహరి ఆమెదగ్గరకు పోయి సముదాయించబోతాడు]

నళిని: (ఒక్కక్షణం నిశ్చేష్టురాలై) ఎలా జరిగిందది?

రాజా: తెలీదు.

నళిని: ఎవరు చంపారసలు?

రాజా: అదీ తెలీదు .... అయినా నీ కెందుకు, నువ్వూరుకో రాదూ!

నళిని: వూరుకుంటే అసలు హంతకు డెవరో తెలుసుకోవడం యెలా?

రాజా: పోలీసు లొచ్చినతర్వాత కావలసినంత తెలుసుకో వచ్చు.

నళిని: అప్పటికి పరిస్థితులు విషమిస్తాయ్. ఆ హత్యచేసిం దెవరో ఇప్పుడే కనిపెట్టాలి — పోలీసులు రాకముందే!

రామా. అర్థం కావడంలేదు మీ ఉద్దేశం నాకు నళినీదేవి గారూ! ..ఇక్కడే వున్నాం మనమందరం ఆ వరండా అవతల రివాల్వరు పేలినప్పుడు. వెంటనే లోపల కొచ్చిన రాజారావు తనే నారాయణ్ణి హత్యచేసినట్లు అందరి యెదుటా ఒప్పుకున్నాడు! అంతే! ఎక్కడుం టుంది ఇంతకంటే మంచి సాక్ష్యం ఎవర్నైనాగానీ ఉరి కంబం ఎక్కించడానికి?

కమల. (దుఃఖావేశంతోనే) ఓహ్—

నర (దగ్గరకెళ్తూ) కమలా!

[సుకుమార్ గబగబా వస్తాడు కంగారుగా]

రామా: ఏమండీ — రెడీయేనా లాంచీ?

సుకు: లేదు.

[అప్పటిదాకా కలవరంతో చూస్తున్న నళిని ఇటు తిరుగుతుంది.]

రామా: ఎందుకని?

సుకు: ఇంజను తాళంచేతుల్లేవు.

రామా: ఏమైనయ్ ?

సుకు: ఏమో - ఎవళ్ళో దాచేసేవుంటారు.

[రామానుజం రాజావంక చూస్తాడు సందేహంతో. రాజాకు అసహ్యమేసి మొహం ప్రక్కకు తిప్పుకుంటాడు]

రామా: (ఇటు తిరిగి) కలిగిస్తున్నారెవరో గాక్కడ న్యాయానికి అవరోధం. రిపోర్టుచేస్తాను పోలీసుల కివిషయం తప్పకుండా !

నళిని: నేచెప్పేది వినిపించుకోండి కాస్త. రాజా నిర్దోషి! అతను కాదీ హత్యచేసింది. కాని మనం అతనే దోషిఅనే అభిప్రాయంతో వున్నామా అతనికి శిక్షపడే మార్గం వుండదు. కనక మనంలో మనం -

రామా. నూరుపురాణే చేసి, అసత్యం ప్రమాణం చేసి, న్యాయానికి అవరోధం కల్పించి, అన్యాయానికి తోడ్పడమనా మీరు సూచించేది ?

నళిని: అన్యాయం జరక్కుండా వుండాలనే నా ప్రయత్నం... అన్నం పున్నెం ఎఱగని అమాయకుడు నిష్కారణంగా ఉరి తియ్యబడుతూంటే చూస్తూ వూరుకుంటారా ?

రామా: అన్నంపున్నెం ఎఱగని అమాయకుడు !

రాజా: మీకిది వెటకారంగా కనిపిస్తోంది కదూ ! . అవును - అందులో ఆశ్చర్యమేం లేదులెండి. అందుకు మిమ్మల్ననాల్సిన పనేమీలేదు కాని ... (అందరివంకా చూస్తూ) నేను నిజం చెప్తున్నాను - ఆ రాత్రి హత్య చేసింది నేను మాత్రం కాదు. మీలో బహుశా ఎవరో ఒక్కరికైనా తెలుసు నేను నిర్దోషినన్న విషయం !

[రాజా ఓ అడుగు ముందుకేస్తాడు.]

నళిని : రాజా ! (Checks)

[రాజా ఆగుతాడు. కాస్సేపు సంపూర్ణ నిశ్శబ్దం.
అందరూ నుంచున్న స్థానాలనుండి మారతారు.]

మోహ: చూడండి రామానుజంగారూ ! నదిలో కొట్టుకుపోయిన నారాయణ శవం ఇక్కడికెలా వచ్చిందంటారు ?

సుకు : ఏమిటి – నారాయణశవం ఇక్కడ వుందా ? ఓహో–

రామా: (రాజాతో) ఏం–? వెళ్ళమన్నానుగా వెంకన్నని వెదికి రావటానికి! మోసుకొచ్చావేమో ఏ దుబ్బుల్లో నన్నా చిక్కుకునివుంటే చూసి.

వెంక : నేనేం తీసుకురాలేదు బాబూ.

రామా: ఐతే మోసుకొచ్చింది రాజారావుగారే అయివుండాలి.

రాజా: నేనా ? – నేనా ? ..నేనెందుకు తెస్తాను you rotten– (బ్రహ్మాండంగా వచ్చిన కోపాన్ని అసహ్యాన్ని దిగమింగుకొని) పోనీ నరహరీ ! నువ్వు శవాన్ని ముట్టుకునికూడా చూశావు కదా – అది నదిలోపడి తడిసినట్టేమన్నా అనిపించిందా ?

నర : (ఉలిక్కిపడి త్వరగానే సర్దుకుని) ఆఁ – అహఁ– లేదు తడిసినట్టేం లేదుమరి.

సుకు : అయితే అదొకటి ఆలోచించాల్సిన పాయింటేనే !

మోహ: అవును మరి. దీనికేం చెప్తారు రామానుజంగారు ?

సుకు: మరి యిందాక వినిపించిన పాటెక్కడిది? అదెవరు పేల్చారు?

రామా: ఇంకెవరు—రాజారావుగారే నన్నమాట!

రాజా: ఎందుకు పేల్చానోకూడా దయచేసి శలవిస్తారా శాస్త్రీ!

రామా: ఎందుకేమిటి? చేసిన హత్య ఉత్త తమాషా అని మమ్మల్ని నమ్మించడానికి అసలు శవాన్ని దాచిపెట్టి, నదిలో పారేసివుంటూ రేదిష్టిబొమ్మనో. కాని ఎంతజాగ్రత్తగా వున్నా ఆ వాళ్లు తెలియని ఆవేశంలో గొప్పకు పోయి అసలు సంగతి ఒప్పేసుకున్నారు. పశ్చాత్తాప పడ్డారు కామోసు వాళ్లు తెలిసిన వెంటనే యెందుకొప్పుకున్నానా అని. ఆలోచించారు—దాచిపెట్టిన నారాయణ శవాన్ని తెచ్చిపడేసి, గాలిలోకి పేల్చారు రివాల్వరు. అందరూ రాగానే బుడిబుసి దుఃఖాభినయిస్తూ— 'నే చేసింది తమాషా—చంపిపోయీ రెవరో నిజంగానే' నని మొదలుపెట్టారు.

మోహ: అదేమీ కాదు—

రామా: ఏదేమీకాదు? మేం వచ్చేసరికీ గదిలో వున్నదల్లా సజీవంగా రాజారావుగారూ, నిర్జీవంగా నారాయణా! వుందికదూ మీ కందరికీ జ్ఞాపకం ఆయన గదిలోకి వెళ్లేప్పుడు తనతోకూడా రివాల్వరు తీసుకుపోవడం? ఆ మేజామీదవుంది అదే రివాల్వరు మేం వచ్చేసరికి.

నర : తలుపులన్నీ లోపలే గడియలువేసివున్నాయ్ కూడాను.

రామా: అవును. అక్కడే వేసిం దీయన పప్పులో కాలు. ఏ ఒక్కతలుపు తీసివుంచినా హంతకు డెటో పారిపోయా డనుకునేవాళ్ళం మనం.

నళిని : ఏం రాజా ?

రాజా: అవును. నే వచ్చేసరికి తలుపులన్నీ వేసేవున్నట్లున్నయ్. అస లప్పటిదాకా నేనూ నారాయణా ఇక్కడే వున్నాం ఆ తమాషాసంగతే మాట్లాడుకుంటూ. అప్పుడే రివాల్వరు మేజామీద వుంచాను. నేను నా గదిలోకి వెళ్ళి ఏ ప నిమిషాలైందో లేదో పాటు వినిపించింది. వెంటనే వచ్చి చూశాను.

రామా: (వెంటనే) లేరుగదూ అప్పుడు మరెవరూ ఇక్కడ.

రాజా: లేరు.

నర : పోనీ యెవరైనా పారిపోయిన చిహ్నాలు ?

రాజా: అవ్వీ నాకగుపించ లేదు.

రామా. (వెటకారంగా) ఉన్నాయా పోనీ ఈ గదిలో బిల మార్గాలు —మాట తెలుపులూ ?

సుకు : ఓహ్ ! నే చెప్పేలా యుందాక వాటికోసం చూడం డయ్యా బాబూ అని !

రాజా: (రామానుజంతో) మా నాన్నగారీ యిల్లు కట్టించేసరికి నీ ప్రస్తకాలేం చదవలే దాయన.

రామా: (దెబ్బతిని ఎగిరిపడతాడు) మరెలా వెళ్ళిపోయా డంటాను హంతకుడు ?

[చాలా బాధాకరమైన నిశ్శబ్దం.
అంతా రాజారావుకు మాన్యగారుగారు]

రాజా: (hopelessly) ఒక నిండు ప్రాణాన్ని నిలువునా తీసి, ఆ నేరం మరో మనిషిమెత్తిన రుద్దేయగల్గిన హంతకుడికి దారే దొరక్కపోతుండా ఇక్కన్నుంచి పారిపోవడానికి !

రామా: క్షమించండి — అంగీకరించదు ఏ కోర్టూకూడా ఆ సమాధానాన్ని.

నళిని : హంతకుడు ఎక్కడికీ పారిపోలేదు. ఆ ఘాతకుడిక్కడే ఇప్పుడీ గదిలో వున్న వాళ్ళల్లోనే వున్నాడు ..తన మార్గం నిష్కంటకం చేసుకోవాలని నారాయణ ప్రాణాలు తీశాడు ... నారాయణ ఎవరికి అంత ప్రతిబంధకంగా వున్నాడు ? అతని చావుమూలాన ఎవరికి యేమిటి లాభం ? అతన్నెందుకు చంపాల్సి వచ్చింది ? అదేమిటో తెలిస్తే హంతకుడెవరో యిట్టే కనుక్కోవచ్చు.

రామా: సరిగ్గా అదే నా ఆలోచనకూడా. నే నెప్పుడో కనిపెట్టాను. నారాయణ్ణి తన మార్గంలోంచి తొలగించాల్సిన అవసరం రాజారావుగారి కెంతైనా వుంది !

నళిని :
రాజా: } (తిరస్కార పూర్వకంగా) ఏమిటో అది !

రామా: కాదనలేదు – నే నీ సందర్భంలో చూపే సాక్ష్యాన్ని ప్రపంచంలోని ఏ న్యాయస్థానమూ కూడా !

రాజా: సరేలేవయ్యా—ఎందుకు చేశానంటూ వింతకూ నే నా హాత్య ?

రామా: (అతని కేసే వస్తూ) సాగిస్తున్నావ్ కనక నువ్వతని భార్యతో ప్రేమకలాపం—

రాజా: (violently reacts) నోర్ముయ్—

[పిడికిలి బిగించి రామానుజంమీదికి దూక నుంకిస్తాడు. రామానుజం వెనక్కి తగ్గిపోయి మేజావెనక నిలబడతాడు. సుకుమార్ ఒక మూలకుపోయి నక్కుతాడు.]

నళిని: (రాజా చెయ్యిపట్టుకుని) రాజా ! (అని ఆపుతుంది)

రాజా: పిచ్చిపిచ్చి వాగుడు వాగబోక.

రామా: (అక్కర్లేనిచే) అదినిజం. ఎంతమాత్రం అబద్ధం లే దందులో. (జేబులోంచి కవరూ, అతికించిన ఉత్తరం తీసి చూపుతూ) ఇదుగో సాక్ష్యం !

రాజా: ఏమిటది ?

రామా: ఉత్తరం !...సరళాదేవి మీకురాసిన ఉత్తరం !

రాజా: (మళ్లీ కోపంవచ్చి) నువ్వెవడవని నా ఉత్తరాలు—

రామా: ఏం తప్పా ? ఎందుకౌతుందీ తప్పు ? ఒప్పుకుంటూ రేవళ్లైనా నే చేసింది రైటేనని ! వినండి –

నళిని: (అనుమానంతో రాజావంక చూస్తోం దింతవరకూ) వద్దు చదవక్కర్లేదు.

రాజా: చదవనీ నళినీ – మరేం ఫరవాలేదు.

రామా: (చదువుతాడు) "ప్రియా! ఎప్పుడు రెక్కలుకట్టుకు వచ్చి మీ దగ్గర వాలుదామా అని ఎంత ఉత్సాహ తలూగుతున్నా—"

నళిని: ఓహ్ — (మొహం అటు త్రిప్పుకుంటుంది)

రాజా: ఏదీ నన్ను చూడనివ్వండి ..మీకే చెప్పేది — ఇలా ఇవ్వండి.

రామా: (ఇవ్వక చదువుతాడు) "ఎంత ఉత్సాహ తలూగుతున్నా ఓ రోజు ఆలస్యం అయితే రావల్సి వచ్చింది... ఆలస్యానికి అపార్థం చేసుకోవద్దు. మీరు కూడా నన్ను మానిస్తే యెలా? మీరే నా ప్రాణం. మీరే నా సర్వస్వం. మన ఆనందానికీ మన సౌఖ్యానికీ ఒకే ఒక మార్గంవుంది! ." (రాజారావు నంకోచిస్తే) అదే నారాయణ్ణి హాతిమూర్ఛపం! కదూ రాజారావు గారూ!

రాజా: అది నా ఉత్తరం కాదు.

రామా: ఓ—! మారుస్తున్నారా స్టేటు! . ఇదుగో కవరు. దీని మీద అడ్రసు రాసిన దస్తూరీ ఈ వుత్తరంరాసిన దస్తూరీ ఒకటే! అడ్రసు మీది!

రాజా: కావచ్చు. సరళాదేవి దగ్గరనుండి నాకీపూట ఉత్తర మొకటి వచ్చినమాట నిజమేగాని ఇదిమాత్రం కాదు.

నర: (దగ్గరకొస్తూ) ఐతే యేదో పొరపాటు జరిగి వుంటుం దిక్కడ. నీకొచ్చిన వుత్తరం చూపించు రాజారావ్—

రాజా: ఆఁ – (జేబులు తడుముకుంటూ) ఆఁ ... అది... అదీ లేదే...చించేసి వుంటాను – పెద్ద అవసరమైంది కూడా కాదు.

రామూ: పోనీ, ఏంచేశా రా ముక్కలు ?

రాజా: ఏంచేస్తాను – ఏ చిత్తుకాగితాల బుట్టలోనో పారేసి వుంటాను.

రామూ: (విజయవంతంగా) That's it! దొరికినయ్ ఇవ్వే నా కక్కడే !

[నరహరి సవిచారంగా తలఅడ్డంగావూపి అటువెళ్తాడు]

రాజా: (desperate) నేను ప్రమాణంచేసి చెప్తున్నాను – ఆ వుత్తరం నాకు వ్రాసిందికాదు. నన్ను నమ్మండి – (నమ్మని ముఖాలవంక చూస్తాడు. నళిని ఇంకా అటు తిరిగే వుంటుంది.) హుఁ – 'తోడేలు – తోడేలు' అని అరిచిన గొల్లపిల్లవాడంటే ఇప్పుడు జాలేస్తోంది నాకు.

నళిని : (అకస్మాత్తుగా వెనక్కితిరిగి రాజాతో) ఈ పూట ఎవరెవరి కొచ్చినయ్ రాజా వుత్తరాలు ?

రాజా: ఏమో నాకు జ్ఞాపకంలేదు. అవన్నీ కమల తీసుకెళ్ళింది లోపలికి.

నళిని : కమలా ?...ఓ – నరహరిగారి భార్యా !...అవును – ఆవిడ తీసికెళ్ళడం నే చూశాను. (కమల సోఫాలో ఓ చివరకూర్చొని వుంటుంది. ముఖంలో ఏదో ఆందోళన, భయం ఎక్కువ అవుతున్నట్లు కనిపిస్తుంది. నళిని ఆమెకేసి వెళ్తూ–) ఏమండీ కమలాదేవిగారూ !

కమల: (జవాబివ్వక ఉద్వేగంతో) నన్నుగ లిక్కణ్ణుంచి తీసు కెళ్ళండి - నన్నిక్కణ్ణుంచి తీసుకెళ్ళండి.

[లేచి దారికోసం grope చేసుకుంటూ D R లోంచి వెళ్ళిపోతుంది. అంతా లేచి నుంచుంటారు]

నర : (నెమ్మదిగా) ఏమిటీ ప్రశ్నలవల్ల ప్రయోజనం? (నళిని మాట్లాడదు) సరే - ఇక మనమందరంకూడా-

మోహ: నువ్వింకా అడగాల్సిందేమన్నా వుందా నళినీ?

నళిని : (నిరాశ) లేదు - ఇంకేం లేదు.

సుకు : బతికించావు బాబూ! (D R వైపువెళ్తూ) ఈ లంక లోంచి ఎంత తొందరగా బయటపడితే అంత మంచి దని నా అంతర్వాణి హెచ్చరిస్తూనే వుంది. (వెనక్కి వచ్చి) రారా మోహనా!

[మోహన్‌ను లాక్కుపోబోతాడు. అతను విదిలించు కుంటాడు.]

మోహ: సరే అయితే వస్తాను రాజారావ్...నీకేం కావల్సి వచ్చినాసరే నన్ను పిలు.

[వరండాలోకి వెళ్తాడు సుకుమార్ D R లోకి వెళ్తాడు]

రామా: (వరండాకేసి వెళ్తూ) వస్తారా మోహన్‌గారూ నరహరి గారూ?

[రాజా వచ్చి యెక్కడ మొహమాటపడతాడోనని అతన్ని ఓ కంట కని పెడుతూ వాకిలికేసి వెనక్కి నడుస్తాడు. నరహరి చాలా విచారంగా జాలితో తల ఆడించి రామానుజంతో వరండాలోకి వెళ్తాడు ...]

వెంక : (రాజాతో) ఇది నాకేం బాగులేదు బాబూ! (నళినిని చూచి) ఓ-నళినమ్మగారింకా వున్నారు—

నళిని : నే కాస్సేపుంటాలే వెంకన్నా.

రాజా: వెళ్లిపో నళినీ నువ్వుకూడా—నామాట విను.

నళిని : అదికాదు రాజా—

రాజా: ఏదీకాదు – కాస్సేపు నే చేసిన పాపాలు లెక్కపెట్టుకుంటూ ఒంటరిగా కూర్చుంటాను. నన్నిలా వదిలెయ్.

[నళిని ఆందోళనాపూరితమైన దృక్కుల్తో అతనివంక ఓ క్షణంచూసి వరండాలోకి వెళ్తుంది. రాజా మేజాముందు తలమీద చేతులుపెట్టుకు కూర్చుంటాడు.]

వెంక : (రహస్యంలా) బాబూ!

రాజా: (విసుగుతో తలయెత్తి) ఏం వెంకన్నా?

వెంక : మనం మాట్లాడుకున్న సంగతి నే నెవళ్ళకీ చెప్పలేదు బాబూ. (రాజా అర్థంకాక చూస్తాడు.) అదే బాబూ—ప్రమాదం సంగతి!

రాజా: ఓ – అవును. నే నసలు మర్చేపోయా నావిషయం. ఎన్నో యేళ్ళక్రిందటి సంగతిలా వుంది. రివాల్వరులో తోటాలు పెడుతున్నాను కదూ అప్పుడు? పెడుతూ అన్నాను—'వెంకన్నా, నా అతిథుల్లో ఎవరన్నా కనక అదృశ్యులైపోతే—'

వెంక : (భయంతో అటూ యిటూ చూస్తూ) ఇష్ష్—

రాజా: మరేం ఫరవాలేదు వెంకన్నా, వినసీ వాళ్ళని. పరమపద సోపానాల్లో మరో మెట్టు ఇది!

వెంక : చాలా యిచిత్రంగా వుంది బాబూ మీ స్నేహితుల సంగతి. అంతా కూడా ఇమ్మల్ని యెప్పుడు ఉరి

దీస్తారా, యెన్నాని ... స్తారా ... ఇచెక్కడి
స్నేయిచేసారా గారూ!

రాజా: అసలు హాంతకు ... బయట ... , నే ప్రతి
తియ్యాపెటం నిజంగానే మూర్ఖ ...

వెంక: వూరుకోండి బాబూ, మీ కంఠం ... వుంది.

రాజా. తమాషాక అంటం మా ... (లేస్తూ)
చెప్పు నాకన్నా — ... నా ... ఉంటా
నంటావా? (వెంకన్న ...
...) ఏమి? ... నా ... అప్పు!
... ! ... నువ్వు ... రాత్రం
ఎందు కేసు కోరావు!

వెంక (... ... ... జేబు
...) ... బాబూ ... తాళం
చేసాలు!

రాజా: ...

వెం. ... ... నా ... ను
... బాబూ!

రాజా: ... thanks ... ... కోసం
... ... చ
డిమూ ... ... !

[...]

వెంక: (... ... ...) ... బాబూ!

రాజా: ... ... ?

వెంక : అలాగే బాబూ.

రాజా: ఫ్లాస్కు నిండా తీసుకురా – ఇంకో ళ్ళకు కూడా కావాల్సి వస్తుంది.

[వెంకన్న D R లోకి వెళ్ళిపోతాడు. రాజా తండ్రి ఫోటో దగ్గరకు వెళ్ళి చూస్తూ నిలబడతాడు 'అవును నాన్నా – ఇక్కడ యేం జరిగినా జరగొచ్చు' నన్నట్టు తలూపుతాడు.

నళిని శబ్దం కాకుండా తలుపు తెరుచుకొని వాకిట్లోనే నిలబడుతుంది రాజా వంక చూస్తూ. రాజా నా గదిలోకి ఎవరో వచ్చినట్లు గ్రహిస్తాడు]

రాజా: (ఇలా తిరగకుండానే) రా. రావచ్చు. అసలు నీ కోసమే యెదురు చూస్తున్నాను [illegible] ను. (గిరుక్కున ఇలా తిరిగి చూసి) ఓ—నువ్వా!

నళిని: (సమీపిస్తూ) ఏం–ఇంకెవరికోసమైనా చూస్తున్నావా?

రాజా: హం. ఒకడు హత్యాగాన్ని మళ్ళీ ఓసారి తొక్కుండే వ్రాకోడు రాసు కదూ – అందుకని చూస్తున్నాను. కాని – అప్పుడే [illegible] రాడేమోలే.

నళిని: ఏమి [illegible] తెలుసా? ఎవరు?

రాజా. నాకు తెలుసా? హుం ..నాకే కనక తెలిస్తేనా–!

నళిని: మరి తెలుసుకొని తరాల రాజా!

[వెంకన్న tray లో టీ తెస్తాడు, నాలుగు కప్పులూ [illegible]]

వెంక : టీ తెచ్చాను బాబూ.

రాజా: అలా వుంచు. (బల్లపైన వుంచుతాడు వెంకన్న) చాలు నువ్వెళ్ళి పడుకోవచ్చు.

వెంక : బాబూ మరి సద్దటం సంగతి?

రాజా: నిజ్జమా!

వెంక: అదేబాబూ - గుడ్డలూ అవీ—

రాజా: ఓ - రేపొద్దున చూసుకోవచ్చులే అవి.

వెంక: కాదుబాబూ—

రాజా: (కొత్త విషయంగా) ఏమయింది వెంకన్నా - ఏదో కొత్త ఫురానా ఖైదీ కరిపించానికి నాలుగు—

నళిని: (ఉలిక్కిపడి) ఓహ్—

వెంక: (విచారంతో) సరే బాబూ—

[వెళ్తాడు. నళిని ఎగసొస్తున్న దుఃఖం ఆపుకో వాలనుకుంటుంది, కాని ఆపుకోలేక పోతుంది]

రాజా: (ఆమె దగ్గరగావచ్చి) నళీ—

[ఆమె భుజాలమీద చేతులు వేస్తాడు ఆమె కన్నీళ్ల నిండిన యింకా తిరిగి అతని కళ్లల్లోకి దీనంగా చూస్తుంటుంది.]

రాజా: నువ్వేం కలవరపడకు నళినీ! అంతా సవ్యంగానే జరుగుతుంది. ఇంకేం ఫరవాలేదు హంతకుడు త్వరలో సరిగా పట్టుబడతాడు - రామానుజంగారి నవలల్లోలాగా! (grim గా నవ్వుతాడు. నళిని భుజం తట్టుతూ, నెమ్మదిగా ఆమెను విశ్రమించుకుంటూ) పో-ఇక పడుకో పోయి.

నళిని: (మళ్లీ దుఃఖం పెల్లుబికిరాగా) ఓహ్-రాజా-ఓహ్—

రాజా: నళినీ!...ఛ్ఛాదొక్క-మరి. ఇంతసేపూ ధైర్యం చూపించి ఇదేమిటి పిచ్చి పిల్లలా? (తీసుకు వెళ్ళి సోఫాలో కూర్చో బెడతాడు. వరండాలోంచి మోహన్ వస్తాడు. చాల విచారంగా ఆమూర్తాలో వుంటాడు.) ఏం మోహన్!

మోహ: పోస్తున్నా ఓ పక్కవాణ్ణి తెలియాడైనా సరే పట్నం సంపేస్తావంటున్నావు రామానుజం.

రాజా. ఉపకారం పంపింగనీ. నాకిప్పుడు ఆ తలుపుల్ని చూడాలనే వుంది సాధ్యమైనంత త్వరగా చే.

మోహ. సీతాని మళ్ళీపోయిందా?

రాజా. నేను నారాయణ్ణి చంపలేదు.

మోహ. (మాట్లాడక)

రాజా: నేనా పని చేయ్యలేను మోహన్!

మోహ నువ్వు కాకపోతే నరహరిగాని, రామానుజంగాని అయి వుండాలి. చేతకాని వ్యధ సుకుమార్! నేకాదని నాకు తెలుసుకదా! ఇదీగాక అసలు సమయానికి తలుపులన్నీ లోపలే వేసి వున్నాయంటున్నారాయె!

నళిని: అప్పుడూ-యింటాకటేడా అదే మాటన్నాడు నరహరి- దానికి దాఖలా ఏమిటి? ఎవరు చూశారు?

రాజా: అప్పుడు రాగానే నరహరే మాటన్నాడు, రామానుజం చూశాడు.

నళిని. ఏమిటి-అప్పుడూ నరహరేనా ఆ మాటన్నది? ఐతే తలుపులన్నీ లోపల గడియలు వేసి వున్నాయని అతనికి తెలిసే వుండాలి. లేకపోతే ఆ విషయం గురించి అంతగా యెందుకు పట్టుబడతాడు?

మోహ: నా కర్థం కావడం లేదు___

నళిని: అర్థం కాకపోవడాని కేముంది? ఆ తలుపులు వేసి పోయిందికూడా నరహరే నన్నమాట! ఏ తలుపులు

వేసివున్నారో. ఏవి వేసి లేవో ఆతనికి తెలుసు. రామానుజమూ నేనూ లోపలికి రాగానే రాజా, రామానుజమూ కలసి వస్తూండగా ఒక వాకిలి గడియ వేసి వున్నారు! నేన్యాత రామానుజాన్ని చూడకుండా వుంటాను!

మోహ. ఐతే నువ్వన్నది . సరిహరి ..

నళిని : అవును! అతే, హంతకుడై వుండాలి! అతను కాక మరి ఇంకెవరైనా కావడానికి సావకాశం ఏది? కని పెట్టారా మనిషి కనిపించకుండా — కాబూలా అలా వెనక నిలబడి జరిగేదంతా చూస్తూ నుంచోవడమూ అదీ—

మోహ: అవును — గానీ ఒక్క దానికి తగిన బలవత్తర కారణం కూడా వుండాలిసిన్కి. కదూ రాజారావ్ ?

రాజా. (నళిని వంక తిరిగి) కమలగారండీ నేనూ నారాయణా ఇక్కడ వుండగా ఏదో జరిగిందనీ ఎవరో అక్కడ దాక్కున్నారనీ చెప్పారి అది ఇదీ నా —

మోహ వాళ్ళని కనిపెట్టడానికి సరిగా కి నా కుర్రాళ్ళ డేమో!

రాజా. మరి వుత్తరంగ సంగతేమిటి? ఎవరికొచ్చింది దగులు?

నళిని : ఆ సంగతి కమలకి తెలియాలి వచ్చిన వుత్తరాలన్నీ ఆమె నా దాచిపెట్టింది.

రాజా కాని — ఈ ఘోరం చేసింది సరిహరేనని సాక్ష్యం యేమిటి?

మోహ: అవును. అనుమానించినంత మాత్రాన సరిపోతుందా?

నళిని : ఏదో ఒక ఆధారం వుండి తీరాలి.

రాజా: ఈ కేసులో మటుకు లేదు.

మోహ: లేకపోతే వాణ్ణి చావగొట్టి చెవులుమూసి నిజం చెప్పిద్దాం.

రాజా: నరహరి అలా యెప్పుడూ బయటపడడు. నా మీద సాక్ష్యం చాలా బలంగా వుందని అతనికి తెలుసు.

నళిని: ఎంత బలంగావున్నా ఏదో లోపం వుండాలి—ఎక్కడో అక్కడ వుండి తీరాలి.

రాజా: వున్నా అదేదో మనం కనుక్కోగలమా? అనుక్షణం అతి జాగ్రత్తగా వుంటాడు.

మోహ: నే వెళ్ళి అతన్ని కనిపెడుతూ వుంటాను—ఎందుకైనా మంచిది.

[వరండాలోకి వెళ్తాడు రాజారావు దిగాలుగా ప్రతీక్షిస్తున్నట్టు వెళ్ళి లోనకు చూస్తుంటాడు. నళిని కప్పులో టీ పోసి ఇస్తుంది అంతలో గదిలో నెమ్మదిగా మూలుగొకటి వినిపిస్తుంది ఇద్దరూ ఉలిక్కి పడతారు. నళిని Dr R వైపు నిర్దేశిస్తుంది. మూలుగు ఏడుపుగా మారి అకస్మాత్తుగా ఆగిపోతుంది నళిని గబగబా వెళ్ళి తలుపు బార్లాగా తెరుస్తుంది. రాజారావు అటు రెండడుగులువేసి ఆగుతాడు ఒక్క క్షణం అవకాశం నళిని చెయ్యి పట్టుకుని తీసుకు వస్తుండగా కమల చాలా బలహీనంగా నెమ్మదిగా వస్తుంది నళిని తలుపు గడియవేస్తుంది. కమలను సోఫా దగ్గరకు తీసుకొస్తుంది]

నళిని: కూర్చోండి. (ఆమె కంఠంలో మెత్తదనంతోపాటు ఏదో నిశ్చయంకూడా కనిపిస్తోంది.)

[రాజారావు సోఫా దగ్గరికి వచ్చి నిలబడతాడు]

కమల: నేను రాజ్ఞ్ని క్కడ. (D R ... వెళ్ళబోతుంది. నళిని అడ్డగించి ఆ తలుపు కిందా గడియవేస్తుంది) నే వెళ్ళిపోవాలి వెళ్ళనివ్వండి దయచేసి.

[కళ్ళ నీళ్ళు కొనసాగా ... చూస్తుంది]

నళిని : ఇప్పుడో చిన్న విషయం మాట్లా ... మీరూ నేనూ—

కమల: మీతో ఏమీ మాట్లాడ దలుచుకో లేదు నేను.

నళిని : మీరు మానసు మాట్లాడు ... ఉంది.

కమల: (...) రాజారావు గారూ !

నళిని : రాజారావు ... కు ... లేదు.

ఇది మనస్ఫూర్తి ప్రయత్నం ! ... న్ని.

[...]

రాజా: ఎందుకో ... అలా ... అసలే చాలా ... ది.

నళిని : నేనూ ఇలా ... రావు ఒంటరిగా మాట్లాడా ...

[రాజా head ...]

కమల ... (...)

నళిని : రాజా !

[రాజా ... నళిని ... మాట ... తే నళిని ... అలవు ఏడుపు—పెడబొబ్బల ...]

నళిని : వొద్దు. ఏమున్నాలూ పెద్ద గొబ్బలు చెప్పడం ఏమంత మంచి పనీ కాదు – దాని వల్ల ఉపయోగమూ లేదు. మీ రెంత మొత్తుకున్నా వాళ్ళెవరూ ఇప్పుడు లోపలికి రా లేరు. అదీగాక మీరూ గదిలో చచ్చిపోయిన నారాయణ మీదపడి ఏడుస్తున్నారో కూడా వాళ్ళందరికీ చెప్పాల్సొస్తుంది.

[కమల తిరిగి వచ్చి ముఖాన్ని [illegible] ఫోన్లో [illegible] [illegible] నళిని మొహం [illegible] చూస్తుంది ఈ సారి మళ్ళా [illegible] కంఠం [illegible]]

మీరంతెన్ని ప్రేమించారో కదూ? (కమల ఏమనదు) నేనైతే ఇంత ఘోరం చేసినవాణ్ణి అలా ఎన్నడూ వదిలేసి వుండేదాన్ని కాను.

కమల: (తల ఎత్తకుండానే) నాకా రాత్రి [illegible] –!

నళిని : వూరికే అంటున్నాను గాని ఆ [illegible] రాజా అని మీకే నమ్మకం [illegible]. ఏమో? [illegible] మంచితనం మీది ఆ [illegible] ఉండాక మోసూ మీ బాధా [illegible] విషయం అతనికి చెప్పాను.

కమల: ఏం చెప్పాను? ఏం జరిగిందని?

నళిని : ఏం జరగలేదూ?

కమల: ఏమీ జరగలేదు ..ఏమో నాకేం గుర్తు లేదు.

నళిని : మీరూ నారాయణా ఇక్కడవుండగా [illegible] చూశారు కదూ!

కమల: ఏమో నాకు తెలీదు.

నళిని: ఇందాక ఆ ఉత్తరాల సంగతి అడిగినప్పుడు కూడా ఇలాగే బాధపడి సరిగా సమాధానం చెప్పకుండా వెళ్ళిపోయారు మీరు.

కమల: నాకు మటుకేం తెలుసని?

నళిని: మీకు తెలుసు. సరిళ ఆ వుత్తరం యెవరికి రాసిందో మీకు తెలుసు.. అని ఎవళ్ళకొచ్చిందో వాళ్ళకు మీరే యిచ్చివుండాలి. ఉత్తరాలన్నీ మీరేగా పంచి పెట్టింది. అది మీ భర్తకు - నరహరికి - వ్రాసింది కదూ?

కమల: (ఏడుస్తూ) కాదు- కాదు___

నళిని: మరెవరికి రాసింది? నిజం చెప్పండి

[ఎవరో వగరుగా తలుపు కొట్టారు. కాని నళిని వినిపించుకోదు.]

కమల: ఏంచెప్పమంటారు - నాకేం తెలీదంటున్నాను.

నళిని: ఏం తెలిసినా తెలియకపోయినా అది రాజారావుగారి కొడుకని తెలుసు. మీకంతా తెలుసు (మళ్లీ తలుపు చప్పుడు) మీ బావా మీరూ ఒక్కడే పుడగా నాలుగింటి దెప్పకూడా మీకు తెలుసు! ఆ చూపించింది - నరహరి - మీ భర్త - కదూ?

కమల: యేమో - కాదు - నాకేం తెలీదు. నన్ను పోనివ్వండి

నళిని: మీరు ప్రేమిస్తున్న నారాయణ అంటే యిష్టం లేని వాళ్లు - అతన్ని ద్వేషించి అసహ్యించుకునే వాళ్లు - అన్ని విలువునా కాల్చేసారేమో .. ఆ చేసింది

రాజా మాత్రం కాదు - (తలుపు మళ్ళీ చప్పుడవుతుంది గబగబా. కాని నళిని వినిపించుకోదు.) వాళ్ళెవరో మీకు తెలుసు. మీరు నాకు చెప్పితీరాలి. (మళ్ళీ తలుపు చప్పుడు) ఎవరు - ఎవరు నారాయణ్ణి హత్య చేసింది? ఎవరికొచ్చిందా వుత్తరం?

కమల: నన్ను హింసించకండి—

నళిని: చెప్పండి మరి - చెప్పండి - చెప్పండి—

[ఒక్క తోపుకు గడియ ఊడి వరండా తలుపు రెక్కలు తెరుచుకుంటుంది. కమల కెవ్వు మంటుంది. నళిని కాస్త వెనక్కి తగ్గుతుంది. నరహరి వస్తాడు లోపలికి. కమల భయంతో వణికి పోతూ అతనివంక చూస్తుంది]

నర: (ఏదో అనుమానంతో గది అంతా కలయజూస్తూ) రాజారావేడీ?

నళిని: (అతన్ని బాగా పరిశీలిస్తూ) ఇక్కడ లేడు.

నర: ఏమిటిదంతా? తలుపెందుకు గడియ వేశారు?

నళిని: మా మాటల కెవరూ అంతరాయం కల్గించరాదని.

నర: ఏమిటంత రహస్యంగా చర్చించాల్సిన విషయం?

నళిని: హత్య విషయమే.

[మోహన్ రంగు వరండా వసారాలో కొచ్చి నుంచుంటాడు. తనకేం పట్టనట్టు, జరుగుతున్న సంగతి వినేం యోగనట్టు వుంటాడు తాను వచ్చినట్టు వాళ్ళకు తెలీడం కోసం అగ్గిపుల్ల గీచి సిగరెట్టు వెలిగించు కుంటాడు. నరహరి గుమ్మంలో వెనక్కి తిరిగిచూసి అంతలోనే నిలదొక్కుకుంటాడు.]

నర : ఈ వ్యర్థ ప్రసంగాలలో నా భార్యను విసిగించడానికి నేను ఒప్పుకోను. అయినా మొగతా మనందరికంటే దాని కెక్కువేం తెలుసని !

నళిని : అవును. యేమీ తెలీదు. యేమీ తెలీదని యిప్పుడే గ్రహించాను. నిజంగా అతనే చేశాడంటారా మీరు కూడా నరహరి గారూ ?

మోహ. (సిగరెట్టు పొగవొదుల్తూ) కాస్త నిదానంగా ఆలోచించి చూస్తే అలానే కనిపిస్తోంది నళినీ !

నర : (అయిష్టాన్ని సూచిస్తూ) అవును–అందులో – సాపం– అనుమానం యేమీ లేదు ..చాలా విచారకరమైన విషయం.

నళిని : కాని ..నేనుమాత్రం నమ్మలేను. సరే కానీండి – ఎంత నమ్మలేకపోయినా చేయగల్గిందేమీ లేదు ..కాని – మీరు గడియ విరగ్గొట్టుకు రావడం మటుకు చాలా అఘాయిత్యం.

నర : (కాస్త అదిరిపడి సర్దుకుని) అవునుమరి – ఎంత తట్టినా తీయకపోయేసరికి రాజారావు ఆత్మహత్య వగైరా యేమైనా చేసుకున్నాడేమోనని భయపడ్డాను.

నళిని : (అదిరిపడి) ఆత్మహత్యా !...ఓ ..సరే వస్తాను.

[వరండాలోకి వెళ్ళిపోతుంది. మోహన్ కూడా ఆమె ననుసరిస్తాడు తిరవెన కాని తలుపు వేరగిలవేసి. నరహరి కూడా అటు కాస్త దూరం వెళ్ళి ఆగుతాడు ఏదో అనుమానంతో వాళ్ళు వెళ్ళినవైపే చూస్తాడు మళ్ళీ కమలవైపు తిరిగే సరికి అతని ముఖం grim గా వుంటుంది.]

నర : కమలా! (ఆమె వినిపించుకున్నదీ లేనిదీ తెలీక) కమలా! (కమల చాలా జడంగా తలయెత్తి చూస్తుంది) ఏమంటోంది ఆ అమ్మాయి?

కమల: ఆ ఉత్తరాల్ని గురించి అడుగుతోంది.

నర : (ఒక్కక్షణం ఆగి) హుఁ ..అయినా నీతో యేంచెప్పాన్నను? నీ గదిలోంచి కదిలి ఇవతలికి రావద్దన లేదూ? (స్వరం కాస్త మెత్తగించి ఆమెను పరిశీలించిచూస్తూ) నువ్వీరొంపిలోకి దిగడం నాకేం ఇష్టంలేదు. అయినా నువ్వీ విషయంలో చెప్పగలిగిందికూడా ఏమీ లేదు.

కమల: (నెమ్మదిగా లేస్తూ అతని ముఖంలోకిచూస్తూ) మీకో సంగతి చెప్పున్నాను——

[వరండా తలుపుతోసుకొని రాజారావు, మోహన్ వస్తారు. మరి మాటాడక కమల గబగబా D R లోంచి వెళ్ళిపోతుంది. నరహరి ఆమె వెనకాలే అందాకా వెళ్ళి వెనక్కి తిరుగుతాడు]

నర : జరిగిన గొడవకి నేను చాలా విచారిస్తున్నాను రాజారావ్! (మోహన్ పెదవి విరిచి భుజాలెగరేసి Dr R లోకి వెళ్ళాడు.) నీ పరిస్థితే చాలా విషమంగా వుంది!

రాజా: (చాలా తేలిగ్గా) అవును. అలానే వుంది కదూ!

[మేజాదగ్గర కూర్చుంటాడు.]

నర : నాకేమాత్రం ఇష్టం లేదుగాని – అవసరమైతే నేనీ రాత్రి ఇక్కడ విన్నదీ కన్నదీ కోర్టులో బోనెక్కి సాక్ష్యం ఇవ్వాల్సి వుంటుంది.

రాజా: (ఖాళీగ్లాసు తీసుకుంటూ) ఇస్తావుమరి ... ఇవ్వాల్సి వుంటుంది!

నర : అది నావిధి – నా ధర్మం అనుకుంటాను.

రాజా: అవునవును. కొన్ని కొన్ని పరిస్థితుల్లో అలా అను కోవాల్సి వస్తుందనుకో – తప్పదు.

[ఫ్లాస్కులో టీ గ్లాసులో పోసుకుంటాడు]

నర : నే నిప్పుడు నీ హితైషిగా మాట్లాడుతున్నాను—

రాజా: (తాగటానికి ఎత్తినగ్లాసు అలానే ఎత్తిపెట్టి) హితైషి! (గ్లాసుదించి) నరహరీ! నిజంగా నీకువెంతో కృతజ్ఞుణ్ని!

నర : పోలీసు లిక్కడికి రాకుండా చెయ్యడంవల్ల మనకేం లాభంలేదు. నిజానికి వాళ్లొరావడమే మంచిదేమో!

రాజా: ఓహ్ – గృహయజమానిగా నా విధి నేను మరుస్తు న్నాను – sorry నరహరీ – టీ కాస్త తాగుతావా?

నర : No Thanks

రాజా. మరైతే నే తాగుతాను – If you dont mind!

[టీ చప్పరిస్తాడు]

నర : ఏమిటిది! ఇక్కడ–ఈ గదిలో ఒక మానవుణ్ని హత్య చేసి రెండుగంటలైనా కాలేదు – ఏమీ జరగనట్టే ప్రవర్తిస్తున్నావ్!

రాజా: ఓ! .. హత్యజరిగింది ఇక్కడా? ఈ గదిలోనా? ఇంకా (బైటకి చూస్తుతూ) అక్కడను కుంటున్నాను! (విరగబడి నవ్వుతాడు. నరహరిలేస్తాడు పెదవి కొరు క్కుంటూ) కూర్చో నరహరీ! – నదురూ బెదురూ లేని ఈ అఘాయిత్యపు కొంటెవిని చూస్తుంటే భయం వేస్తోందా?

[అని చిరునవ్వుతో అంటాడు. నరహరి అతనివంక ఓ క్షణంచూసి అక్కడేవున్న సోఫాలోకూర్చోబోయి మళ్ళీ అవతల పక్క నున్న సోఫాకేసి వెళ్తాడు]

ఓ—హో! అక్కడే కూర్చో. అక్కడ ఎక్కువ సుఖంగా వుంటుందేమోలే నీకు!

నర : (సోఫాచివర కూర్చుని, సిగరెట్ ముట్టించి) నీ పరిస్థితి ఎంత ప్రమాదంగా వుందో నువ్వు గుర్తించినట్టు లేదు.

రాజా: ఇంతకుముందు మనం ఉరిశిక్షను గురించి మాట్లాడుకున్నాం నరహరిరావ్ — అది చాలా Interesting గా వుంది .. తెలివితేటలు గలవాడు హత్య చేసికూడా అనుమానం తనపైనా రాకుండా చెయ్యగలడన్నావ్ కదూ? ..ఇప్పుడు మనకిప్పుడు చూడు — తమాషా అని నే నా తెలివితక్కువ నాటకం ఆడకుండా వుంటే హంతకు డింత ధైర్యంచేసి న్యాయంతో చెలగాటలాడేవాడేనా?

[సగం తాగిన టీ గ్లాసు table మీద వుంచుతాడు.]

నర : నా మటుకు నాకు నువ్వు నిర్దోషి వనిపించినా నే చెయ్యగలిగిన సాయం యేమీ లేదని చెప్పడానికి చాలా చింతిస్తున్నాను రాజారావ్!

రాజా: (అతని పక్కకి వస్తూ) అవునవును. నా కర్థం అయింది. నీ విధి నువ్వు నిర్వర్తించి తీరాలి—తప్పదు. కాని అసలు హంతకుణ్ణి గురించి నేను జాలిపడకుండా వుండలేక పోతున్నాను. చేసిన కాస్త హత్యకి ఎంత పణంపెట్టాల్సి వస్తుంది పాపం!...ఒక్క క్షణమైనా శాంతి పోయి

అనేవి యెరక్క ఎప్పుడు యేంపొరబాటుపని చేస్తామో—
ప్రాణాంతకమైన మాట ఎప్పుడు నోరు జారి వస్తుందో
నని అతి జాగ్రతతో మసులుకోవాలి ! నిజంగా ఇంత
పణం–ఇంత జాగ్రత్త–ఇంత ఆదుర్దా తగునా హత్యకి ?
[లేచి కిటికీ దగ్గరకు వెళ్ళి అద్దాల తలుపులు వేస్తాడు.]
అసలా పొరబాటు ఎప్పుడు చేసేదీ–ఆ మాట ఎప్పుడు
నోరు జారేదీ తనకే తెలీదనుకుంటాను. కాస్త టీ
పుచ్చుకో నరహరీ–చాలా చలిగావుంది కూడానూ !

నర : Tnanks_తీసుకుంటాను.

[నరహరి మేజా దగ్గరికి వెళ్తాడు. రాజా కిటికీ దగ్గరే నిలబడి బైటికి చూస్తూ మాట్లాడుతూండగా నరహరి జేబులోంచి చిన్న గాజు గొట్టం తీసి రాజా గ్లాసులోకి గబగబా వొంపుతాడు.]

రాజా: అప్పుడే ఆకాశం నెత్తురులు బాసుకోంది...ప్రభాత కాంతి ప్రపంచాన్ని ప్రదీప్తం చేస్తోంది...మళ్ళీ ఇంకో రోజు ! హంతకుడు బహు జాగ్రత్తగా మసలాల్సిన మరోరోజు !...ఒక్క పొరబాటుమాట – ఒక్క పొరబాటుచేత – అంతే! దాంతో ఉరికంబం ఎక్కాల్సిందే !

[వెనక్కి తిరిగి మేజాకేసి వస్తాడు రాజా. అతనిటు తిరిగేసరికి గాజు గొట్టం నరహరి జేబులోకి వెళ్ళిపోయి వుంటుంది. అతను ఫ్లాస్కులోంచి తన గ్లాసులోకి టీ పోసుకుంటున్నాడు.]

అసలతను నిశ్చింతగా ఎలా నిద్రపోగలడని !

[నరహరి గ్లాసు తీసుకుని ఎడమప్రక్క సోఫావద్దకొచ్చి రాజా రావుకు వెన్నుచూపుతూ నిలబడతాడు. రాజా గ్లాసు తీసుకుని –]

చాలామంది మనుషులు నిద్రలో మాట్లాడుతుంటారు తెలుసా నరహరీ నీకు ?

[నరహరికీ ప్రేక్షకులకు వెన్నుచూపుతూ నిలుచుంటాడు రాజారావు కాస్సేపు — గ్లాసుల్లోంచి ఇంకాస్త బీరు పోసుకుంటూ కాబోలు నరహరి uneasiness ఎక్కువౌతుంది. వెంటనే రాజా ఇటు తిరుగుతాడు.]

ఒరాయి మనిషి ఏ యాదాలాపంగా చూసినప్పుడో — ఏ అనుకోకుండా చెవియొగ్గి విన్నప్పుడో — బైటపడి పోతుంది ! ... రహస్యం అంతా బట్టబయలై పేక మేడల్లా ఆశలూ ఆలోచనలూ అన్నీ ఒక్కసారి కూలి పోతాయి. అది చాలా ఘోరమైన దుర్మరణం నరహరీ ! మెడకి తానుకట్టే ఐహికంలోంచి అమాంతం అవతలికి యెత్తిపారెయ్యడమూ ? ఏ ఐహికం కోసం కృషిచేస్తే తన దారుణ హస్తాల్లో ఒక నిండుప్రాణాన్ని నిలువునా తీశాడో ఆ ఐహికంనుంచి ఎకబాటా ! పిచ్చికుక్కను ఉచ్చులో బంధించి బండిలో పారేసి నట్టు — ఉరితాటిని బిగించి శూన్యంలోకి విసిరేయడమూ ! ... ఎంత ఘోరం ! ... ఎంత నైరాశ్యం !

[మళ్ళీ మొబాయ్లగకు వెళ్తాడు. గ్లాసు ఎత్తుతాడు తాగటానికి. నరహరి కూడా గ్లాసు ఎత్తుతాడు రాజా గ్లాసు కింది—]

నిజంగా ఈ భైరవలంకలో ఎంత భయానకమైన సంఘటనైనా నిర్భయంగా నిరాటంకంగా జరిగిపోవచ్చు !

[గ్లాసు ఎత్తి గబగబా తాగేస్తాడు నరహరి ఎత్తిన గ్లాసు ఎత్తినట్లే వుండిపోయింది—రాజా ముఖం విడవకుండా చూస్తుంటాడు రాజా కాస్త వెకిలిగా చిరునవ్వు నవ్వుతాడు]

తమాషాగా ఉంది వచ్చి ఈసారి.

[సగంతాగి గ్లాసు బల్లమీదపెట్టి చేత్తో కళ్ళు [illegible] ఒత్తుకుంటాడు. బల్లపట్టుకుని నడవలేక నడవలేక ఆ చివరిదాకా వెళ్తాడు. కడుపు చేత్తో పట్టుకుని కుర్చీలో కూలబడతాడు. మొహం బల్లమీద పడిపోతుంది.]

నాకు—నాకు—

[నరహరి అతని దగ్గరకు వస్తాడు. రాజా అతనివంక చూస్తాడు. నరహరి కొంచెం వంగి అతన్ని నిశ్చలంగా పరిశీలిస్తుంటాడు]

నువ్వు—

[రాజాకి నోటమాట పెగలదు. నరహరి ఏదో పైశాచికానందంతో కన్నార్పకుండా చూస్తుంటాడు. రాజా దేహం వణికిపోతుంది. కళ్ళు భయంతో పెద్దవైపోతాయి]

నువ్వు—విషం—విషం పెట్టావ్ నాకు! ఓహ్—

[తల మేజామీదకు పడిపోతుంది. దేహం [illegible]. వేళ్ళంతా ఒక్కసారి కంపించి నిశ్చలం అయిపోతుంది. నరహరి తన గ్లాసులోంచి ఒక్క గుక్కలో త్రాగేసి జేబులోంచి [illegible] తీసి గుడ్డతో శుభ్రంగా తుడిచి మేజామీద [illegible] రాజా చేతి ప్రక్కనే వుంచుతాడు. తన గ్లాసుకూడా గుడ్డతో శుభ్రంచేసి బల్లమీద వుంచుతాడు. జేబులోంచి [illegible] రాజా [illegible] గ్లాసు కూడా కొంచెం దగ్గరగా జరుపుతాడు. [illegible] అలానే [illegible] తుడుస్తాడు. చాలా త్వరత్వరగా [illegible] ఒక [illegible] నుంచి మరో [illegible] వైపు చూస్తూ [illegible] అన్నీ [illegible] ముఖంతో [illegible] అంతా ఒక్కసారి [illegible] D R [illegible] వెళ్ళిపోతాడు — తన వెనకాలే తలుపు [illegible], [illegible] అవ

కాళం. నళిని సరంగా తలుపు తెరుచుకు వస్తుంది. రాజాని చూసి ఒక్క కేక పెట్టి అతని దగ్గరకు పరుగెత్తుకు వస్తుంది.]

నళిని : రాజా-రాజా___

రాజా: (కళ్ళు తెరిచి ఆమెను వారిస్తూ) ష్-

నళిని : అబ్బ-గుండె లవిసి పోయినయ్... (రహస్యంగా) ఏం జరిగిందసలు ?

రాజా: నువ్వు చెప్పినంతా అయింది. నరహరి నా ప్రాణాలు తియ్యడానిక్కూడా సమకట్టాడు. ఆత్మహత్య చేసుకున్నానని అంతా అనుకోవడం కోసమే కాబోలు ఇదుగో ఈ విషం సీసాకూడా ఇక్కడే వుంచి పోయాడు.

నళిని : నువ్వుగాని తాగలేదు గదా కొంపతీసి ?

రాజా: లేదులే. నేనూ చచ్చిపోయినట్టు పడిపోయాను, యేం జరుగుతుందో చూద్దామని...అదుగో ఆ కిటికీ రక్షించింది నన్నివ్వాళ! అందులోంచి చాలా స్పష్టంగా కనిపించింది అతను నా టీ లో విషం కలపడం !

నళిని : (అటూ యిటూ, తిరుగుతుంది ఆలోచిస్తూ) ఇప్పటికి వచ్చాలో కాలేశాడన్న మాట నరహరి ! హంతకుడు చేసి తీరాల్సిన పొరబాటు పని ఇక్కడ చేశాడన్న మాట !...ఇహ నతన్ని పట్టుకోవడం ఎంతసేపు !

రాజా: ఎలా ?

నళిని : (ఒక నిర్ణయానికి వచ్చి) మరేం ఫరవాలేదు. నువ్వు యిక్కడే పడివుండు. నేనొచ్చినప్పు డెలా పడివున్నావో

అలానే! మిగతాదంతా నేను చూసుకుంటాను. ఏదో మాటకూడా జారక మానడు. ఏం జరిగినా సరే నువ్వు మటుకు కదలరాదు–మెదలరాదు. . .ఊఁ—పదు—

రాజా: (పడి) ఇలాగేనా?

నళిని : ఆఁ ..ఇప్పుడే వస్తా న్నేను.

[అని Dr. R వైపు తిరిగి]

మోహన్ రావుగారూ–మోహన్ రావుగారూ —

[అని పిలుస్తూ Dr. R. లోనికి వెళ్తుంది]

[ఒక్క క్షణం అవకాశం. నరహరి D R లోంచి నెమ్మదిగా వస్తాడు. రాజావంక చూస్తూండగా వరండాలో ఎవరో వస్తున్న చప్పుడవు తుంది. నరహరి గబగబా D R లోకి వెళ్ళిపోతాడు. వరండాలోంచి రామానుజం వస్తాడు. రాజానిచూసి నిర్ఘాంతపోయి దగ్గరకొచ్చి చూడబోతాడు గాని అంతలోనే భయంవేసి ఎదంగా వెళ్తాడు. ఏంతోచక కాస్త గాభరాపడి నరహరిని కేకవేస్తాడు. అంతలోనే Dr. R లోనుంచి నళిని, మోహన్ వస్తారు. రామానుజాన్ని చూసి కటిక్కిన ఆగిపోతారు – ముందనుకున్న ప్రకారం జరగటానికి రామానుజం అడ్డమొచ్చాడుగా! అంతలోనే సర్దుకుంటుంది నళిని. రాజావంక ఒకసారిచూసి యిక నటిస్తుంది నాటకం –]

నళిని : (ఏడుపు స్వరంతో రాజాకేసి పరుగెత్తుకొస్తూ) రాజా రాజా–

మోహ: ఏమిటిది? ఏం జరిగింది?

రామా: ఏమోనండీ. లోపలికొచ్చా నిప్పుడే నేను. పడివున్నా డిలా నే వొచ్చేసరికల్లా. ఏం అర్థం కాక కేకేస్తున్నా నరహరిగారి కోసం.

మోహ: (రాజానాడి చూసి) చచ్చిపోయాడు !

రామా: ఆఁ ?

నళిని : (కెవ్వుమంటుంది)

రామా: చచ్చిపోయాడా ?

మోహ: అవును.

(Slight pause)

రామా: ఆత్మహత్య !

మోహ: నరహరిని పిల్చుకురండి అతనికేమన్నా తెలుసేమో !
ఊఁ___

[రామానుజం D R లోకి వెళ్తాడు మోహన్
నళినిని చేతో పొడుస్తాడు.]

ఊరడిల్లుము దేవీ-ఊరడిల్లుము !

నళిని : ఏం ? బాగా ఏడవటం లేదా నేను ?

మోహ: ఓ-దివ్యంగా యేడుస్తున్నావ్. ఆడవాళ్ళకు అది కూడా నేర్పాలా ? ఆపకు మధ్యలో-కానీ.

రాజా: (తలెత్తి చూసి) రామానుజం అనుమానించడం లేదు కదా !

మోహ: వాడిబొంద. ఆ మాత్రం తెలివితేటలు కూడానా !

నళిని : నే చెప్పింది మటుకు మర్చిపోకండి. అదే మనకి తారక మంత్రం.

మోహ: అవును. నాకు తెలుసు.

నళిని : ష్___

[గబగబా వెళ్ళి మంచందగ్గర నుంచుని చెరగుతో ముఖం కప్పుకుని ఏడుస్తూ వుంటుంది నిశ్చలంగా పడివున్న రాజారావువంక దీనంగా జాలితో చూస్తూ నుంచుంటాడు మోహన్. నరహరి, రామానుజం, వారి వెంట కాశీ కమల D R లోంచి వస్తారు]

నర : గబగబా రాజాదగ్గరకు వస్తూ) ఏం జరిగింది ?

మోహ: విషం తాగాడనుకుంటాను...ఇదుగో గాజుగొట్టం – Poison అని రాసే వుంది దీనిమీద.

నర : My God!

[కమలాదేవి గ్లాసు రాజారావువంక నిశ్చలంగా చూస్తూంటుంది.]

మోహ: ఇదుగో గ్లాసు. (వాసనచూసి) తమాషాగా వుంది వాసనకూడానూ.

నర : కాగితం అదీ యేమైనా రాసిపెట్టి పోయాడా ?

మోహ: ఏమో మరి – నాకేం కనిపించలేదు.

రామా: చూడండి – జేబుల్లోనూ అక్కడా.

మోహ: ఎందుకండీ అనవసరంగా.

నర : చూడరాదు ఏం? – మూసుకు పోయిం దేముంది!

[మోహన్ రాజా జేబులు వెతుకుతాడు. జేబులో తాళం చెవులు మోగుతాయి.]

రామా: ఏమిటవి ?

మోహ: (తప్పనిసరై బైటికితీసి) తాళంచేతులు !

నర : లాంచీవి కాదుగదా !

రామా. అవ్వే అయివుండాలి ! నూకాలరా తను రాయలేదనీ బుకాయించాడిందాక ?...ఇలా యివ్వండా తాళం చేతులు. (తీసుకుంటాడు)

నర : ఇప్పటికైనా పోలీసుల్ని ఎంత త్వరగా రప్పిస్తే అంత మంచిది.

[సుకుమార్ వస్తాడు DR లోంచి]

సుకు : (రాజానిచూసి) ఏమిటిదంతా ? ఏంజరిగింది రాజా రావుగార్కి ?

రామా: టైం లేదిప్పుడు వివరాలు చెప్పడానికి. వెంటనే వెళ్లి పిలుచుకురావాలి పోలీసుల్ని మనిద్దరం – రండి.

[అతన్ని చెయ్యిపట్టుకు తీసుకుపోతూ ఆగి –]

చూస్తూంటాను గదూ మీరిద్దరూ ఇక్కడి వ్యవహారాలన్నీ జాగ్రత్తగా ?

మోహా: నేనుకూడా మీతో వస్తాను. నరహరి వున్నాడుగా కాస్త ధైర్యస్థుడు.

[చేతిలోని గాజుగొట్టం వంకచూసి –]

ఆఁ నరహరిగారూ! మీకీ విషాలసంగతి తెలుసన్నారు గదూ ఓసారి ?

నర : (తీసుకు వాసనచూసి) అబ్బే – నాకేం తేలీదే.

[జేబులో వేసుకో బోతాడు.]

రామా: పుచ్చుకోంగానే క్లోజేనల్లేవుందండీ ప్రాణాలు !

మోహా: ఎక్కడి వస్తువు లక్కడే వుంచితే బాగుంటుందనుకుంటాను.

[గాజుగొట్టం తీసుకుని బల్లమీద పెడతాడు.]

నర : అవునవును. ఎలా వున్నది అలా వదిలెయ్యడమే మంచి పని.

రామా: అదే నా ఉద్దేశ్యంకూడానూ...ఇక వెళ్ళొస్తాం మేం. వుంటారుకదూ జాగ్రత్తగా తలుపులన్నీ వేసుకుని ?

నర : ఓయస్. I will take care of everything!

[రామానుజం, సుకుమార్ వరండాలోకి వెళతారు.]

మోహ: (పోబోతూ ఆగి, దుఃఖావేశంలో శ్వాస ఎగదన్ని మాట మిగలనట్లు) వస్తాను-వస్తాను నరహరీ. నళినీ-

[అటూ యిటూచూసి శాల్కునీమీద నక్కి వున్న నళినిని చూసి చూడనట్లు -]

ఏదీ నళిని ? ...పాపం వెళ్ళిపోయినట్లుంది, ఈ భీభత్సం చూడలేక...పాపం రాజా అంటే పంచప్రాణాలూనూ ఆ పిల్లకి...వస్తాను నరహరీ - నువ్వుమటుకు జాగ్రత్తగా వుండూ !

నర : మంచిది వెళ్ళిరా.

[మోహన్ వరండాలోకి వెళ్తాడు. నరహరికూడా వెళ్ళి తలుపులు జేరగిలవేసి తిరిగి వస్తాడు. రాజావాపు వంకచూసి వికటంగా నవ్వుతాడు. కాని అంతలోనే మేజాపక్కన కుర్చీలో కూలబడి చేతుల్లో ముఖం కప్పుకుని నిశ్శబ్దంగా రోదిస్తాడు. క్రమక్రమంగా భయోద్వేగంతో వివర్ణమౌతున్న కళ్ళల్లో కమల అతన్ని పరిశీలిస్తూంది.]

కమల: నవ్వుతున్నారా మీరు !

నర : My dear!—(ఆమెను తన చేతుల్లోకి లాక్కుంటూ) నీ మనస్సింకా చికాగ్గానే వున్నట్టుంది—

కమల: (వెనక్కితగ్గుతూ) నా దగ్గిరికి రాకండి.

నర : (మేజా కేసి వెళ్ళి) ఇదంతా నీ కెలాంటి షాకిచ్చిందో నాకు తెలుసు కమలా! (రాజావంక చూస్తూ జాలిగా తల వూపుతూ) పాపం! ఏమవుతుందో దుర్మరణానికి పాల్పడ్డాడో చూడు! ...రా కమలా మనం వుండ రాదిక్కడ.

కమల: భగవంతుడు నన్నసలు క్షమిస్తాడా! ..ఆ వుత్తరాన్ని గురించి నిజం కప్పిపుచ్చినందుకు నన్ను శిక్షించడూ దేవుడు?

నర : (Checking himself) నువ్వు కాసేపు నిద్రపోవాలి కమలా — నీ మనస్సు మనస్సులో లేదు.

కమల: (రాజావంక చూస్తూ) నేనేగనక నిజం చెప్పేసి వుంటే రాజారావుగారీ దుర్మరణానికి పాలయ్యేవారే కాదు. ఆ ఉత్తరం—

నర : (కోపం వచ్చి) ఉత్తరం లేదు — ప్రత్యుత్తరం లేదు పోయి పడుకో—

కమల: నే చెప్పేది ఎందుకు వినిపించుకోవ్? నేను అబద్ధం ఆడానని చెప్తున్నాను—సరళ ఆ ఉత్తరం వ్రాసింది. రాజారావు గారికాదు—

నర : అనవసరంగా మాట్లాడవద్దని చెబుతున్నాను.

కమల: సరళ ఆ ఉత్తరం వ్రాసింది నారాయణకి! రాజారావు గారికాదు! ఓహ్— (ఏడవటం మొదలెట్టింది.)

నర : నువ్వేం మాట్లాడుతున్నావో నీకే తెలీదు. సరళ ఆ ఉత్తరం వ్రాసింది రాజారావుకే!

కమల: కాదు నారాయణకి! తన భర్తకి! ఆ ఉత్తరం అతను చూడటానికి కష్టంలేకపోయింది. ఆమె అతి న్నంలిగా ప్రేమించడం సహించలేక పోయాను. పాపిష్టి దాన్ని నేనే చదివి చింపి చిన్నకాగితాల బుట్టలో పారేశాను. ఆ కవరుకూడా అక్కడే పారేస్తే ఏ బాధా లేకపోయేది. పొరబాటున అది మిగతా ఉత్తరాల్లో బాగా లోపలకి తీసుకుపోయి అక్కడ చించి పారేశాను. రాజారావుగారికైనా చెప్పుంటే ఏ గొడవుం డేది. చెప్పక దాచినందుకు అతని ప్రాణాలే హరించిన పాతకురాలినయ్యాను. నిన్ను [illegible] అసలు సంగతి చెప్పేశాను. (పెరటివైపు వెళ్ళబోతుంది)

నర : (అడ్డంవచ్చి) ఆగు. (కంఠం [illegible]గించి) ఏమిటి కమలా మరీ ఇంత మూర్ఖురాలివి [illegible] అవన్నీ చెప్పటం వల్లన ఏం లాభం వస్తుంది? అనవసరంగా నువ్వు [illegible] పడటం నాకే మాత్రం ఇష్టంలేదు.

కమల: రేపు [illegible] ఈ ఉత్తరం నా భర్తకు వ్రాసుకున్నాను.

నర : చెప్పయేం? [illegible] రాజారావు [illegible] చేసుకున్న [illegible] అనుభవించాలి [illegible] చచ్చిపోయాను

కమల: కాదు. అది నాయుడు చేసిన [illegible]. అతనంత దురంతం చెయ్యాల్సిన అవసరం లేదు. నారాయణంటే అతనికేం అసూయగానీ ద్వేషంగానీ లేదు. పోనీ

మీరైనా అడగలేదేం నన్నా వుత్తరం గురించి?
(అకస్మాత్తుగా నిజం తట్టి) ఓహ్—అదా అసలు సంగతి! మీకు తెలుసునన్నమాట! ఇంతసేపూ ఆ ఉత్తరం నారాయణదేనని మీకు తెలుసు నన్నమాట! తెలిసి కూడా వాళ్ళకి చెప్పలేదు!

నర : అనవసర విషయాల్లో నే జోక్యం కలిగించుకోను.

కమల: (అతన్నిసైపే తదేకంగా చూస్తూ) నేనా కవరు ఎందుకు చించిచూశానో అడగరేం? తెలుసుకోవాలని లేదూ. మీకు?

నర : అ వసరంగా వాక్కు—వెళ్ళిపో యుక్కుణ్ణుంచి.

కమల: (మొండిగా) మీ కెందుకని లేదూ తెలుసుకోవాలని?

నర : (అటు తిరుగుతూ) తెలుసుకోవాల్సింది యేమీ లేదు. నారాయణా, రాజారావూ ఇద్దరూ చచ్చి పోయారు. కేసు పూర్తి అయిపోయింది.

కమల: (అతన్ని వెంటాడుతూ) నువ్వే - రాత్రి ఈ గదిలో దాక్కుని వున్నది నువ్వే! మేం వచ్చిన తరువాత పారిపోయావు! మా సంగతంతా యెరుగుదువు! యెరిగికూడా ఊరుకున్నావు!...నళిని చెప్పింది నిజమే!

నర : (Stiffen అయి ఆమె ముఖంవంక చూసి, మళ్ళీ చూపులు తిప్పుకుని) నువ్వేం మాట్లాడు తున్నావో నాకు తెలీదు, పోయి పడుకుంటావా లేదా - ఈ గది మూసెయ్యాలి.

కమల: (వెనకే వెళ్తూ) ఇంకా నేనతన్నే ప్రేమిస్తున్నాను. (అతను తిరుగుతాడు) అర్థం అయిందా?...వినిపిస్తోందా! (అతనో అడుగు ముందుకొస్తాడు) నే నతన్నే ప్రేమిస్తున్నాను.

[వింటుండగా నరహరిముఖం కోపంపట్టలేక వికృతంఅవుతుంది.]

ఇహ నువ్వేం చేయగలవ్!... నాదగ్గరకు రాకు... వద్దు - నువ్వంటేనే అసహ్యం నాకు - ఛీ!

[వున్నట్టుండి నరహరి ఆమెను క్రూరంగా పట్టుకుంటాడు. విడిపించుకోవాలని విదిలించుకుంటూ వుంటుంది కమల.]

నర : కానీ - ప్రేమించు - ఇంకా బాగా ప్రేమించు...నేనంటేనే అసహ్యంకదూ! వాడూ నువ్వూ కలిసి నన్నో వెర్రివెధవక్రింద కట్టిపారేశావు కదూ!. చచ్చాడు దరిద్రుడు - పీడావదిలింది!

కమల. నువ్వే చంపావ్ అతన్ని—

నర : నోన్సెన్స్!

కమల. అవును నువ్వే! వాళ్ళకి చెప్తాను. హంతకుడవు నువ్వేనని అందరికీ చెప్పేస్తాను.

నర : (Deadly) ఈ క్షణంనుంచీ నువ్వు నే చెప్పినట్టు కనక నడుచుకోకపోతేనా—

[బలవంతాన D R లోకి ఈడ్చుకు పోతాడామెను. రాజారావు లేచి కిటికీ దగ్గరకు వెళ్ళి నిలబడతాడు నిట్టూరుస్తూ. బాల్కనీ మీద నళిని నిలబడి ఏదో చెప్పబోతూండగా D R లో ఎవరో వస్తున్న చప్పుడవుతుంది. నళిని మళ్ళీ దాక్కుంటుంది. నరహరి మళ్ళీవస్తాడు. రాజా వెనక్కి

తిరుగుతాడు. ఒక్కక్షణం ఇద్దరూ వొకరినొకరు చూసుకుంటారు. తర్వాత రాజా నరహరివైపు నడుస్తాడు. నరహరి రివాల్వరుకోసం జేబు తడుముకుంటాడు.]

రాజా: అదేం లాభంలేదు నరహరీ! నీ ఆటకట్టిందిక.

నర : (రివాల్వరుతీసి ఓ అడుగు వెనక్కివేసి) లేదు. ఇంత వరకూ లేదుగాని – ముందు తమరు కూర్చోండి... ఇంతకుముందు ఎక్కడ కూర్చున్నావో అక్కడే అలానేకూర్చో రాజారావ్!...ఊఁ–

[రాజారావు కాస్త తటపటా యిస్తాడు గాని రివాల్వరు భయపెట్టింది. వెంటనే కూర్చుంటాడు]

రాజా: అనవసరంగా శ్రమపడుతున్నావ్ నరహరీ! చేసిన పాపం నిన్నేం విడిచిపెట్టదు. నువ్వు నారాయణ్ణి హత్య చేశావ్!

నర : చేశానా? దానికి సాక్ష్యం ఏమిటో!

రాజా: నా ప్రాణాలు తియ్యడానిక్కూడా ప్రయత్నించడమే!

నర : (ఇంకా రివాల్వరు రాజావైపే చూపుతూ, నెమ్మదిగా అతనికేసి వస్తూ) నువ్వు చాలా అదృష్టవంతుడివి– రాజారావ్–ఎలా బ్రతికావ్? ప్రూసిక్ ఆసిడ్ త్రాగి కూడా బ్రతికావు...ఐతే మరికేం? పోలీసులు వచ్చేసరికి ఆత్మహత్య చేసుకున్న నీ శవాన్నే ఈ కుర్చీలో చూసేది.

రాజా: నరహరీ! ఓహ్! ముందా రివాల్వరు అవతలపెట్టు–

నర : అప్పుడేనా ! ఎన్నిరోజులనుంచీ నిరీక్షిస్తున్నా నారాయణ కోసం. ఆ సీసాకూడా అతనికోసమే దాచివుంచా నిన్నాళ్లూనూ కాని ఇవ్వాళ నాకో మంచి మార్గం దొరికింది. అతని [illegible] పూర్తయింది. ఆ సీసా నీ మీద ప్రయోగించినా నిరర్థకమౌతుంది. అయినా ఇంతలో మునిగిపోయిందేమీ లేదు. ఇదుగో నీదే యీ రివాల్వరు—కదూ? . నీ ప్రాణం కాస్త దోచివ్వమంటోంది—(Sharply) కదలకు—ఊఁ—

[రివాల్వరు నారాయణరావు గుండెకు గురిచేసి పేల్చాడు. మెట్ల మీదనుంచి [illegible] D R తలుపులు తెరుచుకుని [illegible] gasp చేస్తుంది. మోహన్, రామానుజం, సుందరం [illegible]]

మోహ: నరహరీ !

కమల: ఏమిటిది ? మళ్ళీ ఏం జరుగుతోంది ? ..ఓహో రాజారావు గారు బ్రతికే వున్నారు !

[రాజారావు [illegible] చెమటలు తుడుచు కుంటాడు. కమల [illegible] కాళ్ళమీద పడి—]

నన్ను క్షమించండి రాజారావుగారూ !

నర : కమలా ! నువ్వి[illegible] రా ముందు ఊఁ—

రామా: ఇక చాలించు నరహరీ నీ భేషజాలు.

మోహ: నువ్వింతకుముందు దంచేసిన ఉపన్యాసం కోసమే నిరీక్షిస్తూ ఉన్నాం మేమింతవరకూనూ.

నర : (Snarling) ఐతే ఇదంతా ఒక పన్నాగమన్నమాట !

మోహ: బాగానే పారింది కదూ!

నర : బాగానే పారిందా!...రా కమలా నువ్వివతలకురా ముందు.

రామా: లేదింకేం ప్రయోజనం నరహరిగారూ. విన్నాంమేం సర్వస్వమూను.

[నరహరి రివాల్వరు గట్టిగా పట్టుకుని వూపుతూ అందరివంకా glare చేసి చూస్తాడు. కమల అతనివంక అసహ్యంతో చూస్తుంది.]

కమల: ఏం – బెదిరిస్తున్నావా అందర్నీ షూట్ చేసి చంపుతానని! అది నీ చేతకాదు.

నర : కమలా!

కమల: అవును – నీ చేత కాదు. నువ్వొక పిరికిపందవు. చూడు నీచెయ్యి ఎలా వణికిపోతోందో? చేతులారా బావ నిండుప్రాణాలు తీసినపాపం నిన్ను ఆపాదమస్తకం అప్పుడే దహించివేస్తోంది నీచుడా–

నర : కమలా!

కమల: నో ర్మాయ్——

[రివాల్వరు ప్రేలుతుంది. కమల తూలిపడుతుంటే నళిని, రాజా కమలను కిందపడకుండా నేలమీదకు దించుతారు. నిర్విణ్ణుడై పోయిన నరహరి కమల పడిపోవడంతో చైతన్యంలోకి వస్తాడు. 'కమలా!' అని వేదనాపూరితంగా అరిచి ఆమెను సమీపించ బోతాడుగాని ఆమె యిటు తిరిగైనా చూడకపోవడంతో అక్కడే నిలబడి పోతాడు. కమల రాజా పాదాలు అతికష్టంమీద అందుకుని—]

క్షమించండి...సరళ...క్షమాపణ ..నాకు క్షమా ...

[నేలమీద పడిపోతుంది ప్రాణాలు పోవడంవల్ల]

మోహ: కిరాతకుడా! ఇప్పటికైనా నీ ఘాతుక హృదయానికి శాంతికలిగిందా?

నర : నేనా! నేనా నీచుణ్ణి! నేనెంత కిరాతకుణ్ణి! ఇంత నీచుణ్ణి ఎందుకయ్యాను? నన్నీ పరిస్థితికి తెచ్చింది. అదీ (కమలను చూపుతూ) అదీ—నా రాక్షసి మీరు— మీరు— మీరంతానూ—! ఈ ప్రపంచమే తయారు చేసింది నన్నిలా—కమలంటే నేనెంతగా ప్రేమించానో మీ కెవరికైనా తెలుసా? అది తెలుసుకోగల్గిందా అసలు? నా పాలిటి ప్రేమదేవత అనుకుంటున్న నా భార్య తన ప్రేమంతా పరాయివాడికి పంచిపెడుతూంటే చూస్తూ ఊరుకోవడానికి నేనేం దేవుణ్ణి కాను. ఆ దెయ్యానికి సన్మార్గం బోధించలేకపోయిన మీరూ కాదు దేవుళ్ళు. అంతా కలిసి నాలో రాక్షసప్రవృత్తి రెచ్చగొట్టారు. చివరకు నన్నో హంతకుణ్ణి చేశారు. నన్నో దెయ్యం చేశారు.

రామా. అర్థంలేదు.

నర : అవును — మీ కర్థం కాదు—అలాగా నువ్వు!

రామా: (వెనక్కి తగ్గుతూ) నేనా? నేనా...—

నర : లాంచీ తాళం చేతులు—ఇలా బల్లమీద పెట్టు. (రామానుజం వణికిపోతూ తాళం చేతులు ... బల్లమీద ఆ చివర పెడతాడు. ... తోనే బల్లచుట్టూ తిరిగివచ్చి తాళం చేతులు తీసుకుంటాడు.) ఇక వెళ్ళిపోతాను. ఎక్కడికో — ఎక్కడుందో నాగమ్మ స్వర్గం ... మీ

ఘాతుక మృగాలకు, పిచ్చెక్కించే మీ మానవుల దుర్భరసాన్నిధ్యానికి దూరంగా ఎక్కడికో వెళ్ళిపోతాను.

[వరండా వాకిలికేసి నడుస్తాడు. సోఫాలో కమల కళేబరం దాకా వచ్చి ఆగిపోయి ఆమె ముఖంకేసి చూడలేక వెంటనే ఆమె నధిగమిస్తాడు. కాని మళ్ళీ అడుగు ముందుపడక వెనుదిరిగి ఆమెను తదేకంగా అశ్రుపూరిత నయనాలతో ఓ క్షణంసేపు చూస్తాడు. తలయెత్తి రాజావంక చూస్తాడు]

Good bye రాజారావ్ ! నీ అతిథ్యానికి చాలా థాంక్స్...దయచేసి నన్ను పట్టడాని కెవరూ ప్రయత్నించకండి.

[వరండాలోకి వెళ్ళిపోతాడు. మోహన్ అతనివెంట పడబోతాడు గాని రాజా అతన్ని ఆపుతాడు.]

రాజా: వద్దు మోహన్...ఆ పని పోలీసులకే వదిలేద్దాం.

[ఇటు తిరిగి నీరసంగా బల్లదగ్గరకు వస్తాడు. కమలవంక చూస్తాడు పొంగి వస్తున్న విచారాన్ని అణుచుకోవడానికి ప్రయత్నిస్తూ. నళిని. అతన్ని సమీపించి భుజంమీద చేయి వేస్తుంది.]

కాని—నే చేసిన ఈ పాపం మటుకు నన్ను బ్రతికినంత కాలం వేధిస్తూనే వుంటుంది.

[తెర జారుతుంది]

—....—